సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 18 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 173

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ దశమి సా.6.53, ఆశ్లేష ఉ.9.38 వ్యర్జం రా.10.46 నుంచి 12.31 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.55 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

అయోధ్య బాలరాముడికి
సూర్యతిలకం

- కనువిందు చేసిన అద్భుత దృశ్యం
- శ్రీరామనవమి నాడు ఆదిత్యుడి తిరునామం
- అపూర్వ ఘట్టాన్ని చూసి పులకించిపోయిన భక్తగణం
- ప్రత్యక్ష ప్రసారం చేసిన ఆలయ ట్రస్టు

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయం లో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన సూర్య తిలకంతో భక్తజనం పరవశించిపోయింది.

దుబాయ్‌లో భారీ వర్షాలు

- భారత్-దుబాయ్ మధ్య 28 విమానాల రద్దు
- దుబాయ్‌లో ఆకస్మిక వరదలకు కారణం
- దుబాయ్‌లో భారీ వరదలు
- అతలాకుతలమైన ఎడారి రాజ్యం
- క్లౌడ్ సీడింగ్ వల్లే ఆకస్మిక వర్షాలు, వరదలు అంటున్న నిపుణులు

6 లో

అతి పెద్ద అవినీతికి నిదర్శనం
మోడీ సర్కార్

- పదేళ్లలో సర్కార్ చేపట్టిన స్కీమ్స్ అన్నీ స్కామ్స్
- వ్యాపారవేత్తలను బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకే బాండ్స్
- మళ్లీ బ్లాక్‌మనీ వస్తుందంటూ ప్రధాని మోడీ బెదిరింపులు
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు

6 లో

బీజేపీ మేనిఫెస్టోలో
ఉద్యోగాల భర్తీ ఏది

- కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు
- భర్తీ చేస్తామని ప్రధానమంత్రి ప్రకటన చేయాలి
- ప్రధాని మోడీకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య లేఖ

6 లో

భద్రాచలంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎస్
- రాములవారి కల్యాణంలో పాల్గొన్న మంత్రులు భట్టివిక్రమార్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఒంటిమిట్టలో 22న సీతారాముల కల్యాణం

6 లో

కూటమి విజయానికి ఇదే సంకేతం

- ఆ 11 సర్వేలు కూటమిదే గెలుపు అని చెబుతున్నాయి : చంద్రబాబు
- కృష్ణా జిల్లా పెడనలో ప్రజాగళం సభ
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- పండుగ పూట కూడా జనం భారీగా తరలి వచ్చారన్న చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను రియల్ హీరో అని అభివర్ణించారు. టీడీపీ సీనియర్ నేత కొనకళ్ల నారాయణను కూడా అభినందించారు. పొత్తులో భాగంగా బందరు ఎంపీ టికెట్ ను జనసేన తరఫున సిట్టింగ్ ఎంపీ బాలశౌరికి ఇవ్వాలని నిర్ణయించామని, ఒక్క మాట కూడా ఎదురుచెప్పకుండా ఆ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించిన వ్యక్తి కొనకళ్ల నారాయణ అని చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన బూరగడ్డ వేదవ్యాస్ కు సైతం ఈసారి పొత్తు కారణంగా టికెట్ ఇవ్వలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. కానీ వేదవ్యాస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రాష్ట్రం బాగు కోసం నేను త్యాగం చేస్తానని చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని, వైసీపీ నేతలు దొంగ ఓట్లు వేసుకునేందుకు వస్తే వారిని అనుమతిస్తారా? అని ప్రశ్నించారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కాబోయే ప్రధాని
రాహుల్ గాంధీ

- ఈవీఎంలపై అటు ప్రజలకు.. ఇటు విపక్షాలకు నమ్మకం లేదు
- బ్యాలెట్ పేపర్లంటే భయపడుతున్న ప్రధాని మోడీ
- అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి మాత్రమే
- దేశాన్ని భ్రష్టు పట్టించిన ఘనత ప్రధాని మోడీదే
- వయనాడ్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

కేరళలోని వయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరఫున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన భారతదేశ తదుపరి ప్రధాని రాహుల్ గాంధీ అని స్పష్టం చేశారు.

6 లో

అంతా ఇంతే!

ఇదేంటి సార్ మీ గాలి లేదని గాలి తీసేస్తున్నారు

కూటమి పాలన వస్తుందనే
జగన్‌కు బీపీ

3 లో

- ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చేది జనసేన- తెలుగుదేశం- బీజేపీ ప్రభుత్వమే
- జగన్ భయపడేలా కూటమి అభ్యర్థులకు బలమైన మెజార్టీ ఇవ్వండి
- 70 మంది సిట్టింగులను మార్చిన జగన్.. నేను నియోజక వర్గం మారడంపై మాట్లాడటం హాస్యాస్పదం
- పెడన ప్రజాగళం సభలో ప్రసంగించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

మేమంతా సిద్ధం బస్సు యాత్ర నేటి షెడ్యూల్

2 లో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జననాయకుడికి అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. నుదిటిపై గాయం మానకపోయినా.. సడలని ఉక్కు సంకల్పంతో మరింత దృఢ నిశ్చయంతో సీఎం జగన్ తన బస్సుయాత్రను ముందుకు సాగిస్తున్నారు.

నామినేషన్ల స్వీకరణకు రంగం సిద్ధం

- 25 పీసీలకు, 175 ఏసీలకు అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న ఆర్‌వోలు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

వివరాలు-2లో

రేపు లోక్‌సభ తొలివిడత
ఎన్నికలు

- 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి దశ పోలింగ్
- 102 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహణ
- దశాబ్దాల నాటి కచ్చతీవు దీవి తమిళనాట ప్రచారాస్త్రం
- అన్ని పార్టీల అతిరథ మహారథులంతా సుడిగాలి పర్యటనలు

లోకసభ ఎన్నికలు తరుముకువస్తున్నాయి. ఈనెల 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది. మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది.

6 లో

కుప్పం బాటలో యువనేత నారా లోకేష్ తరపున నామినేషన్

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం తరహాలో మంగళగిరిలో యువనేత నారా లోకేష్ తరవున స్థానిక నేతలే నామినేషన్ కార్యక్రమం చేపట్టనున్నారు. 5కోట్ల మంది రాష్ట్రప్రజల ఆశల వారధి, మంగళగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి, యువనేత లోకేష్ తరవున వేలాది ప్రజల సమక్షంలో కూటమికి చెందిన ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ నేతలు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9.30 గంటలకు పాత మంగళగిరి సీతారామ కోవెల వద్ద సర్వమత ప్రార్థనలతో కూటమి కార్యకర్తలు, అభిమానుల నడుమ భారీ ర్యాలీగా ర్యాలీగా కూటమినేతలు బయలు దేరతారు. మంగళగిరి టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బీజేపి కి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతల చేతుల మీదుగా మధ్యాహ్నం 2. 34 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారు. లోకేష్ నామినేషన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేతలు విస్తృత ఏర్పాట్లు చేశారు. తొలుత మంగళగిరి శ్రీ సీతారామ కోవెలలో యువనేత నామినేషన్ పత్రాలతో కూటమినేతలు ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత ఆలయం వెలుపల సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం సీతారామ కోవెల నుంచి ప్రారంభం కానున్న ర్యాలీ మిద్దె సెంటర్, వైష్ణవి కల్యాణమండపం, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుంటుంది. కార్పొరేషన్ కార్యాలయంలో లోకేష్ తరవున కూటమి నేతలు 2 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారు.

కూటమి విజయానికి ఇదే సంకేతం

- ఆ 11 సర్వేలు కూటమిదే గెలుపు అని చెబుతున్నాయి : చంద్రబాబు
- కృష్ణా జిల్లా పెడనలో ప్రజాగళం సభ
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- పండుగ పూట కూడా జనం భారీగా తరలి వచ్చారన్న చంద్రబాబు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణాజిల్లా పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను రియల్ హీరో అని అభివర్ణించారు. టీడీపీ సీనియర్ నేత కొనకళ్ల నారాయణను కూడా అభినందించారు. పొత్తులో భాగంగా బందరు ఎంపీ టికెట్ ను జనసేన తరఫున సిట్టింగ్ ఎంపీ బాలశౌరికి ఇవ్వాలని నిర్ణయించామని, ఒక్క మాట కూడా ఎదురుచెప్పకుండా ఆ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించిన వ్యక్తి కొనకళ్ల నారాయణ అని చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన బూరగడ్డ వేదవ్యాస్ కు సైతం ఈసారి పొత్తు కారణంగా టికెట్ ఇవ్వలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. కానీ వేదవ్యాస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రాష్ట్రం బాగు కోసం నేను త్యాగం చేస్తానని చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని, వైసీపీ నేతలు దొంగ ఓట్లు వేసుకునేందుకు వస్తే వారిని అనుమతిస్తారా? అని ప్రశ్నించారు. ఇవాళ శుభదినం... శ్రీరామ నవమి. పండుగ పూట కూడా ఇలా తరలివచ్చిన జనాలను చూస్తే మన విజయాన్ని ఎవరూ ఆపలేరన్న విషయం అర్థమవుతోంది. తప్పకుండా మన రాష్ట్రంలో రామరాజ్య స్థాపన చేస్తాం. ఇది జరగాలంటే మీరేం చేయాలి? నాడు రాముడు రావణాసురుడ్ని చంపాడు. జగనాసురుడ్ని మీరేం చేయాలి? వధ జరగాలా, వద్దా?. ఆ వర్గం, ఈ వర్గం అని తేడా లేకుండా అందరినీ నట్టేట ముంచిన వ్యక్తి సైకో జగన్. నేను జగన్ మోహన్ రెడ్డి అనడంలేదు... పేరు మార్చా... జేగన్ రెడ్డి సైకో! నిన్న చాలా సర్వేలు వచ్చాయి. మళ్లీ పోలింగ్ తర్వాతే సర్వేలు వస్తాయి. చివరిగా 11 సర్వేలు వస్తే... ఆ 11 సర్వేల్లో 17 నుంచి 23 ఎంపీ స్థానాలు మనమే గెలుస్తున్నాం. కానీ ఒక దుర్మార్గుడు ఉన్నాడు. ఎప్పుడైనా ఇంట్లోంచి బయటికి వచ్చాడా? పరదాలు కట్టుకుని తిరిగాడా లేదా?. గత ఎన్నికల సమయంలో ఊరూరా తిరిగాడు. నేను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అడ్డుకుని ఉంటే అతడు తిరగ్గలిగేవాడా? కానీ మేం ప్రజాస్వామ్యయుతంగా ముందుకు వెళ్లాం. ఊరూరా తిరిగి ఒక్క చాన్స్ అన్నాడు, మోసం చేశాడు. నెత్తి మీద చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెట్టాడు... మీరు ఐసు మాదిరిగా కరిగిపోయారు. ఐదేళ్లు గడిచిపోయాయి... ఏమైంది? గుద్దుడే గుద్దుడు... బాదుడే బాదుడు... మీరంతా ఆ దెబ్బలు తిని అలసిపోయాడు. మళ్లీ నిన్న బయల్దేరాడు కొత్త బిచ్చగాడు. గతంలో బాబాయ్ ని గొడ్డలిపోటుతో లేపేసి డ్రామా ఆడాడు. ఆ నేరం మాపై మోపాడు. నిన్ననే గులకరాయి డ్రామాకు తెరలేపాడు. ఆయన వచ్చాడంట... కరెంటు పోయిందంట... పవన్ కల్యాణ్ అక్కడికి వెళ్లి ఒక గులకరాయి వేశాడంట... లేకపోతే చంద్రబాబు అక్కడికి వెళ్లి హత్యాయత్నం చేశాడంట. కానీ, క్వార్టర్ బాటిల్, బిర్యానీ, రూ.500 డబ్బులు ఇస్తానని చెప్పావు... డబ్బులు ఇవ్వకపోతే కోపం వచ్చి రాయి వేశానని ఆ దొరికిన వ్యక్తే చెబుతున్నాడు! జగన్ పై రాయి దాడి జరిగితే నేను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ అందరం ఖండించాం. కానీ, నాపై, పవన్ పై దాడి జరిగితే అతడు ఖండించలేదు. మా మీద వేసిన రాళ్లు దొరికాయి... ఈ డ్రామా రాయుడిపై వేసిన రాయి దొరకలేదు. ఎవరికైనా ఆ గులకరాయి కనిపించిందా? ఏమిటా రహస్యం?. నిన్నటిదాకా పరదాలు కట్టుకుని తిరిగి, ఇవాళ వచ్చి మద్యం ద్వారా, ఇసుక ద్వారా దోచేసిన డబ్బుతో మిమ్మల్ని కొనాలని ప్రయత్నిస్తున్నాడు. మా దగ్గర డబ్బులేదు... నీతి ఉంది, నిజాయతీ ఉంది, నిస్వార్థం ఉంది, మళ్లీ మీ జీవితాల్లో వెలుగు తెచ్చే సామర్థ్యం ఉంది. మాట్లాడితే అందరూ కలిశారు అంటున్నాడు. అవును కలిశాం. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలం కలిశాం. ఏ ఒక్కరి కోసమో కాదు... అందరం తగ్గాం... ప్రతి ఒక్కరం తగ్గాం... ప్రజల గెలుపు కోసమే తగ్గాం. సర్దుబాటు చేసుకున్నాం... ప్రజల గెలుపు కోసం తగ్గాం. పవన్ కల్యాణ్ పార్టీ గత ఎన్నికల్లో రాష్ట్రమంతా పోటీ చేసింది... టీడీపీ గతంలో అధికారంలో ఉంది... బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది... కానీ ఈసారి అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్యం అజెండాగా మా మూడు జెండాలు కలిశాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ, తెలుగు ప్రజల వెలుగే మా ధ్యేయం. ఈయన శవాలతో వస్తున్నాడు. మనుషులతో రావడంలేదు. మా నాన్న చనిపోయాడు. తండ్రిలేని బిడ్డను అంటూ 2014లో వచ్చాడు. 2019లో బాబాయ్ ని చంపేశారంటూ వచ్చాడు... ఇప్పుడు పెన్షన్ దారుల శవాలను తీసుకురావాలని యత్నించాడు. ఇతడ్ని చూస్తే అందరూ భయపడి పారిపోతున్నారు. 20-30 ఎమ్మెల్యేలు పార్టీని వదిలి పెట్టి పోయే పరిస్థితికి వచ్చారు... ఎంపీలది కూడా అదే పరిస్థితి. ఎమ్మెల్సీలైతే ఇంకా పదవీకాలం ఉండగానే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చేస్తున్నారు. గుంటూరు జడ్పీ చైర్ పర్సన్ కూడా ఆ పార్టీని వీడారు. ఈ సందర్భంగా అందరికీ పిలుపునిస్తున్నా. అందరూ రండి. ఎన్డీయేలో చేరండి. మాకు అండగా ఉండండి. ఈ ఉద్యమంలో భాగస్వాములు కండి. ఈసారి ఎన్నికల్లో వైసీపీకి ఓటేస్తే మురిగిపోతుంది... రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీయే కూటమే. 400 సీట్లతో మోదీ ప్రధాని కాబోతున్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచదేశాల్లో అగ్రదేశంగా తయారవుతుంది. తెలుగుజాతి అగ్రగామిగా ఉండాలన్నదే నా ఆలోచన, పవన్ ఆలోచన. ఇక్కడ 25 ఎంపీ స్థానాల్లో గెలిపించాలి, 160 పైచిలుకు అసెంబ్లీ స్థానాలు రావాలి... జగన్ చిత్తు చిత్తుగా ఓడిపోవాలి. ఆ పార్టీని భూస్థాపితం అన్నా చేయాలి, లేకపోతే కూకటివేళ్లతో సహా పెకలించి బంగాళాఖాతంలో పడేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

అభ్యర్థులకు బి ఫారాలు

అందజేసిన జనసేనాని

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఏపీలో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇప్పటికే రేసులో ఉన్నారు. వారు ఎల్లప్పుడూ ప్రజలను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈరోజు పార్టీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేశారు. జనసేన కీలక నేతలు నాదెండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ తొలి ఫారం అందజేశారు. 20 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేసిన పవన్, వ్యక్తిగత కారణాల వల్ల పాలకొండ నుంచి రాలేకపోయారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఎంతో కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ స్థానికంగా పర్యటన లేదా ప్రచారానికి వెళ్లాలన్నారు. గత ఐదేళ్లుగా జరిగిన దాడులు, దౌర్జన్యాలను ప్రజలకు వివరించాలి. పవన్ కళ్యాణ్ మమ్మల్ని నమ్మి అవకాశం ఇచ్చారని నాదెండ్ల మనోహర్ వివరించారు. మనము ఏమి చేస్తున్నామో మరియు వారి కోసం ఏమి చేయగలమో ప్రజలకు వివరించాలనుకుంటున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ, టీడీపీ నేతలతో చేతులు కలిపి విజయం దిశగా పయనించాలన్నారు. కొత్త శకానికి నాంది పలికేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్!

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్మోహన్ రెడ్డి అరా చక పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అందరూ కలసి రావాలన్న చంద్రబాబు నాయుడు పిలుపునకు అనూహ్య స్పందన లభిస్తోంది. గుంటూరు టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు టిడిపి అభ్యర్థి మహమ్మద్ నజీర్, సిమ్స్ అధినేత భీమనాథం భరత్ రెడ్డి నేతృత్వాన్ని గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, వైసిపి కార్పొరేటర్లు షేక్ మీరావలి, చిష్టీభాష, వేముల జ్యోతి, మాజీ కార్పొరేటర్లు కుర్రా రవి, లాయర్ బుజ్జి, అబ్దుల్ కలామ్, అబ్రహంలతోపాటు 500మంది పార్టీలో చేరారు. వీరందరికీ ఉండవల్లి నివాసంలో యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉంచి రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీలోకి వచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. కొత్తగా చేరిన నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. ముస్లిం సోదరులు ఎటువంటి అపోహలకు గురికావద్దు, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు. గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో వైసిపికి 22మంది ఎంపిలను ఇస్తే, ఏనాడూ వారు పార్లమెంట్ లో ప్రజాసమస్యలపై చర్చించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి జనసేన - బిజెపి పొత్తు కుదుర్చుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాక బిజెపి సహకారంతో కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో సిద్ధార్థ (బాజీ), మారెడ్డి నరసారెడ్డి, మారెడ్డి కుశల్ కుమార్ రెడ్డి, రమణకుమార్, మజ్జిగ సందీప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, గుంటకల శ్రీనివాస్, డి.అంజి, భీమనాథం రామకృష్ణారెడ్డి, భీమనాథం వేణుగోపాల్ రెడ్డి, కంజుల శివారెడ్డి, కంజుల గంగాధర్ రెడ్డి, కంజుల కిషోర్ రెడ్డి, కంజుల భాస్కర్ రెడ్డి, కంజుల వెంకట్ రెడ్డి, సన్నవురెడ్డి లక్ష్మారెడ్డి, తుమ్మల కోటిరెడ్డి, వసంతరావు యాదవ్, కాకుమాను గోపీనాథ్, షేక్ రహీమ్ తదితరులున్నారు.

కోడికత్తి డ్రామాకి ఓ

దళితుడిని బలి చేశారు

- సీఎం జగన్‌పై విజయవాడలో రాయితో దాడి
- పోలీసుల అదుపులో వడ్డెర కులానికి చెందిన మైనర్ బాలురు?
- బీసీలంటే అంత చులకనగా ఉందా అంటూ పట్టాభి ఫైర్
- పర్యవసానాలు అనుభవిస్తారంటూ హెచ్చరిక

సీఎం జగన్ పై రాయితో దాడి వ్యవహారంలో వడ్డెర సామాజికవర్గానికి చెందిన మైనర్లను బలిపశువులను చేస్తున్నారంటూ టీడీపీ నేతలు మండిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ దీనిపై మీడియా సమావేశం నిర్వహించారు. నాడు 2019లో కోడికత్తి డ్రామాకి ఒక దళితుడ్ని బలి చేశారని, ఇప్పుడు ఒక బీసీని బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీన వర్గాలకు చెందిన పిల్లలను మీ కార్యాలయాల్లో బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? బీసీలంటే మీకు అంత చులకనగా ఉందా? రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది బీసీలు ఇవాళ తెలుగుదేశం పార్టీకి వెన్నెముక. అలాంటి వారిపై ఈ రకమైన దౌర్జన్యం జరుగుతుంటే టీడీపీ చూస్తూ ఊరుకుంటుంది అనుకుంటున్నారా? కచ్చితంగా దీని పర్యవసానాలు అనుభవిస్తారు అంటూ పట్టాభి హెచ్చరించారు.

ఒంటిమిట్ట కోదండరాముడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం
- 22న సాయంత్రం 6:30 నుండి శ్రీ సీతారాముల కళ్యాణం

కర్నూలు :ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బుధ్వారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 22న సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ;ఉదయం 10.30 నుండి 11 గంటల మధ్య మిథున్ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా జేఈఓ వీర్రబహ్మం మాట్లాడుతూ, ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రధానంగా ఏప్రిల్ 20న హనుమంత వాహనం, ఏప్రిల్ 22న కల్యాణోత్సవం, ఏప్రిల్ 23న రథోత్సవం, ఏప్రిల్ 25న చక్రస్నానం జరుగుతాయన్నారు. ఏప్రిల్ 22న సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జేఈఓ వీర్రబహ్మం చెప్పారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపడ తామన్నారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.., ముందుగా గరుడ ధ్వజ పటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించామన్నారు.

ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరించారు.

ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ నాగేశ్వరరావు, ఎస్ ఈ జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, విజివో బాలి రెడ్డి, ఇతర అధికారులతో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు రంగం సిద్ధం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్నికల ప్రక్రియలో అతి కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభమవుతుందని, ఇందుకోసం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. పార్లమెంటు స్థానాలకు పోటి చేసే అభ్యర్థులు ఆయా కలెక్టరేట్లో, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లను దాఖలు చేయవచ్చని, ఒక అభ్యర్థి ఏవైనా రెండు స్థానాల్లో మాత్రమే పోటీ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్ఓ కార్యాలయం వరకు అనుమతి ఇస్తారని, మిగిలిన వారిని 100 మీటర్ల అవతల నిలిపివేస్తారన్నారు. అభ్యర్థితో మొత్తం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు పార్లమెంటుకు రూ.25,000, అసెంబ్లీకి రూ.10,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సి, ఎస్టి అభ్యర్థులు దీనిలో 50 శాతం చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నామినేషన్ ల ప్రక్రియను పూర్తిగా రికార్డు చేసేందుకు నామినేషన్లను స్వీకరించే గదిలో, అభ్యర్థులు ప్రవేశించే ద్వారాల వద్దా సిసి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ అమల్లో భాగంగా అభ్యర్థుల ఊరేగింపులను, నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమాలను సైతం వీడియో రికార్డింగ్ చేస్తారన్నారు

నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురాలి.
పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థులు ఫారమ్ 2ఏ, అసెంబ్లీకి పోటీ చేసేవారు ఫారమ్ 2బి లో ధరఖాస్తు చేయాలి.
నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది.
పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదు.
అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చు.
నామినేషన్లను ఆర్ఓ కు గానీ, సంబంధిత ఏఆర్ఓకు మాత్రమే సమర్పించాలి.
అభ్యర్థి తన నామినేషన్ను నేరుగా గానీ, తన ప్రపోజర్ ద్వారా గానీ సమర్పించవచ్చు.
అభ్యర్థి నామినేషన్తో పాటు తమ పేరిట కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలి.

కార్యకర్త లేకపోతే పార్టీ లేదు

- పార్టీ లేకపోతే ప్రభుత్వమే లేదు
- మీ స్వగ్రామం లద్దగిరికే రోడ్డు వేయని మీరు..హవ్వా..డోన్‌లో రోడ్లేశారా?
- గతంలో చేసిన అభివృద్ధికి సాక్ష్యం లేదు..కూటమి విజన్‌లో స్పష్టతా లేదు
- అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా.. బేతంచెర్ల సెంటర్‌కు రావాలంటూ సవాల్
- డోన్‌లో పార్టీ మారినవారికి..ఎన్నికల తర్వాత రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం
- బేతంచెర్ల కరవు ప్రాంతంగా గుర్తిస్తే ప్రతిపక్షాలకెందుకు కడుపుమంట?
- 'కూటమి' తాటాకు చప్పుళ్లకు..ఉడత ఊపులకు భయపడేదెవరు?

బేతంచెర్లలో జరిగిన 'ఆత్మీయ సమ్మేళనంలో' ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : కార్యకర్త లేకపోతే పార్టీ లేదు. పార్టీ లేని ప్రభుత్వమే లేదని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. బేతంచెర్ల పట్టణంలో షిరిడీ సాయిబాబా కల్యాణ మండపంలో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో జరిగిన 'ఆత్మీయ సమ్మేళనం'లో మంత్రి బుగ్గన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ..'కూటమి' డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఇటీవల చేస్తున్న ఆరోపణలపై గట్టి కౌంటరిచ్చారు. 'కూటమి' తాటాకు చప్పుళ్లకు..ఉడత ఊపులకు భయపడేవారెవరూ లేరన్నారు. ఓటమి ఖాయమని అర్థమయ్యే కూటమి అంతా ఏకమై ఇంటింటి ప్రచారం చేస్తోందన్నారు. రాజకీయాల్లోకి ఎప్పుడు వచ్చామన్నది ముఖ్యం కాదు..వచ్చిన కొద్ది కాలంలో ఎవరెంత అభివృద్ధి చేశారో చూద్దామా అన్నారు. బేతంచెర్ల సెంటర్ కు వస్తే ఐదేళ్ల కాలంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంతో చూపిస్తామంటూ సవాల్ విసిరారు. స్వాతంత్ర్యానికి పూర్వం బుగ్గన శేషారెడ్డి రాజకీయాల్లో ఉన్నప్పుడు 'కోట్ల'వారెక్కడున్నారో చెప్పాలన్నారు. ఓడించారని 15 ఏళ్లుగా డోన్ ప్రజలను వదిలేసి వెళ్లిపోయిన 'కోట్ల' వారి అడ్రస్ అసలు ఎక్కడో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ఆలూరు సీటు ఇవ్వమంటే..ఎమ్మిగనూరు కుదరదంటే..ఆదోని సాధ్యపడదంటే, కర్నూలు వల్ల కాదన్నప్పుడు డోన్ గుర్తొచ్చిందా? అంటూ మంత్రి ధ్వజమెత్తారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడా సీటు లేని మీరు డోన్ ప్రజల మీద అజమాయిషీ చేయడానికి వచ్చారా? అంటూ ప్రశ్నించారు. మీ హయాంలో భయపడిన వారంతా మా ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛగా బతుకుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇళ్లు పట్టుకుని ప్రచారం చేస్తున్న 'కోట్ల' కుటుంబ సభ్యులు గత 15 ఏళ్లు ఎక్కడున్నారు? అసలు మీ చిరునామా ఎక్కడ? అంటూ ప్రశ్నలు సంధించారు. మరో 2 నెలల్లో 'రివర్స్ ప్లాస్మాసిస్' పద్ధతిలో శుద్ధి చేసి మరీ డోన్ నియోజకవర్గం మొత్తం శ్రేష్ఠమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా డబుల్ రోడ్లు వేసి , మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చి డబుల్ గ్రోత్ సాధించామన్నారు. ప్రజల ప్రేమాభిమానం, ముఖ్యమంత్రి నమ్మకం వల్లే డోన్ అభివృద్ధి సాధ్యమైందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత వైఎస్ఆర్ ఇచ్చిన ఇళ్లు 'కోట్ల' ఇచ్చినట్లు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. ఊరి పేర్లు కూడా తెలియని మీరు..ఏం అభివృద్ధి చేస్తారో? ఆ ప్రణాళిక ఏంటో ప్రజలకు తెలియజేయాలని 'కోట్ల'ను మంత్రి నేరుగా ప్రశ్నించారు.

మంత్రి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 కుటుంబాలు

ఆర్థిక శాఖ మంత్రి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బేతంచెర్ల పట్టణంలో ఎస్.రంగాపురం, గూటుపల్లి, హెచ్.కొట్టాల గ్రామాలలో ఏకంగా 200 కుటుంబాలు మంత్రి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గూటుపల్లి నుంచి 100 కుటుంబాలు, ఎస్.రంగాపురం నుంచి 70 కుటుంబాలు. హెచ్.కొట్టాల నుంచి 30 కుటుంబాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి బుగ్గన స్వాగతం పలికారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మంత్రి మంచితనం నచ్చి ఆయనతో భాగస్వామ్యం అవ్వాలని నిశ్చయించుకున్నట్లు వారు స్పష్టం చేశారు. బేతంచెర్ల సహా యావత్ డోన్ నియోజకవర్గ స్వరూపాన్ని అభివృద్ధితో మార్చి మంత్రి బుగ్గన మోడల్ గా నిలిపారన్నారు. ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి హ్యాట్రిక్ విజయం అందిస్తే రాబోయే రోజుల్లో అందరం కలిసి మరింత అభివృద్ధి వైపు అడుగులేస్తామన్నారు.

కరవు మండలాలపైనా రాజకీయమేనా?

కరవు మండల ప్రకటనను కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేయడం దుర్మార్గమని ఆర్థిక మంత్రి బుగ్గన వ

రామతీర్థం దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. నవమి అనగానే నాకు నాడు కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయంలో చేసిన అభివృద్ధి గుర్తుకు వచ్చింది. దీనితో పాటు మూడేళ్ల క్రితం విజయనగరం రామతీర్థం ఆలయంలో శ్రీరాముని విగ్రహం తలను తొలగించిన దారుణ ఘటనా గుర్తుకు వచ్చింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక దేవాలయాలపై దాడులు పెరిగాయి. రథాలు తగలబడ్డాయి. అర్చకుల పై దాడులు జరిగాయి. కలియుగ వైకుంఠ దైవం తిరుమల ఏడుకొండల వాడి పుణ్యక్షేత్రంతో సహా అనేక హిందూ దేవాలయాల పవిత్రత దెబ్బతీసే అనేక చర్యలు జరిగాయి. కానీ ఏ ఒక్క ఘటనలోనూ నిందితులు అరెస్టు కాలేదు. భక్తుల మనోభావాలు కాపాడేందుకు ఏ ఒక్క ప్రయత్నమూ ప్రభుత్వం చెయ్యలేదు. 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ సుమారు 160 ఘటనలు జరిగినా ప్రభుత్వం అది సమస్యే కాదన్నట్లు అలక్ష్యం చేయడం భక్తులను మరింత బాధించింది. ఈ క్రమంలోనే రామతీర్థం ఆలయంలో రాములోరి తలను విగ్రహం నుంచి తొలగించి అక్కడే ఉన్న కోనేరులో పడేసి పోయారు. ఈ శ్రీరామ నవమి రోజు చెపుతున్నా. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒంటిమిట్ట మాదిరిగా రామతీర్థం దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో దేవాలయాల రక్షణకు, పవిత్రతను కాపాడేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తాం.

కూటమి పాలన వస్తుందనే జగన్‌కు బీపీ

● ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చేది జనసేన- తెలుగుదేశం- బీజేపీ ప్రభుత్వమే ● జగన్ భయపడేలా కూటమి అభ్యర్థులకు బలమైన మెజార్టీ ఇవ్వండి ● 70 మంది సిట్టింగులను మార్చిన జగన్.. నేను నియోజక వర్గం మారడంపై మాట్లాడటం హాస్యాస్పదం ● వైసీపీ పాలనలో పదిసార్లకుపైగా కరెంటు బిల్లులు పెంచారు ● గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక అవకతవకలు ● అధికారంలోకి రాగానే కలంకారీ కళాకారులు, మత్స్యకారులను ఆదుకుంటాం ● ఏడాదిలోపు మెగా డీఎస్సీ నిర్వహిస్తాం ● పెడన ప్రజాగళం సభలో ప్రసంగించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

కృష్ణాజిల్లా పెడన నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఒక్క ఛాన్స్... ఒక్క ఛాన్స్ అని చెప్పి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ భయపడేలా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనే తెలిసే జగన్ కు బీపీ పెరిగిపోతోందని, ఆయన ఈ సారి ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చేది జనసేన-తెలుగుదేశం- బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా ధనం, ప్రకృతి సంపదను లూటీ చేసిన ప్రతి ఒక్కరికీ శిక్షపడేలా చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెడనలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. మచిలీపట్నం లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వల్లభనేని బాలశౌరి, పెడన శాసనసభ స్థానం నుంచి పోటీ చేస్తున్న శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భీమవరం నుంచి పిఠాపురం వెళ్లిపోయానని జగన్ మాట్లాడాడు. 70 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎందుకు మార్చాడు.? పెడనలో ఉన్న ఎమ్మెల్యేను మరో నియోజక వర్గానికి ఎందుకు పంపించాల్సి వచ్చిందో జగన్ సమాధానం చెప్పాలి. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడకు జగన్. ఈ ఐదేళ్లలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశావ్.. ఆడబిడ్డలకు రక్షణ లేదు.. రైతులు కన్నీరు కారుస్తున్నారు... నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంతమందిని ఏడిపించిన ఈ దుష్టపభుత్వాన్ని ప్రజలంతా ఐక్యంగా ఇంటికి పంపించాలన్నారు.

.పేదలను దోచేసి క్లాస్ వార్ అని మాట్లాడతాడు

జగన్ మాట్లాడితే క్లాస్ వార్.. క్లాస్ వార్ అని మాట్లాడతాడు. క్లాస్ వార్ అంటే డబ్బున్న వాడు పేదవాడిని దోచేయడం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట పొట్టకొట్టింది పేదవాడినే. రూ.337 కోట్ల జాతీయ ఉపాధి హామీ నిధులను దారి మళ్లించారు. కేవలం 6.22 కోట్లు మాత్రమే ఉపాధి హామీ పథకం కోసం ఖర్చు చేశారు. దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు ఎక్కువగా జరిగిన రాష్ట్రమని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వీ నిరంజన్ పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. పోలీసుల శ్రమ దోపిడీ చేసిన వ్యక్తి జగన్. టీఏ, డీఏలు ఇవ్వలేదు. సకాలంలో జీతాలు చేయడం లేదు. వారాంతవు సెలవు ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయాడు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ. 450 కోట్లు దారి మళ్లించి దోపిడీ చేశారు. 900 చేనేత సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.80 లక్షల నుంచి కోటి వరకు రావాల్సిన ఆప్కో నిధుల రాకుండా చేసిన వ్యక్తి జగన్. మత్స్యకారులకు ఉపాధి కల్పించలేకపోగా వాళ్ల పొట్టకొట్టాలని జీవో నెంబర్ 217 తీసుకొచ్చాడు. ఇలాంటి వ్యక్తి క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నాడన్నారు.

విద్యుత్ కొనుగోళ్లలో రూ. 27,500 కోట్లు దోచుకున్నారు

వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో కరెంటు బిల్లులను పదిసార్లు పైగా పెంచారు. రకరకాల ఛార్జీల పేరుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో యూనిట్ ధర రూ.5 ఉంటే ఇప్పుడు రూ.18కు పెరిగిపోయింది. చంద్రబాబు గారు 20 ఏళ్లకు చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు రద్దు చేయడంతో ఈ దుస్థితి దాపురించింది. చంద్రబాబు గారు అధికారంలో ఉండగా ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచలేదు. ఈ రోజు కరెంటు బిల్లులు చూస్తే జేబులకు చిల్లు పడేలా కనిపిస్తున్నాయి. కరెంటు కోనుగోళ్లలోనే దాదావు రూ. 27,500 కోట్లు అవినీతి జరిగిందన్నారు.

అతని నోరే పెద్ద డ్రైనేజ్

గత ఏడాది మచిలీపట్నంలో జనవాణి కార్యక్రమం నిర్వహిస్తే స్థానిక ఎమ్మెల్యే అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. కొత్త పాస్ పుస్తకం కావాలంటే రూ. 10 వేలు. చేపల చెరువుకు పర్మిషన్ కు లక్ష. చేపల దాణా షాపు పెట్టుకోవాలంటే రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈయన ఇంటి ముందు నుంచి ఎవరూ వెళ్లిన నమస్కారం పెట్టాలంటా.. పెట్టకపోతే గంజాయి కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తాడు. మట్టి మాఫియాపై ఫిర్యాదు చేస్తే చెట్టుకు కట్టి కొట్టాడు. చివరకు చనిపోయిన న్యాయమూర్తి ఆస్తులను ఆయన అనుచరులతో కబ్జా చేయాలని చూశారు. మున్సిపల్ వర్కర్లను ఇబ్బంది పెడుతున్నాడు. ఈ ఐదేళ్ల కాలంలో పెడనలో డ్రైనేజ్ పనులు చేయలేకపోయాడు కానీ ఆయన నోరే పెద్ద డ్రైనేజీగా మార్చేశాడు.

పెడన నియోజకవర్గంలో దాదావు 18 వేల మంది కలంకారీ, చేనేత వృత్తి చేసే కార్మికులు ఉన్నారు. ఇటీవల అప్పుల బాధతో పద్మనాభం, నాగలీలావతి అనే దంపతులు వాళ్ల బిడ్డతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేవలం అధిక వడ్డీకి తీసుకొచ్చిన రూ. 3 లక్షల అప్పు చెల్లించలేక ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల బాధతో ఏ ఒక్క చేనేత కార్మికుడు చనిపోకూడదన్నదే మా కూటమి లక్ష్యం. వారికి అండగా నిలబడే బాధ్యత తీసుకుంటాం. మల్టీకలర్ ప్రింటింగ్ మెషీన్ల రాకతో సహజ సిద్ధమైన రంగులు అద్దే ఈ కళ కళతప్పింది. కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. కలంకారి వృత్తికి గ్లోబల్ ట్యాగ్ ఉంది. ఇమిటేషన్ ఆపి కలంకారీలను ఆదుకుంటాం. సహజ సిద్ధమైన రంగులు అద్దే ఈ కళకు నీటి ప్రవాహం అవసరం ఉంటుంది. ప్రింటింగ్ వూర్తి చేసిన తర్వాత ఈ వస్త్రాలను నదీ జలాల్లో శుభ్రపరుస్తారు. మొత్తం తయారీలో రెండు సార్లు ప్రవహించే నీటి అవసరం ఉంటుంది. ఈ సందర్భంగా చంద్రబాబు గారి సమక్షంలో మాట ఇస్తున్నాం. ఐదెకరాల విస్తీర్ణంలో రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండేలా కలంకారీ కార్మికులకు ఏర్పాటు చేస్తామన్నారు

నీలి విప్లవం తీసుకొస్తాం

రాష్ట్రంలో దాదావు 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ప్రతి 35 కిలోమీటర్లకు ఒక జెట్టీ నిర్మిస్తాం. అధికారంలోకి రాగానే 13 జెట్టీలకు పనులు ప్రారంభిస్తాం. మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోకుండా ఇక్కడే ఉపాధి లభించేలా చూస్తాం. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉండేలా మ్యానిఫెస్టోలో నీలి విప్లవం అని చెప్పింది. మత్స్యకారులకు జెట్టీల నిర్మాణం, మత్స్య సంపద పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దానిని ఇక్కడ బలంగా అమలు చేసి మత్స్యకారులకు అండగా ఉంటాం. మహిళలు తమ కాళ్లు మీద వాళ్లు నిలబడేలా చర్యలు తీసుకుంటాం. రైతాంగం కన్నీరు పెట్టకుండా చూసుకునే బాధ్యత తీసుకుంటాం. శ్రీరామనవమి పర్వదినం కావడంతో ఈ రోజు మా పార్టీ అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చాం. వాళ్లతో ప్రమాణం చేయించాను, రాష్ట్ర భవిష్యత్తు కోసం బలంగా పనిచేసేలా కృష్ణా పిషి చేస్తామని మాటిచ్చారు. మేము రాష్ట్రాన్ని గుండెల్లో పెట్టుకుంటాం. మా అభ్యర్థులను గెలిపించండి. జగన్ భయపడేంత బలమైన మెజారిటీతో గెలిపించండి. కుల వివక్ష తీసుకొచ్చి మాలో మేము కొట్టుకోవాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకే చంద్రబాబుని, నన్ను మా సామాజికవర్గం వ్యక్తులతో తిట్టిస్తాడు. ఆయన ఎన్ని కుయుక్తులు పన్నినా ఆయన ఆశ నెరవేరదు. మీరు తిట్టే కొద్దీ మేము బలపడతాం తప్ప బలహీన పడమన్నారు.

జగన్ పచ్చి అబద్ధాలు చెబుతాడు

అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్ సారా వ్యాపారిగా మారిపోయాడు. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా పారిస్తున్నాడు. ఈ కల్తీ మద్యం తాగినవారిలో అనేక మంది అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. మద్యం వ్యాపారంలో జగన్ రూ. 40 వేల కోట్లు సంపాదించాడు. ఆ డబ్బుతోనే ఓట్లు కొనడానికి ప్రయత్నిస్తున్నాడు. కల్తీ మద్యంతో ఆడపడుచుల పసుపుకుంకుమను దూరం చేస్తున్న ఇలాంటి వ్యక్తిని తన్నితరిమేయండి. జగన్ చెప్పినట్లు మద్యపాన నిషేధం మన రాష్ట్రంలో అమలు చేయడం సాధారణ విషయం కాదు. ఎన్డీఆర్ ప్రయత్నించిన చేయలేకపోయారు. మన రాష్ట్రానికి ఒడిశా, ఛత్తీస్ గఢ్, తమిళనాడు, తెలంగాణ, యానాం సరిహద్దులుగా ఉన్నాయి. మనం ప్రయత్నించినా అక్కడ నుంచి వచ్చేస్తాయి. మద్యం ఆదాయంలో లాభం చూసుకోకుండా, నాణ్యమైన మద్యం ఇవ్వడం, మహిళలు వద్దు అన్న చోట మద్యం దుకాణాలు లేకుండా చూడటం విధానంగా ముందుకు వెళ్తాం.

నిండు మనసుతో ఆశీర్వదించండి

కృష్ణాజిల్లాలో 56 ఫ్లోరైడ్ ప్రాంతాలు ఉన్నాయి. 40 లక్షల ఇళ్లకు మంచినీటి సౌకర్యం లేదు. జిల్లాలో చర్మ, కిడ్నీ వ్యాధిగ్రస్థులు పెరిగిపోయారు. ముఖ్యంగా ఎ.కొండూరు, మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, కృష్ణాతివెన్ను, నందిగామ, మైలవరం వంటి ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తాం. ఇసుక మాఫియా చేసిన గుంతల్లో పడి ఈ జిల్లాలో దాదావు 76 మంది మృత్యువాత పడ్డారు. జగన్ ఇంటిపక్కన కూడా అక్రమ ఇసుక రీచ్ ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుకను అడ్డగోలుగా దోచుకున్న వారిని శిక్షిస్తాం. సీపీఎస్ రద్దుకు ఏడాదిలోపు పరిష్కార మార్గం కనిపెడతాం. ఏడాదిలోపు మెగా డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఉద్యోగులు, రైతులు, ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టకూడదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు పడేలా చూస్తాం. రైతులు సంతోషంగా ఉండాలనే కూటమి లోని మూడు పార్టీలు త్యాగాలు చేసి ప్రజల ముందుకు వచ్చాం. నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నానన్నారు.

పశ్చిమం అంతటా ఆధ్యాత్మిక శోభ

విజయవాడ పశ్చిమ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) దంపతులు శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. భవానీ పురం బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో సుజనా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పశ్చిమం లోని దీన దయాళ్ నగర్లో జరిగిన రాములోరి కళ్యాణ ఉత్సవం సంపూర్ణంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు, పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించి నవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఇక్కడ సుజనా భక్తులకు పానకం అందించారు. ఆ తర్వాత సుజనా బుధవారం సాయంత్రం పశ్చిమంలో జరిగిన శోభాయాత్ర లో పాల్గొన్నారు. కనుల పండువగా జరిగిన శోభాయాత్ర ను ప్రజలు భక్తి భావంతో తిలకించారు.

ప్రత్యర్థులను శత్రువులుగా చూడరాదు : ఈ సందర్భంగా సుజనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులను శత్రువులుగా చూడరాదు అన్నారు. వారిని ప్రత్యర్థి గానే పరిగణించాలని, గౌరవమైన రీతిలో చూడాలన్న అభిప్రాయాన్ని సుజనా వ్యక్తం చేశారు.లౌకిక వాద, ప్రగతిశీల పరిపాలన దేశానికి, రాష్ట్రానికి శ్రేయస్కరం గా ఉంటుందన్నారు. పాలకులు ఎవరైనా గానీ శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకే తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని సుజనా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీరామనవమి వేడుకల్లో నారా లోకేష్

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరి ఎపిఎస్ పి 6వ బెటాలియన్ లో కొలువై ఉన్న రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలకు యువనేత నారా లోకేష్ హాజరయ్యారు. తొలుత శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న యువనేత లోకేష్ అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కష్టాలు వచ్చినప్పుడు మనం ఎలా ఉండాలో రాములవారు చూపించారు. ఆ మహనీయుని వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే ఎలాంటి కష్టాల నుండైనా బయటపడవచ్చని అన్నారు. రాష్ట్రంలో రామరాజ్య స్థాపన జరిగిన ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడి జీవితం నేటితరానికి ఆదర్శం కావాలని లోకేష్ పేర్కొన్నారు.

బీసీ బిడ్డను ఇరికించే ప్రయత్నం

విజయవాడ పశ్చిమ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన రాయి దాడి ఘటనపై ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఎన్నికల సమయంలో కోడికత్తి డ్రామాతో ఎస్సీ బిడ్డను ఐదేళ్లపాటు జైలు పాలు చేశారని, ఇప్పుడు గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డ సతీశ్‌ను ఇరికించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గులకరాయి ఘటనకు, టీడీపీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కోడికత్తి సమయంలో అధికారంలో ఉన్నవారే బాధ్యత వహించాలని నాడు అన్నారని, ఇప్పుడు అధికారంలో ఉన్నవారే దీనికి బాధ్యత వహించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

బోండా ఉమను ఇరికించే యత్నం

గులకరాయి కేసులో టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావును ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నేత కేశినేని చిన్ని ఆరోపించారు. బీసీ యువకుల్ని బెదిరించి ఉమామహేశ్వరరావు పేరు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో టీడీపీ క్యాడర్‌ను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నీలాంటి రాక్షసులు చెప్పేదే
చరిత్ర కాదు అన్న రోజా

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :వైసీపీ పాలనలో 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ సుమారు 160 ఘటనలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన ట్వీట్ పై మంత్రి రోజా స్పందించారు. రావణుడి ప్రతిరూపం అయిన చంద్రబాబు నోటివెంట ఇలాంటి అబద్ధాలు కాకుండా ఇంకేం వస్తాయని విమర్శించారు. విజయవాడలో అభివృద్ధి పేరిట నువ్వు కూల్చేసిన ఎన్నో ఆలయాలను పునర్ నిర్మించింది జగన్ ప్రభుత్వం. మా ప్రభుత్వం రామతీర్థానికి భారీగా నిధులు కేటాయించి దాన్ని మహాద్భుతంగా నిర్మిస్తోంది. నీలాంటి రాక్షసులు చెప్పేదే చరిత్ర కాదు... రామరాజ్యాన్ని పోలిన జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ఈ ఎన్నికలతో మీ తెలుగుదేశం పార్టీ చరిత్ర సమాప్తం కానుంది. ప్రజకు ఇక నిత్య దీపావళి అంటూ రోజా ట్వీట్ చేశారు.

బోండా ఉమాపై తప్పుడు కేసు
బనాయించకుండా చూడాలి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : బోండా ఉమామహేశ్వర రావుపై అక్రమ కేసు పెట్టకుండా విజయవాడ పోలీసు కమిషనర్‌ను ఆదేశించాలని ఢిల్లీలోని భారత ఎన్నికల కమిషన్‌కు, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లోని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు, రాష్ట్ర డిజిపి రాజేందర్నాథ్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య లేఖలు రాశారు. బోండా ఉమాకు సీఎం రాయి దాడికి సంబంధం లేకపోయినా తప్పుడు కేసు బనాయించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారని లేఖలో వర్ల పేర్కొన్నారు.

వర్ల రామయ్య లేఖలో పేర్కొన్న విషయాలు

సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడికి విజయవాడ సెంట్రల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోండా ఉమాకు ఎటువంటి సంబంధం లేదు. కానీ కావాలనే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక రోజు ముందు అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండానే బోండా ఉమాను అరెస్టు చేస్తారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. డబ్బు ఇస్తామని హామీ ఇచ్చి రోడ్‌షోకు హాజరుకావాలని వైఎస్ఆర్‌సీపీ నేతలు కోరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను మీడియా స్వయంగా నివేదించింది. కానీ కొంతమంది కళంకిత పోలీసులు దాడి చేయని వ్యక్తులను ఇరికించేందుకు కుట్రపన్నారు. అసలు ఏ సంబంధం లేని బోండా ఉమాను ఇరికించేందుకు విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, అధికార వై సీ పీ తో బహిరంగంగా కక్ష సాధిస్తున్నారు. ముఖ్యమంత్రి భద్రతా ఏర్పాట్లలో సీపీ కాంతి రాణా వైఫల్యం చేందారు. దానిని కప్పివుచ్చుకునేందుకే అధికార పార్టీ అభ్యర్థి ఒత్తిడితో బోండా ఉమాను అరెస్ట్ చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. మీడియాను మరియు ప్రతిపక్ష పార్టీలను బహిరంగంగా నిందిస్తూ సీఈవోకు రిపజ్రెంటేషన్‌లు సమర్పించడం ద్వారా అఖిల భారత అధికారుల నియమనిబంధనలను సీపీ కాంతి రాణా ధిక్కరించారు.

మేమంతా సిద్ధం బస్సు
యాత్ర నేటి షెడ్యూల్

ఏలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జనసాయకుడికి అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. నుదిటిపై గాయం మానకపోయినా.. సడలని ఉక్కు సంకల్పంతో మరింత ధృఢ నిశ్చయంతో సీఎం జగన్ తన బస్సుయాత్రను ముందుకు సాగిస్తున్నారు. మేమంతా సిద్ధం 17వ రోజు గురువారం (ఏప్రిల్ 18) షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం బుధవారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 9 గంటలకు తేతలి రాత్రి బస నుంచి బయలుదేరుతారు. తణుకు, రావులపాలెం, జొన్నాడ మీదుగా పొట్టిలంక చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. కడియవులంక, చేమగిరి, మోరంపూడి జంక్షన్, తాడితోట జంక్షన్, చర్చి సెంటర్, దేవి చౌక్, పేపర్ మిల్ సెంటర్ దివాన్ చెరువు, రాజానగరం మీదుగా ఎన్టీ రాజవురం రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

నేడు ఓటుకు నోటు
కేసుపై సుప్రీం విచారణ

● సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పునివ్వనుందని ఉత్కంఠ ● ఏడేళ్ల విచారణకు ఫుల్‌స్టాప్ పడనుందా...? అని సంశయం ● కేసులో చంద్రబాబు పాత్రపై క్లారిటీ వస్తుందా.? అని అనుమానం

న్యూఢిల్లీ.... తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 18, గురువారం విచారణ జరగనుంది. గత కొన్ని సంవత్సరాల నుంచి వాయిదా పడుతూ వస్తున్న ఈ కేసును సుప్రీం కోర్టు విచారించనుంది. ఇకపోతే ఓటుకు నోటు కేసు విషయమై ఇప్పటికే రెండు పిటిషన్లను మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేశారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పేరును చేర్చాలని ఒక పిటిషన్ దాఖలు చేయగా.కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కోరుతూ మరో పిటిషన్ వేశారు. ఇక సుప్రీంకోర్టులో ఆ రెండు పిటిషన్లు విచారణకి వచ్చినప్పటికీ పలుమార్లు విచారణ వాయిదా పడింది. దీంతో గురువారం విచారణపై ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల వేళ ఎలాంటి తీర్పు వస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. మరోవైపు ఓటుకు నోటు కేసులో చంద్రబాబు తరువు న్యాయవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. ఏడేళ్లుగా కేసును కావాలనే సాగదీస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తీరునూ తప్పుబట్టారు. తెలంగాణ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నించారన్న ఆరోపణలతో 2015లో ఈ ఓటుకు నోటు కేసు ఫైల్ అయ్యింది. అయితే సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించాలంటూ 2017లో ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టుకి వెళ్లారు. ఇక అప్పట్నుంచి కేసు వాయిదా పడుతూ వస్తోంది. గత ఐదు నెలల్లోనే పలు

కారణాలు చూపి చాలా వాయిదాలు కోరారు చంద్రబాబు తరువు న్యాయవాదులు. దీంతో గురువారం విచారణ, కోర్టు తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.

విజ్ఞాన్ ప్రవేశ పరీక్ష వీశాట్ 2024 ఫేజ్1 ఫలితాలు విడుదల

● విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ● ఏప్రిల్ 24 నుంచి 30 వరకు కౌన్సిలింగ్ ప్రారంభం ● గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్2024 ఫేజ్1 (విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఐఐటీ అలహాబాద్ మాజీ డైరక్టర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. వీశాట్2024 ఫేజ్1 ప్రవేశ పరీక్ష ఫలితాలను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ వీశాట్2024 ఫేజ్1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 90 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల



ఈ మధ్య కాలం లో యువత బైక్ లపై మితిమీరిన వేగం తో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్ ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో, ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా ('%ంజూవవన్ ష్ట్రతీఅశ్రీశ్రీం ఎబ్ ఎఅశ్రీశ్రీం%'), అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్రరవాణా శాఖ వారు ఎన్ని పెట్టిన వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగం తో తమ మోటార్ బైక్ లను దౌడు తీయించడమే పనిగా పెట్టుకున్నారు. పైగా య-ువత ఒకే బైక్ పై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్ లలో కటింగులు కొడుతూ,సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగం తో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డు మీద నడిచే పాదచారులను, వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదం లోకి నెట్టి వేస్తుండటం కడు శోచనీయం.

మితిమిరిన వేగం యువత పాలిట శాపం

పోలీసు శాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్ పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు ఎన్ని తీసుకుంటున్న పరిస్థితిలో పెద్దగా మార్పు కాన రావడం లేదు. అదేవిధంగా యువత తల్లిదండ్రులు సైతం తమ వంతుగా బైక్ లపై వేగంగా వెళ్లడం వల్ల ఎన్నో అనర్థాలు వున్నాయి అని పదే పదే హెచ్చరిస్తున్నప్పటికి అవి చెవిటోడి ముందు శంఖం ఉదినట్లు ఇలాంటి మాటలను సైతం భేఖాతార్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరితో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భ శోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.

ఏదిఏమైనా ఈ మితిమీరిన వేగం అనే విషనాగుకు, అత్యంత ఆనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమే గాక, వేగంగా వెళ్లడం అనేది ఓక వెలంవెర్రిగా భావిస్తున్న యువత కోరి కోరి పులి బోనులో అడుగు పెట్టినట్లుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు. ఏమైన ప్రతి ఏడాది దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఓక సందర్భం లో వేలాది మంది యువత ఈ అదుపు తప్పిన వేగం కారణంగా తమ విలువైన ప్రాణాలను మృత్యుకూపం లోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనా యువత తాము అంతకు తాముగా వివేకం తో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని ' నిదానమే ప్రదానం ' అనే పెద్దల నానుడికి కట్టుబడి యువత వ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం. కాబట్టి ' నేటి యువత రేపటి మన దేశ బంగారు భవిష్యత్ కు ఆశాకిరణాలు ' అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటి యువత ఎల్లవేళలా గుర్తు పెట్టుకొని మసలుకుంటూ మితిమీరిన వేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు. అలా చేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు, ఇటు ఈ దేశానికి ఎంతో మేలుచేసిన వారవుతారు. జయహో భారతదేశ యువత!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

దునియా అంత యుద్ధ మయమేనా...?

జాజులదినేష్.
9666238266

■ ఎవరితో ఘర్షణకు దిగుదామని ఆలోచనలు ■ ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య వైరుధ్యం, ■ రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం సిరియాలో అంతర్యుద్ధం ■ ఇజ్రాయెల్-గాజా యుద్ధం ■ ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధం ■ ఇక ఇండియా సరిహద్దుల్లో చైనా, పాక్ కవ్వింపులు

ప్రపంచంలోఅనేక దేశాలు ఏదో ఒక రకంగా కయ్యానికి కాలు దువ్వుతున్నాయి, నిలకడగాఉండలేక పోతున్నాయి, ఏ దేశం బలహీనంగాఉంది, ఏ దేశం మనకుమద్దతు పలుకుతది, ఎవరితో ఘర్షణకు దిగుదాం, అని ఆలోచిస్తున్నాయి. ఎందుకుదీనికి కారణం., ఆయుధ పోటీనేనా...? లేకఅగ్రరాజ్యాలు తెర వెనుకనుండి నడిపిస్తున్నాయా...?ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య వైరుధ్యం, గత కొన్ని సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం,.. సిరియా అంతర్యుద్ధం., ఇజ్రాయెల్ – పాలస్తీనా యుద్ధం., ఇజ్రాయెల్–గాజా యుద్ధం., సరిహద్దువెంట ఇండియాతో చైనా, పాక్ వైరుధ్యాలను చూస్తూనేఉన్నాం., అసలుఈ అమెరికా ఉద్దేశం ఏంటి..? ప్రపంచ దేశాల మధ్య సఖ్యత కుదుర్చడంనా.,లేదా ఎవరి మధ్య వైరుధ్యం వస్తాదా అని ఎదురుచూసి, అమెరికాకిఅనుకూలంగా లేని దేశం పక్షాననిల్చొని, ఉన్న వైరుధ్యాన్ని ఇంకాస్తపెద్దది చెయ్యడంనే పని నా...?ప్రపంచంలోనాటి నుండి నేటి వరకు దునియాకేపెద్దన్నలుగా చెలామణి అవుతున్న అమెరికా, రష్యాలు ఏమని సందేశం ఇస్తున్నా యి., ఆర్థికంగాకొట్టుమిట్టడుతు బలహీనపడుతున్న అనేక దేశాలకు చేయ్యిఅందించి వారి సరసన చేర్చుకోవడంచేయొచ్చుగా... అలా లేదు ఏదేశానికి ఆయుధాలు పంపిద్దం, ఎవరికి సైనిక బలంతో మద్దతు ఇద్దం, ఎవరిని ఇరకాటంలో పెడుదాం అనే ధోరణితో, ప్రపంచాన్నిముందుకు తీసుకువెళ్ళాలి అనే సందేశమేనా వారి ఎజెండా...భవిష్యత్తు తరాలకు యుద్ధమే ఎరుగకూడదు అనే ఉద్దేశంతో ప్రపంచశాంతి కోసం స్థాపించబడిన ఐక్యరాజ్యస మితిలోకీలక పాత్ర పోషించి, వారి గుప్పెట్లో పెట్టుకొని,కనుసన్నలలో నడిపిస్తున్నారు ఇదేనా శాంతికి సంకేతం.. అగ్రరాజ్యాల మధ్య అనేకమంది అమాయకులుబలి అవుతున్నారు నేడు.. ఇటుపక్క చైనా ఏ రకంగాభారత్‌ను దెబ్బతియ్యాల అనేధోరణినే తప్ప మరో ధ్యాస

లేదు, ఎక్కడ అంతర్జాతీయ మార్కెట్లో క్రియాశీలకపాత్ర పోషిస్తాదో, ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్య దేశంగా అవతరిస్తాదోఅని కంటిమీద కునుకు లేకుండా ఉంది, భారత్ మీద వైర్యనికి తెరలేపుట కు సిద్ధంగా ఉంటది భారత్.. పాకిస్తాన్, మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడం కోసం సంసిద్ధంగా ఉంటుంది.. ప్రపంచంలోనిఅనేక దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది..ఇదంతా చూస్తుంటే మూడో ప్రపంచ యుద్ధంఎంతో దూరంలో లేదని అనిపిస్తోంది. రష్యా, చైనాలతో అమెరికా సంబంధాలు సరిగా లేవు. ఉక్రెయిన్‌ను నాశనం చేస్తామనిరష్యా ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ మరియు హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంగాజాలో విధ్వంసం సృష్టించిం ది. ప్రపంచంలో మరో యుద్ధమంటు మూడవప్రపంచ యుద్ధమే సంభవిస్తే ఇక ఈ భూమిమీద జీవరాశి మనుగడ ఉండదు, పూర్తి వినాశనానికి దారి తీస్తుంది. ఇలాఅని తెలిసి కూడా అగ్రరాజ్యాలు వాటిబలాబలాల నిరూపణకు ఎంతటి దాష్టీకంకు అయినా పాటుపడుతార...ఆయుధపోటీపై ఆంక్షలు ఎక్కడ...?? నిరాయు ధీకరణ మరియు ఆయుధ నియంత్రణ ఎక్కడ...? రెండులేదా అంతకంటే ఎక్కువ సమూహాలు సైనిక ఆధిపత్యంలో పోటీ పడినప్పుడు ఆయుధపోటీ జరుగుతుంది. ఇది రెండు లేదాఅంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య ఉన్నతమైన సాయుధబలగాలను కలిగి ఉ ండటానికి పోటీని కలిగి ఉంటుంది, రెండవ ప్రపంచ యుద్ధాన్ని ముగించడానికి యునైటెడ్ స్టేట్స్ అణ్వాయుధాలను ఉపయోగించడం వలన సోవియట్ యూనియన్అటువంటి ఆయుధాలను సంపాదిం చడానికి నిశ్చయాత్మకమైన మరియు త్వరలో విజయవంతమైన ప్రయత్నానికి దారితీసింది, ఆ తర్వాత రెండుఅగ్రరాజ్యాల మధ్య సుదీర్ఘకాలంగా అణుఆయుధ పోటీ జరిగింది . సోవియట్యూనియన్ తన మొదటి అణుపరీక్షను 1949లో నిర్వహించింది. 1956 చివరి నాటికి,యునైటెడ్ స్టేట్స్ వద్ద 2,123 వ్యూహాత్మక వార్‌హెడ్‌లు మరియు సోవియట్ యూనియన్ వద్ద 84 ఉన్నాయి. ఆ సంఖ్యలు తరువాతి30 సంవత్సరాలలో వేగంగా పెరిగాయి. %ఖూ% ఆయుధాగారం 1967లో 31,000 కంటే ఎక్కువ వార్‌హెడ్‌ల వద్దగరిష్ట స్థాయికి చేరుకుంది మరియు సోవియట్ ఆయుధాగారం సుమారు 20 సంవత్సరాల తర్వాత 40,000 కంటే ఎక్కువ స్థాయి కిచేరుకుంది. 1990ల ప్రారంభంలో ప్రచ్ఛన్నయుద్ధం ముగియడంతో ఆ ఆయుధ పోటీముగిసింది. అయితే, 2019లో, రష్యా ఒప్పందాన్నిఅనేకసార్లు ఉల్లంఘించిందని పేర్కొంటూ య-ునైటెడ్ స్టేట్స్ తను అదే దోరణిలోప్రయాణించింది. .ఆయుధని యంత్రణపై ప్రశ్నలను లేవనెతున్న ఎక్కడ పరిష్కారం... కూటములు గా విడిపోయి బలనిరూపనకు ఆయుధాలు దొడ్డి దారిన సమకూర్చు కుంటూ, నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణకు వ్యతిరేకంగావ్యవహరిస్తున్నారు..

ఈ సర్కారు కథ కంచికి చేరుతోంది

నీరుకొండ ప్రసాద్
9849625610

■ కంత్రి నేతల మరొక గులక రాయి పన్నాగం ■ ఏ రాయి రక్షించలేదన్నది సుస్పష్టం ■ మరిన్ని డ్రామాలకు జగన్నాటక సూత్ర దారులు రెడీ ■ హింస, శవరాజకీయంతోనే ఎన్నికల్లో పోటీ ■ సానుభూతి తో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్న నేతలు

గొడ్డలి పోటునే గుండె పోటు గా డ్రామా ఆడి రక్తి కట్టించిన జగన్నాటక సూత్ర దారులు ఇంకెన్ని డ్రామాలు అయినా ఆడగలరు.ఎన్నికల లోపు ఇంకెన్ని డ్రామాలు చూడాల్సి వస్తుందో ప్రజలు. భారత రాజకీయ పార్టీలలో ప్రజాసిద్ధాంతం లేని పార్టీ ఏదైనా వుందంటే అది ఒక్క వైసిపినే. నా పార్టీ సిద్ధాంతం ఇది జగన్ చెప్పలేదు ఇంతవరకు.ఆ పార్టీ ఏకైక సిద్ధాంతం శవాలు,హింస, అవి లేకుండా వైసీపీ ఉనికి లేదు. హింస, శవరాజకీయం చేయకుండా ఎన్నికల్లో పోటీ చేసిన చరిత్ర ఆ పార్టీకి లేదు. ఏడుపులు తో తప్ప ఒడుపుగా ఓట్లు రాబట్టిన చరిత్ర లేదు.ప్రతి ఎన్నికల్లో సాను భూతిని అధికారానికి అడ్డం పెట్టుకోవడం ఎక్కడా లేదు.అయిదేళ్లు పరిపాలించిన తర్వాత తాను చేసిందేమిటో చెప్పి రాజకీయ పార్టీలు ఓట్లు అడగడం పద్ధతి. చేసిందేమిటో చెప్పలేక అభిమానులతో రాళు ళు వేయించుకొని దాని ద్వారా సానుభూతి పొంది ఓట్లు వేయించు కొని అధికారంలోకి రావాలని చూడటం ఆ పార్టీ దౌర్భాగ్యం? అధికారం కోసం ఏమైనా చెయ్యగల,చేయించుకోగల ఘనుడు జగన్మోహన్ రెడ్డి..అధికారం కోసం ఎటువంటి గడ్డి తినడానికి అయినా వెనకాడని చరిత్ర జగన్ది. జనాన్ని వెర్రి గొర్రెలుగా జమకట్టి రాళ్ళ దాడి జరిగిందని సెంటి మెంటుతో ఓట్లు కొల్ల గొట్టి జనం వేళ్ళతో జనం కళ్ళు పొడుచుకొనే విధంగా తుచ్ఛ రాజకీయం చేస్తున్న రు. రాజకీయాన్ని మించిన లాభ సాటి వ్యాపారం లేదని గ్రహించిన ముఖ్యమంత్రి పదవి తనకే హక్కుగా అబద్దాలతో, సెంటిమెంట్‌తో మరో సారి అందలం ఎక్కి ప్రజాధనం జుర్రు కోవాలని దుష్ట రాజకీయం చేస్తున్నారు.గత 2019 ఎన్నికలముందు అంటే 2018, అక్టోబరు 25న విశాఖపట్నం విమానాశ్రయంలో వేచి ఉన్న సమయంలో జగన్ అభిమాని కోడికత్తి తో గుచ్చితే జగన్ కి సాన-ుభూతి వచ్చి ఎన్నికల్లో గెలుస్తారని నేనే కోడి కత్తి తో భుజం పై కావాలని గుచ్చానని ఆయన అభిమాని కోడి కత్తి శీను చెప్పడం జరిగింది.రాజకీయాల్లో లబ్ది పొందేందుకు తనపైనే కోడి కత్తి గీయిం చుకొని హత్యాయత్నం అని గగ్గోలు పెట్టిన ఘనుడు జగన్ .కోడి కత్తితో గుచ్చగానే అక్కడ ప్రాథమిక చికిత్స చేయించుకున్న జగన్ విమానం ఎక్కి నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ తాను ఎంపిక చేసుకున్న ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని పెద్ద,పెద్ద కట్లు కట్టించుకొని ఎల్లికెలాపడుకొని దీనికి సంబంధించిన ఫొటోలను సామా జిక మాధ్యమాల్లో పెట్టి ఎన్నికల్లో సానుభూతి పొందారు. తర్వాత ఇంకేముంది ఎన్నికల ప్రచారంలో చంద్రబాబే తనపై హత్యాయత్నం చేయించారని జగన్ ప్రచారం చేశారు.ఇప్పుడు బస్సు యాత్ర సందర్భంగా విజయవాడలో జరిగిన కోడి కత్తి మోడల్ లోనే మరొక అభిమాని చిన్న గులక రాయి విసిరి జగన్ కి ఎన్నికల్లో సానుభూతి తెచ్చే ప్రయత్నం చేశారు. దీనికి ఇంకేముంది జగన్ పై రాళ్ళ దాడి జరిగిందని చంద్రబాబు చేయించారని జగన్ మూటా గగ్గోలు పెట్టారు. తర్వాత జరిగిన నాటకీయ పరిణామాలు పరిశీ లిస్తే దాడి జరిగిన వెంటనేజగన్ ప్రయాణిస్తున్న బస్సులో ఉన్న వైద్యు డు ఒకరు ప్రాథమిక చికిత్స చేయ్యడం,తర్వాత బస్సు యాత్ర ముందుకు సాగడం కొంత దూరం వెళ్లాక వైసీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ కూడా గాయానికి మందురాసి బ్యాండెయిడ్ వేయ్యడం ,యాత్ర ముగిసిన తర్వాత నేరుగా విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. నిజానికి ఆయన స్థాయికి తగినట్టు ఏదైనా ప్రైవే టు ఆసుపత్రికి వెళ్లాల్సి ఉండగా విజయవాడలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు.ఈ జగన్నాటకం గమనిస్తే 2019 ఎన్నికలకు ముందు ఏ విధంగా అయితే. కోడికత్తి గాయాన్నిప్రచారా నికి వాడుకున్నారో, ఇప్పుడు రేగి ముల్లు లాగా గీసుకొన్న గులక రాయి గాయాన్ని కూడా ప్రచారానికి వాడుకొని ఎన్నికల్లో లబ్ది పొందాలని జగత్ కంత్రి మరొక గులక రాయి పన్నాగం పన్నారు. జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి స్పందన కరువవడం తో మరో కోడికత్తి 2 కి శ్రీకారం చుట్టి ఈ సారి కోడికత్తి ప్లేస్

లో గులకరాయిని ఉపయోగించారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగు తుంటే కరెంటు తీసేయడం ముందుగా వేసుకున్న పథకంలో భాగమే అని అర్థం అవుతుంది. ఇది సానుభూతి కోసం ఉద్దేశపూర్వకంగా చేయించుకున్న దాడేనని ప్రతి ఒక్కరికీ అర్థం అవుతుంది. ముందుగా పన్నిన పథకం ప్రకారం కొందరు అధికారులు నేతృత్వంలో రూపొం దించిన గులక రాయి డ్రామా ఇదని చెప్పక తప్పదు. సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే జగన్ భజన బృందం పేర్నినాని, అంబటి రాంబాబు లైన్‌లోకి వచ్చి ఇదంతా చంద్రబాబు చేయించా రని నీలి,కూలి మీడియాలో ప్రచారం చేయడం ముందస్తు పథకంలో భాగమే. కానీ జగన్ ఎన్నికపట నాటకాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్తితి లేదు. జగన్నాటకాలు అన్నీ వృధా ప్రయాసే అని గుర్తుపెట్టు కోవాలి. నిజాలకు నిలువుపాతరేసి జనాన్ని దగా చేయాలని చూస్తున్న జగన్ దగా రాజకీయాన్ని ప్రజలు గుర్తించ లేనంత అమాయకులు కాదు .నవ్వి పోదురు గాక నాకేమిటి సిగ్గు అన్నచందంగా వ్యవహరిం చడం అంటే ఇంతకన్నా నీతి బాహ్యత ఏముంటుంది? జగన్ పై ఎవరో అభిమాని సానుభూతి కోసం రాయి విసిరితే దానిని యధా విధిగా ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు పై ఎదురుదాడి చేస్తూ దురుద్దేశాలు ఆపాదించింది జగన్ మూటా. మీడియాలో యధావిది , గా రోత రాతలు రాశారు. ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్నాటక సూత్రదారులు ఎంతకైనా తెగించారు.అయిదేళ్లుగా ప్రతిపక్ష నాయ కులను ఏ తప్పు చెయ్యక పోయినా వెంటాడి వేధించి అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి వేధించిన జగన్ రెడ్డి ఇప్పుడు తనపై రాళ్ళు వేసిన నిందితులను పట్టుకొని ఎందుకు శిక్షించలేదు? పోలీసులు మీచేతిలో ఉంచుకొని జగన్ పై రాళ్ళదాడి జరిగితే నేరస్తులను పట్టు కోని శిక్షించాల్సిన స్థానంలో వుండి చంద్రబాబు దాడి చేయించారు అనడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం.అంత మంది పోలీస్ ల భద్రత మధ్య వుండి మిమ్మల్ని మీరు కాపాడుకోలేని వారు ప్రజలను ఏం కాపాడుతారు? జగన్ ప్రభుత్వం అబద్దాలతో ఎదురు దాడి చేస్తున్నది.తమ అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడంతో చంద్రబాబుపై అసత్యాలతో,అభూత కల్పనలతో విషం కక్కుతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్ల ప్రజాధనం దోపిడీ చేసి కూడా నయా పైసా ఎరుగనని నానా యాగీ చేసిన చరిత్ర మీది. జైలు నుండి బెయిల్ పై బయటికి వచ్చికూడా హైదరాబాద్ వీధుల్లో ధర్మ విజేతలుగా ఊరేగిన ఘనులు మీరు.

అయితే జగన్ మూటా ఈ ప్రశ్నలకు సమాదానం చెప్పాలి. ఇంటె లిజెన్స్ సెక్యూరిటీ వింగ్,సీయం సెక్యూరిటీ గ్రూపు,క్లోజ్ ప్రాక్సీ మిటీ గ్రూప్,ఎస్కార్ట్ ,ఇన్నర్ కార్డన్ ,అవుటర్ కార్డన్,పెరిఫెరీ ఇలా వందల మందితో ముఖ్యమంత్రికి భద్రత వుంటుంది.వీళ్ళు కాకుండా స్థానిక పోలీసులు కల్పించే భద్రత అదనంగా వుంటుంది.అయినా ముఖ్య మం త్రి పై రాయి విసరడం ఎలా సాధ్యం అయిందో? సమాదానం చెప్పాలి.జగన్ రోడ్‌షోకు చేసిన భద్రతా ఏర్పాట్లపైనా, ఇంటెలిజెన్స్ వ్యవహారాలపై కూడా పలు అనుమానాలున్నాయి. జరగ బోతున్న ఎన్నికల్లో జగన్ కి పరాజయం తప్పదని జాతీయ సంస్థల సర్వేలతో పాటు జగన్ సొంత సర్వేలలో కూడా వెల్లడి కావడంతో గులక రాయి ఘటన ద్వారా రాజకీయ పంట పండించి రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ ముఠా తీవ్రంగా కష్ట పడింది. ఎన్నికల్లో ఓటమి భయం వెంటాడుతుండటంతో సానుభూతి కోసం వేసిన ఎత్తుగడగా ప్రజలకు అర్థమైపోయింది. గతంలో వివేకా హత్య, కోడికత్తి దాడి ఘటనలను చంద్రబాబుపై నెట్టి గత ఎన్నికల్లో అధికారం పొందినట్లే. ఇప్పుడు గులక రాయి రాజకీయం చేసి అధికారం నిలబెట్టుకోవడా నికి వైసిపి ఆడుతున్న రాయి దాడి డ్రామాగా ప్రజలు గుర్తించారు. అట్లాగే ఆ రోజు రాత్రి దాడి ఘటన జరిగీ, జరగకముందే ఈ విషయం వలంటీర్లకు, వైసీపీ కార్యకర్తలకు,నాయకులను ఎలా తెలిసిందని,వారంతా క్షణాల్లో రోడ్లపైకి ఎలా వచ్చారని, చంద్ర బాబుకు వ్యతిరేకంగా తయారు చేయించి పట్టుకున్న ప్లకార్డులు నిమి షాల్లో ఎలా సిద్ధమయ్యాయని, అక్కడ జరిగిందో తెలియకముందే మంత్రుల నుంచి నాయకుల వరకూ జగన్ హత్యకు కుట్ర అని ఎలా అంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నారు వంద లమంది పోలీసు యంత్రాంగం ఆయన చేతిలోనే ఉందని. ప్రత్యేక జీవో తెచ్చి అసెంబ్లీలో ఆమోదించుకొని అసాధారణ భారీ భద్రత కలిగి వున్న జగన్ రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుపై ఆరోపణలు చెయ్యడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీఎం బస్సుయాత్రకు పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రజల దృష్టి మళ్లిం చడానికే రాయి రాజకీయం మొదలుపెట్టారని ప్రజలే అంటు న్నారు. ఎందుకంటే నాడు ఎన్నికల సమయంలో కోడికత్తి దాడి డ్రామాను రక్తి కట్టించి చంద్రబాబు పై వైసీపీ చేసిన దుష్ప్రచారం వెనుక రాజకీయ కుట్ర లేదని ఎన్ఐఏ తేల్చింది.వివేకా హత్య విషయం లోనూ అయిదేళ్లుగా ఆడుతున్న జగన్నాటకం వంటి పరిణామాలను ప్రజలు గుర్తించారు.ఒక పక్క బలమైన దెబ్బ తగిలందంటూనే తెల్లవారినుంచే జగన్ బస్సు యాత్రను కొనసాగించడం ఏమిటి అంటున్నారు ప్రజలు.గత ఎన్నికల ముందు కోడికత్తి దాడి డ్రామా ఆదారని, ఇప్పుడు గులకరాయి దాడి డ్రామా ఆడి ప్రజల సానుభూతి పొందాలని నానా పాట్లు పడుతున్నారు . గత ఐదేళ్లలో చంద్రబాబుపై ఎన్నో సార్లు దాడులు జరిగితే వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి,వైసిపి నాయకులు ఒక్క సారికూడా ఖండించలేదు ?అమరావతి పర్యటనలో చంద్రబాబు బస్సుపై వైసీపీ నేతలు రాళ్లు విసిరితే నాటి డీజీపీ దానిని భావ ప్రకటన స్వేచ్ఛగా వర్ణించారు.ఆ రోజు జగన్ కనీసం నోరు విప్పలేదు.నందిగామలో చంద్రబాబు పై రాయి విసిరితే అడ్డుపడిన సి ఎస్ ఓ మధుకి తల పై బలమైన గాయం అయింది. ఎర్రగొండ పాలెంలో చంద్రబాబు పై వైసిపి ముక్కలు రాళ్లు విసిరితే సెక్యూరిటీ వారు బుల్లెట్ ప్రూఫ్ షీట్స్ అడ్డు పెట్టి రక్షించారు. అన్నమయ్య జిల్లా అంగళ్లులో చంద్రబాబు వాహనంపై దాడులు జరిగాయి. అయినా ముఖ్యమంత్రి నోరు తెరవలేదు. పట్టించుకోలేదు.అయిదేళ్లుగా వైసిపి నాయకులు తెలుదేశం కార్యకర్తలను, ప్రజలను,డాక్టర్ ను క్రూరాతి కరంగా దాడులు చేసి చంపేస్తే,శవాలను డోర్ డెలివరీ చేస్తే, పెట్రో లు పోసి తగల పెడితే,కనిగడ్లు కూడా పీకేసిన వారు, ప్రజలను ట్రాక్టర్లతో తొక్కించి చంపిన వారు ముఖ్యమంత్రికి చిన్న గులక రాయి తగిలి గీసుకు పోతే హత్యప్రయత్నం అని ఇంత రాద్ధాంతం చేస్తున్నారే, ముఖ్యమంత్రి,వైసిపి నాయకులవే ప్రాణాలా? చంద్ర బాబు, ప్రజలవి ప్రాణాలుకాదా?అయిదేళ్లుగా రాష్ట్రంలో జరిగిన దాడులు పై,హత్యలపై ఏమి సమాధానం చెబుతారు ? ప్రతి అంశాన్ని చంద్రబాబు పై నెట్టకుండా జగన్ కు రాజకీయ బతుకు లేదు.అవినీతి,అరాచకం,హింస,శవరాజకీయాలు,కుట్రలు, కుతంత్రా లు తప్ప ఎటువంటి ప్రజా సిద్ధాంతం లేకుండా అబద్దాలతో పార్టీని స్థాపించి జగన్ రెడ్డి శవ రాజకీయాలతో రాజ్యం ఏలుతున్నారు. కావునా జగన్ రాజకీయ కుట్రలను,సానుభూతి డ్రామాలను తిప్పి కొట్టాల్సిన అవసరం వుంది.

దేశంలో పెరుగుతున్న పెండింగ్ కేసులు

ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం, ఇక్కడ ఉ న్న సంస్కృతి సంప్రదాయాలు భిన్నత్వం లో ఏకత్వం లాగ ఉంటుంది, మన దేశంలో ఉన్న స్వేచ్ఛ ప్రపంచం లో ఎక్కడ ఉండదు, ఇక్కడ ఎన్నో చట్టాలు, రూల్స్ ఉన్న కూడా వాటిని ఎవరు సరిగ్గా పాటించే పద్ధతిలో ఉండరు, ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం జరుగుతుంది, ఎందుకంటే ఇక్కడ చట్టాలు ఉల్లంఘించిన వాళ్లకు శిక్షలు వేయడం లో జాప్యం కావడమే దీనికి ప్రధాన కారణం గా చెప్పవచ్చు, ఒక వ్యక్తీ నేరం చేసిన వెంటనే శిక్ష వేసే పద్ధతి ఉంటే బాధితుడికి సత్వర న్యాయం వేంటనే పొందితే అంతకన్నా ఇంకేముంటుంది, ప్రస్తుతం ఉన్న చట్టాలు ఎంతో పెద్ద నేరానికి చిన్న శిక్షలు, అందులో కూడా శిక్ష వేసే సమయం రావటానికి పట్టే కాలం వల్ల పుణ్య కాలం కాస్త పూర్తీ అయిపోతది, సత్వర న్యాయం కష్టం అవుతది, ఉన్న న్యాయ వ్యవస్థ లో మార్పులు చేయాల్సిన అవసరము ఉంది. పెరుగుతున్న పెండింగ్ కేసులు: అవును నిజమే రోజూ రోజుకు పెండింగ్ సంఖ్య పెరుగుతూనే ఉంది, అటు సుప్రీం కోర్టు దగ్గర నుండి క్రింది స్థాయి లో ఉన్న కోర్టు ల వరకూ దేశం లో దాదాపు 5 కోట్ల పైనే కేసులు పెండింగ్ ఉన్నాయి, అటు రాష్ట్ర హై కోర్టు లలో సైతం అరవై లక్షలకు పైగానే పేరుకు పోయాయి, ఇలా పేరుకుపవటం వల్ల బాధితులకు న్యాయం దక్కక న్యాయ వ్యవస్థ పైనే ఒక నమ్మకం పోయే విధంగా పరిణామాలు వస్థున్నాయి అని

చెప్పుకోవచ్చు, కోర్టు అనే సరికి న్యాయం రావటానికి ఏళ్లు ఏళ్లుగా కోర్టు చుట్టూ తిరగాలి అని ప్రజలు నానుడి ఉంది చెప్పాలి, మరి అటు కేంద్ర ప్రభుత్వము ఇటు ప్రభుత్వాలు అదే విధంగా న్యాయ వ్యవస్థ కూడా అలోచన చెయ్యాలి, న్యాయ వ్యవస్థ లో ఉన్న న్యాయమూర్తులు, మరియు న్యాయ వాదులు కొరత వల్ల, కోర్టు లు పెంచే విధంగా చేస్తే కొంత ఒత్తిడి తగ్గించవచ్చు అని చెప్పుకోవచ్చు.

గ్రామం స్థాయిలో న్యాయాలయాలు పెట్టాలి:
ముఖ్యంగా దేశానికి వెన్నుముక గ్రామాలు నేటికీ అభివృద్ధికి దూరంగానే ఉ న్నాయి, సమస్యలను క్రింది స్థాయి నుండి చూసి ప్రతి గ్రామ స్థాయిలో గ్రామ న్యాయాలయాలు పెట్టీ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారము చేసే విధంగా చేయాలి, మనకు 2008 ప్రాంతంలో లో గ్రామ న్యాయాలయాల చట్టం కూడా అప్పుడు ప్రభుత్వం తేవడం జరిగింది, అయిన కూడా చట్టం ప్రకారం చేసిన కూడా బాగుంటుంది అని, గ్రామ స్థాయిలో మండల పరిధిలో ట్రిబ్యునల్ మరియు ఆ పై స్థాయి లో మున్సిఫ్ కోర్టులు జిల్లా కోర్ట్ లు ఉంటాయి అందువల్ల ఎక్కడి సమస్యలు అక్కడే అనే విధంగా న్యాయ వ్యవస్థ ను బలోపేతం చేస్తే కొంత మేర పెండింగ్ కేసులు తగ్గించే అవకాశం ఉంటుంది అని నొక్కి వక్కాణించి చెప్పవచ్చు, కాబట్టి అటు రాష్ట్ర ప్రభుత్వం అయిన కేంద్ర ప్రభుత్వము అయిన చొరవ తీసుకొని గ్రామం స్థాయిలో గ్రామ న్యాయలయాలు పెట్టే విధంగా చూడాలి. తీర్పుల వేగం పెంచాలి: ప్రస్తుతం ఉన్న న్యాయ వ్యవస్థ లో ఉన్న

పోజ్‌తో సోనాటా స్ప్రింగ్ & సమ్మర్ 2024 కలెక్షన్

కాలాతీతమైన గడియారాల తయారీతో సమకాలీన ఫ్యాషన్‌ని మిళితం చేయడం ద్వారా పేరుగాంచిన సోనాటా సబ్-బ్రాండ్ పోజ్ బై సోనాటా, 2024 స్ప్రింగ్ సమ్మర్ కోసం తమ తాజా కలెక్షన్‌ను విడుదల చేసింది. ఈ సీజన్‌లో, పోజ్ బై సోనాటా ఆకర్షణీయమైన రంగులు మరియు స్టైల్స్ ను విడుదల చేసింది. వసంతకాలం యొక్క శక్తివంత మైన రంగులు మరియు వేసవి సూర్యాస్తమయాల యొక్క బంగారు కాంతి నుండి ప్రేరణ పొంది వీటిని తీర్చిదిద్దింది. సమకాలీన రంగులు, ప్లేటింగ్ మరియు రూపాల సమ్మేళనాన్ని ఈ కలెక్షన్ కలిగి ఉంది, ఈ కలెక్షన్ సీరియస్ బ్లాక్స్ , చాక్లెట్ బ్రౌన్స్, మిలీనియల్ పింక్‌లు మరియు బోల్డ్ మెటాలిక్ లతో సహా తాజా ఫ్యాషన్ ట్రెండ్‌లను కలిగి ఉంది.తమ ప్రత్యేక శైలి కథనాలను తెలిపే వివిధ రకాల గడియారాలను అందిస్తోంది. కలెక్షన్ లోని ప్రతి భాగం నాణ్యత మరియు పనితనం పట్ల పోజ్ నిబ ద్ధతను ప్రతిబింబించడమే కాకుండా ఆధునిక వినియోగదారులు తమ సోషల్ సర్కిల్స్‌లో ప్రత్యేకం గా నిలబడాలనే కోరికలతో ప్రతిధ్వనిస్తుంది. సోనాటా బ్రాండ్ హెడ్ ప్రతీక్ గుప్తా మాట్లాడుతూ "నాణ్యత, లభ్యత మరియు ట్రెండ్‌సెట్టింగ్ డిజైన్ లపై దృష్టి సారించి, మేము కేవలం ఉపకరణాలుగా మాత్రమే కాకుండా మా కస్టమర్‌ల రోజువారీ జీవితంలో వ్యక్తిగత శైలికి సంబంధించిన ముఖ్య మైన భాగాలైన టైమ్‌పీస్‌లను నిలిపే ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. అదే దృష్టిలో ఉంచుకుని, మా స్ప్రింగ్ -సమ్మర్ 2024 కలెక్షన్ మా కస్టమర్ల డైనమిక్ లైఫ్‌స్టైల్‌ను సంపూర్ణం చేయడానికి రూపొందించబడింది" అని చెప్పారు

'ఎస్ఎస్ఐ మంత్ర' తో
వెయ్యి శస్త్రచికిత్సల మైలురాయి

హైదరాబాద్ : భారతదేశపు మొట్టమొదటి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ డెవలపర్ అయిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో 'ఎస్ఎస్ఐ మంత్ర' తో వెయ్యి శస్త్రచికిత్సల మైలురాయిని సాధించామని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సీఈవో (రోబో డాక్టర్) డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ తెలిపారు. రోబోటిక్ సర్జరీలు సరసమైన ధరతోల అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో ఉన్నామ న్నారు. మొదటిసారి ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ జులై 2022లో రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, రోహిణి, న్యూఢిల్లీలో వాణిజ్యపరంగా ఇన్‌స్టాల్ చేయబడిందన్నారు. రెండేళ్లలోనే ఎస్-ఎస్ఐ మంత్ర దేశవ్యాప్తంగా ముప్పై పైగా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశారన్నారు. దుబాయ్, యూఎస్ఏలోని బాల్టిమోర్‌లోని ప్రపంచ ప్రసిద్ధ జాన్స్ హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయంలో బోధన, శిక్షణ కోసం కూడా వినియోగిస్తున్నారని తెలిపారు. మా బృందం అంకితభావం, నిబద్ధతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశ, విదేశాల సర్జన్ల మద్దతు ఎంతో బలాన్ని ఇస్తుందన్నారు. ఈ వెయ్యి శస్త్రచికిత్సల మైలురాయి సమిష్టి విజయంగా అభివర్ణించారు. గోల్డ్ స్టాండర్డ్ హెల్త్‌కేర్‌ను భారతదేశంలోని రోగులకు సరసమైన ధరలలో అందుబాటులో ఉండే హక్కుగా మార్చాలన్న మా విజన్ ను పంచుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మైలురాయి చాలా ముఖ్యమైనదన్నారు. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్న విషయాన్ని ఇది గుర్తు చేస్తుందన్నారు.

రేపే దుబాయ్ ఫుడ్ ఫెస్టివల్

ఫుడ్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 11వ దుబాయ్ ఫుడ్ ఫెస్టివల్ ఈ వారం లోనే ప్రారంభం కానుంది. ఏప్రిల్ 19 శుక్రవారం నుండి మే 12 ఆదివారం వరకు జరుగనున్న డిఎఫ్ఎఫ్ 2024 దుబాయ్ నగరవ్యాప్తంగా వినూత్నమైన కలినరీ అనుభవాలు, ప్రత్యేక మెనులు, ఈవెంట్‌లతో ఆకట్టుకోనుంది. ఈ ఫెస్టివల్ జరిగే 23 రోజులలో, 200ంకు దేశాల నుండి తీసుకోబడిన రుచికరమైన వంటకాలను అందుబాటులో ఉంచనున్నారు. ఫైన్ డైనింగ్ నుండి హిడెన్ జెమ్‌ల వరకు, ఎమిరాటీ కాన్సెప్ట్‌ల నుండి అంతర్జాతీయ మిచ్లిన్ -స్టార్ చేయబడిన రెస్టారెంట్‌ల వరకు డిఎఫ్ఎఫ్ 2024లో ప్రతిఒక్కరికీ ఏదో ఒకటి అందుబాటు లో ఉంది. దుబాయ్ యొక్క ఫెస్టివల్స్ అండ్ రిటైల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిర్వహించ బడుతున్న ఈ సంవత్సరం డిఎఫ్ఎఫ్‌లో దుబాయ్ రెస్టారెంట్ వీక్, ఫుడీ అనుభవాలు, ఇ%డ%బీచ్ క్యాంటీన్ మరియు 10 దిర్హామ్ డిష్‌లతో పాటు సరికొత్త చెఫ్ మెనూ మరియు గాల్ఫ్ %మిల్లా క్యులినరీ ఇన్నోవేటర్స్ ఈవెంట్ భాగంగా ఉంటాయి.దుబాయ్ ఫెస్టివల్స్ అండ్ రిటైల్ ఎస్టాబ్లిష్‌మెంట్ సీఈఓ అహ్మద్ అల్ ఖాజా మాట్లాడుతూ "దుబాయ్ ఫుడ్ ఫెస్టివల్ యొక్క 11వ ఎడిషన్ అత్యుత్తమ ఆఫర్లను సరసమైన ధరలలో ప్రదర్శిస్తుంది, అదే సమయంలో నగరం యొక్క అత్యుత్తమ పాకశాస్త్ర ప్రతిభను గుర్తిస్తుంది. మేము గ్లోబల్ గాస్ట్రోనమిక్ డెస్టినేషన్‌గా దుబాయ్ ను నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాము" అని అన్నారు.

యుపిఎస్‌సి ప్రిపరేషన్‌పై విజన్ ఐఏఎస్ సెమినార్

హైదరాబాద్ : ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ ఇండియన్ పోలీస్ సర్వీస్ సహా భారత ప్రభుత్వ ఉన్నత సివిల్ సర్వీసెస్‌ల రిక్రూట్‌మెంట్ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా దేశంలో నిర్వహించబడే దేశవ్యాప్త పోటీ పరీక్ష, సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ , ఇది మూడు దశల్లో నిర్వహించబడుతుంది. రెండు ఆబ్జెక్టివ్-టైప్ పేపర్‌లతో కూడిన ప్రాథమిక పరీక్ష (జనరల్ స్టడీస్ పేపర్ మరియు జనరల్ స్టడీస్ పేపర్ , దీనిని సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ అని కూడా పిలుస్తారు), పధాన పరీక్ష సంప్రదాయ తరహా తొమ్మిది పేపర్లను కలిగి ఉంటుంది, ఇందులో రెండు పేపర్లు అర్హత పొందుతాయి మరియు ఏడు మార్కులను మాత్రమే లెక్కించబడతా యి, తర్వాత వ్యక్తిత్వ పరీక్ష (ఇంటర్వ్యూ). పూర్తి ప్రక్రియ సమయంలో ఒక విజయవంతమైన అభ్యర్థి 32 గంటలు పరీక్ష కోసం కూర్చుంటారు.ఈ సందర్భంగా శ్రీ కృష్ణ సింగ్ (బ్రాంచ్ హెడ్ - సౌత్ రీజియన్) మాట్లాడుతూ ఆల్ ఇండియా ర్యాంక్ 780 మరియు 899 సాధించిన మా విద్యార్థుల ద్వారా యుపిఎస్‌సి ప్రిపరేషన్, వ్యూహంపై సెమినార్ నిర్వహించాము " అని అన్నారు ఆల్ ఇండియా ర్యాంక్-780 సాధించిన ములగాని ఉదయ కృష్ణ రెడ్డి మరియు ఆల్ ఇండియా ర్యాంక్-899 ను సాధించిన కేసరపు మీనా ఇద్దరూ విజియోనియాస్ హైదరాబాద్ సెంటర్ విద్యార్థులు.

పీఎఫ్‌లో కీలక మార్పు

ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతాలో జమ అవుతున్న మొత్తం పదవీ విరమణ కోసం ఉద్దేశించినదే అయినా.. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో చందాదారులు పాక్షికంగా లేదా పూర్తిగా విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. విద్య, వైద్యం, వివాహం, ఇంటి నిర్మాణం ఇలా పలు సందర్భాల్లో ఈ ఫండ్ నుంచి కొంత మొత్తంలో నగదును ఉపసంహరించుకోవచ్చు. అయితే దీనికి కొన్ని పరిమితులు ఉంటాయి. తాజాగా ఇందులో ఈపీఎఫ్‌వో కీలక మార్పు చేసింది. వైద్య ఖర్చుల కోసం చేసుకునే ఆటో క్లెయిమ్ పరిమితిని ఈపీఎఫ్ఓ రెట్టింపు చేసింది.

ఈ విషయాన్ని ఈపీఎఫ్ఓ ఓ సర్క్యులర్‌లో వెల్లడించింది. "పేరా 68జె కింద ఆటో క్లెయిమ్ సెటిల్‌మెంట్ పరిమితిని రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు పెంచుతున్నాం" అని వెల్లడించింది. చందాదారులు తమ వ్యక్తిగత లేదా కుటుంబసభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం ఈ పేరా కింద ఈపీఎఫ్ డబ్బులను విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది.

ఓలా ఈవీలపై బంపర్ ఆఫర్.. రూ. 69 వేలకే ఎస్1 స్కూటీ

స్కూటీ లవర్స్‌కు ఓలా కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తన కంపెనీ నుండి ఎంట్రీ లెవల్ ఇచ్చే స్కూటీపైనే భారీ డిస్కౌంట్ ప్రకటించింది. ఎస్1 ఎక్స్ సిరీస్ కు చెందిన ఈవీలను రూ. 69,999లకే మార్కెట్లోకి అమ్మకానికి తీసుకువస్తున ట్లు ప్రకటించింది. ఈ మేరకు ఓలా ఎస్1 ఎక్స్ కొత్త ధరలను ఓలా వెబ్ సైట్లో అందుబాటులో ఉంచింది. ఎలక్ట్రిక్ స్కూటర్లను కొనుగోలు చేసేవారికి అతి తక్కువ ధరకే ఈ స్కూటర్లు అందుబాటులో ఉండనున్నాయి. ఎస్1ఎక్స్ ఈవీఎం ఫీచర్ల విషయానికొస్తే ఫిజికల్ కీతో తయారుచేయబడింది. ఇది వచ్చే వారం నుంచి డెలివరీలు ప్రారంభిస్తా మని కంపెనీ పేర్కొంది. ఇది 3 బ్యాటరీ వేరియంట్లలో లభిస్తుంది. 8 ఏళ్ల పాటు 80 కిలోమీటర్లు మేర బ్యాటరీ వారంటీతో వస్తుంది. ఇందులో

మూడు రకాల ఫీచర్లు ఉన్నాయి. 2 కేడబ్ల్యూహెచ్ స్కూటర్ ఐడీసీ రేంజ్ 95 కిలోమీటర్లు, 3 కేడబ్ల్యూహెచ్ స్కూటర్ 143 కిలోమీటర్లు, 4 కేడబ్ల్యూహెచ్ స్కూటర్ 190 కిలోమీటర్ల రేంజ్ తో ఈవీలు ఉండనున్నాయని కంపెనీ వెల్లడించింది. కేవలం 3.3 సెకన్లలోనే 0 నుంచి 40 కిలోమీటర్లు వేగాన్ని అందుకుంటుందని కంపెనీ స్పష్టం చేసింది. ఇందులో 2 కిలో వాట్ బ్యాటరీ వేరియంట్ స్పీడ్ 85 కిలోమీటర్లు ఉంది. ఈ స్కూటర్లలో 6 కేడబ్ల్యూ మోటార్ ఉంటుందని తెలిపింది. అయితే ఇందులో క్రూయిజ్ కంట్రోల్, ఓలా ఎలక్ట్రిక్ యాప్, రివర్స్ మోడ్ వంటి లేటెస్ట్ ఫీచర్లు కూడా ఉన్నాయి. ఓలా ఈవీఎంలు ప్రస్తుతం 7 కలర్స్ లలో అందుబాటులో ఉన్నాయి.

ఈవీఎం ధరలు..

2 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ. 69,999

3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ వేరియంట్ ధర రూ. 84,999

4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ వేరియంట్ ధర రూ. 99,999

బ్యాటరీ ఎలక్ట్రిక్ రంగంలోకి డైమ్లర్

డైమ్లెర్ ట్రక్ ఎజి ("డైమ్లర్ ట్రక్") యొక్క సంపూర్ణ-యాజమాన్య అనుబంధ సంస్థ అయిన డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డిఐసివి) ఆల్-ఎలక్ట్రిక్, నెక్స్ట్-జనరేషన్ 'ఇ-క్యాంటర్' తో భారతీ-య బ్యాటరీ ఎలక్ట్రిక్ మార్కెట్లోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. భారతదేశంలో ఆల్-ఎలక్ట్రిక్ ఇ-క్యాంటర్ యొక్క ప్రవేశం దీర్ఘకాలంలో డిఐసివి యొక్క పోర్ట్‌ఫోలియోను డీకార్బనైజ్ చేయడానికి మొదటి అడుగుగా నిలుస్తుంది. భారతదేశం యొక్క లైట్-డ్యూటీ ట్రక్ విభాగంలోకి డిఐసివి యొక్క ప్రవేశాన్ని సూచించే ఆల్-ఎలక్ట్రిక్ 'ఇ-క్యాంటర్', రాబోయే 6 నుండి 12 నెలల్లో మార్కెట్‌లో ప్రారంభించబడుతుంది. డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ శ్రీ సత్యకాం ఆర్య మాట్లాడుతూ, "దీర్ఘకాలికంగా సిఓ2-న్యూట్రల్ ప్రొపల్షన్ టెక్నాలజీలను కలిగి ఉండే మా భవిష్యత్ ఉత్పత్తుల కోసం దృఢమైన సంసిద్ధతను సాధించేందుకు మా ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయి. రాబోయే 6 నుండి 12 నెలల్లో భారతదేశంలో ఆల్-ఎలక్ట్రిక్ 'ఇ-క్యాంటర్' యొక్క ప్రారంభం మా పూర్తి ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియోను డీకార్బనైజ్ చేయడానికి మా దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా మొదటి అడుగు. అని అన్నారు. మా ఈ దీర్ఘకాలిక ప్రణాళిక అనేక సంక్లిష్టమైన బాహ్య కారకాలపై ఆధారపడి ఉంటుంది, వాటిలో కొన్ని, ఛార్జింగ్ మరియు రీఫ్యూయలింగ్ యొక్క మౌలిక

సదుపాయాల లభ్యత, గ్రీన్ ఎనర్జీ లభ్యత, ఖర్చు సమానత్వం మరియు విస్తృత స్థాయి కస్టమర్ ఆమోదం. అందువల్ల, ఇ-క్యాంటర్తో కస్టమర్ అంగీకారంతో పాటు ఉత్పత్తి మరియు సేవా శ్రేష్ఠతను సాధించడమే మా ప్రారంభ లక్ష్యంగా పెట్టుకున్నాము . అని వివరించారు

బ్యాడ్మింటన్ బ్రాండ్ విక్టర్ రాకెట్స్ షోరూమ్ ప్రారంభం

జర్మనీ, ఇండోనేషియా, జపాన్, థాయ్‌లాండ్ మరియు చైనాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాఖలతో, తైవాన్ ఆధారిత బ్యాడ్మింటన్ బ్రాండ్ భారతీయ వినియోగదారులకు దుస్తులు, గ్రిప్స్, కిట్ బ్యాగ్‌లు, రాకెట్లు, షూలు వంటి నాణ్యమైన బ్యాడ్మింటన్ పరికరాలను అందించడానికి భారత మార్కెట్లోకి మళ్లీ ప్రవేశిస్తోంది. షటిల్ కాక్స్, స్ట్రింగ్స్ మరియు ఇతర బ్యాడ్మింటన్ సంబంధిత ఉత్పత్తులు. ఉంటాయి. విక్టర్‌కు ప్రపంచవ్యాప్తంగా 426 షోరూమ్‌లు ఉన్నాయి, ఈరోజు న్యూ ఢిల్లీలో మేము ప్రారంభిస్తున్న షోరూమ్‌ల మాదిరిగానే. అని దాని జనరల్ మేనేజర్ ఆఫ్ ఇండియా బెన్ హ్సియుంగ్ చెప్పారు. "ఇది ఇక్కడ మా మొదటి అధికారిక బ్రాండ్ షోరూమ్, ఇది మన భారతదేశ ప్రణాళికలకు ప్రారంభం మాత్రమే. ఎప్పుడూ కంటే ఇది ఎల్లప్పుడూ ఆలస్యం అవుతుంది." "విక్టర్‌లో, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఒకరితో ఒకరు పోటీపడేందుకు మాత్రమే కాదని మేము నమ్ముతున్నాము. బ్యాడ్మింటన్ కూడా వినియోగదారులకు సరదాగా ఉంటుంది. షోరూమ్‌లో, విక్టర్‌లో ఆటగాళ్లు ప్రదర్శించేందుకు ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్ పరికరాలు మరియు స్పైడర్ మ్యాన్

రాకెట్‌లు మరియు క్రేయాన్ షిన్-చాన్ షూస్ వంటి చాలా సరదా సహకారాలు మా యువ కస్టమర్‌లు ఆనందించడానికి మరియు సేకరించడానికి ఉన్నాయని మీరు కనుగొంటారు" అని బెన్ హ్సియుంగ్ జోడించారు.

ఇక మెటల్ బాడీతో మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటో

హైదరాబాద్ : భారతదేశపు నెం.1ఎ ఎలక్ట్రిక్ 3-వీలర్ కంపెనీ మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ మెటల్ బాడీతో సరికొత్త ఇ-ఆటో, ట్రియో ప్లస్‌ను సగర్వంగా ఆవిష్కరించింది. కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌ను వింటూ, ఎంఎల్ఎంఎంఎల్ దాని అత్యంత ప్రజాదరణ పొందిన ఉత్పత్తి ట్రియోప్లస్ కి మెటల్ బాడీని చేర్చింది. ట్రియోప్లస్ మెటల్ బాడీ యొక్క పోటీ ధర ₹ 3.58 లక్షలు, ఎక్స్-షోరూమ్.కొత్త ట్రియో ప్లస్‌ను కస్టమర్‌లకు మరింత చేరువ చేసేందుకు, మహీంద్రా తన ఫైనాన్స్ భాగస్వాములతో పాటు పలు ఆఫర్‌లను అందించింది. ఉదాహరణకు, రుణ కాలపరిమితి ఇప్పుడు 60 నెలలకు పెంచబడింది మరియు 90% వరకు ఫైనాన్స్ అలాగే తక్కువ డౌన్‌పేమెంట్ పథకాలు కూడా అందించబడుతున్నాయి.

భారతదేశంలో నెం.1 ఎలక్ట్రిక్ 3-వీలర్ తయారీదారు మహీంద్రా ట్రియో ఇప్పటి వరకు 50000 యూనిట్లకు పైగా అమ్ముడవుతూ తన

కస్టమర్ల హృదయాలను కొల్లగొట్టింది. ఈ %ఉతీవశీ% ఆటోలు సమిష్టిగా 1.10 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించడమే కాకుండా, వ్యక్తులకు సూక్ష్మ వ్యవస్థాపక అవకాశాలను అందిస్తూ, వాతావరణంలోకి విడుదల కాకుండా ఆకట్టుకునే 18500 మెట్రిక్ టన్నుల సీఓ2 ఉద్గారాలను కూడా ఆదా చేశాయి.భారతదేశం అంతటా విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా నెట్‌వర్క్‌తో, కస్టమర్‌లకు అసమానమైన ఆఫ్టర్‌సేల్స్ మద్దతు లభిస్తుందని హామీ ఇవ్వబడింది. అంతేకాకుండా, మెటల్ బాడీడ్ ట్రియో ప్లస్‌పై 5 సంవత్సరాల/120000 కిమీ ప్రామాణిక వారంటీ నుండి కస్టమర్‌లు ప్రయోజనం పొందుతారు.

మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ శ్రీమతి సుమన్ మిశ్రా మాట్లాడుతూ, "మహీంద్రాలో, మేము మా కస్టమర్‌లను చురుకుగా వింటాము మరియు వారి సంతృప్తికే మా ప్రాధాన్యత. పరిచయంతో కస్టమర్‌లకు మరిన్ని ఎంపికలను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. మెటల్ బాడీ ట్రియో, ట్రియో మెటల్ బాడీ దాని విశ్వసనీయత, తక్కువ టిసిఓ తో కస్టమర్లను ఆహ్లాదపరుస్తుంది మరియు వారి సూక్ష్మ వ్యవస్థాపకత ప్రయాణాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది.

మన్యం జిల్లా 60 గిరిజన గ్రామాల్లో సిగ్నిఫై వెలుగులు

సుమారు 61 గిరిజన మధ్య తరగతి పల్లెలలో మన్యం జిల్లా పార్వతీపురం ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత మెరుగైన ఎల్ ఈ డి వీధి లైట్లను మెరుగుపరిచేలా సిగ్నిఫై తన కార్యకలాపాలు విస్తరిస్తోంది. ఈ ప్రోజెక్ట్ గ్రాస్ రూట్ ఎన్ జి ఓ భాగస్వామ్యం తో, జన కళ్యాణ సమఖ్య సంస్థ లో భాగంగా ' ప్రతి రోజు సూర్యుడు' అనే సి ఎస్ ఆర్ కార్యక్రమం లో భాగంగా నిలకడైన పల్లె పురోగతిని అభివృద్ధి చేయడానికి మరియు భారత దేశం లో ఉన్న మహిళల సంరక్షణ ని దృష్టి లో పెట్టుకొని అమలు చేస్తోంది, ఈ ప్రోజెక్ట్ స్థానిక సంఘాల భద్రత మరియు రక్షణ ని మెరుగుపరచడానికి ఎక్కువ ఉపయోగపడుతుంది. ఇది వారి ఇబ్బందులను చర్చించుకోవడానికి తరచుగా మీటింగ్ లను నిర్వహించుకోవడానికి అనుమతిస్తుంది. వెలిగే వీధుల వల్ల మనుషులకు క్రూర మృగాల వల్ల వచ్చే ప్రమాధాన్ని తగ్గిస్తాయి మరియు ఇవి ఆర్థిక మరియు జీవ శైలి విధానాలకు ఎక్కువ కాలాన్ని వ్యచ్చించడానికి , పిల్లలు బయట ఎక్కువగా అడుకోవడానికి మరియు మహిళల భద్రత ని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయి.ఈ ప్రేరణ 16,500 గ్రామాలలో మరియు సుమారు 3,900 గృహినులతో పాటు సుమారు 700 అత్యంత నాణ్యత ని అందించే మెరుగైన వీధి లైట్ల తో ప్రవేశపెట్టబడినది.

సిగ్నిఫై సి ఎస్ ఆర్ మార్కెటింగ్ హెడ్, సీ ఈ ఓ నిఖిల్ గుప్తా మాట్లాడుతూమా సి ఎస్ ఆర్ వ్యూహం మరియు కార్యక్రమాలు మా బ్రాండ్ ప్రయోజనాలతో ప్రతిధ్వనిస్తాయి. ఇది ప్రకాశవంతమైన జీవితాలు మరియు మెరుగైన ప్రపంచం కోసం కాంతి యొక్క అసాధారణ సామర్థ్యాన్ని పొందడానికి ఉపయోగపడుతుంది . మేము మా సి ఎస్ ఆర్ కార్యక్రమాలకు మరియు వెనుకబడిన విభిన్న సంఘాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాము. ఈ ప్రాజెక్ట్‌లో జన కళ్యాణ సమాఖ్యతో భాగస్వామ్యం అయినందుకు మేము గర్విస్తున్నాము.

ఇది ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన గ్రామాల జీవితాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది." అని అన్నారు.

జన కళ్యాణ సమాఖ్య సి ఈ వొ నిధిల్ వర్గీస్ మాట్లాడుతూ "సిగ్నిఫైతో కలిసి పని అనేది మా గొప్ప లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది మరియు మేము కలిసి ఈ గిరిజన గ్రామాలలో నివసించే ప్రజల జీవితాలను ప్రభావితం చేసాము. వారికి స్వచ్ఛమైన మరియు సమర్థవంతమైన వీధి దీపాల పరిష్కారాలకు అందించాము. స్థానిక ప్రజల భద్రతను పెంపొందించే దిశగా సిగ్నిఫై చేస్తున్న ప్రయత్నాలను మేము అభినందిస్తున్నాము" అని అన్నారు.

ఏఐ ఫీచర్లతో సామ్ సంగ్ కొత్త టీవీల ఆవిష్కారం

బెంగళూరు భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్ సంగ్ 'అన్‌బాక్స్ డిస్కవర్'లో తన అల్ట్రా-ప్రీమియం నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూఎల్ఈడి 4కె, నియో ఓఎల్ఈడిటీవీలను ప్రారంభించడం ద్వారా ఏఐ టీవీల కొత్త శకాన్ని ప్రకటించింది. బెంగళూరులోని సామ్ సంగ్ ఒపెరా హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. 2024 శ్రేణి నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూఎల్ఈడి 4కె, ఓఎల్ఈడి టీవీలు శక్తివంతమైన, ఏఐ ఆధారిత పరిష్కారాలతో మీ ఇంటి వినోద అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

"సామ్ సంగ్ వినియోగదారుల జీవనశైలిని మెరుగుపరచడానికి ఉత్పత్తి విభాగాల అంతటా ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్ పరివర్తన శక్తిని తీసుకువస్తోంది. అందుకే మా వినియోగదారులకు అసాధారణ వీక్షణ అను భవాలను అందించడానికి మేం ఏఐని గృహ వినోదానికి అనుసంధానించాం. మా 2024 శ్రేణి నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూఎల్ఈడి 4కె, ఓఎల్ఈడి టీవీలు గృహ వినోద అనుభవాన్ని పునర్నిర్వచించాయి. ఏఐ శక్తితో యాక్సెసిబిలిటీ, సుస్థిరత, మెరుగైన భద్రతలో కొత్త ఆవిష్కరణలను అందిస్తాయి" అని సామ్ సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీ పార్క్ అన్నారు.

ఉత్తమ ఎంప్లాయర్‌గా కాగ్నిజెంట్‌కు లింక్డ్‌ఇన్ గుర్తింపు

కొత్త ఢిల్లీ : ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, కన్సల్టింగ్ వ్యాపార ప్రక్రియ సేవలను అందించే ప్రముఖ ప్రపంచ సంస్థ అయిన కాగ్నిజెంట్ ప్రతిష్ఠాత్మక లింక్డ్‌ఇన్ ఉత్తమ కంపెనీలు 2024 జాబితాలో 25 భారీ సంస్థల మధ్య ఛ3వ స్థానాన్ని సంపాదించుకుంది. దేశవ్యాప్తంగా తన ఉద్యోగుల ఉనికితో పాటు అసోసియేట్ అనుభవాన్ని ప్రాధాన్యీకరించడం, నైపుణ్యాలను పెంచడం, కెరీర్ వృద్ధిని అనుకూలపరచడం మరియు లింగ వైవిధ్యాన్ని సమర్థించడం వంటి వాటికి కాగ్నిజెంట్ యొక్క నిబద్ధతను ఈ గుర్తింపు తెలుపుతుంది.ఈ సందర్భంగా కాగ్నిజెంట్ సీఈఓ, రవికుమార్ మాట్లాడుతూ "ఈ ప్రశంస కాగ్నిజెంట్ విజయానికి సహకరించిన మా అసోసియేట్స్ కృషికి అద్దంపడుతుంది," అని అన్నారు. "అసమానమైన ఉద్యోగి అనుభవాన్ని సృష్టించాలనే మా నిబద్ధతకు మేము ధృఢంగా కట్టుబడి ఉన్నాము. ఇక్కడ ప్రతి ఒక్కరి అభిప్రాయానికి విలువ ఇవ్వబడుతుంది, ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారు మరియు భారతదేశవ్యాప్తంగా ఉన్న మా బృందాలకు నైపుణ్యము, అభివృద్ధి మరియు ఆవిష్కరణల కొరకు అవకాశాలు అందించబడతాయి. మేమంతా కలిసి మా కెరీర్స్‌ను ఏర్పరచుకోవడమే కాదు, మా భవిష్యత్తులను కూడా రూపొందించుకుంటామని వివరించారు.

గత సంవత్సరం, 90% కాగ్నిజెంట్ యొక్క ప్రపంచవ్యాప్త శ్రామికశక్తి నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాలలో నిమగ్నం అయ్యారు, 270,000 అసోసియేట్స్ కొత్త నైపుణ్యాలు మరియు ప్రావీణ్యతలను అందుకున్నారు. ఇందులో 88,000 మంది ఏఐ మరియు జనరేటివ్ ఏఐ కోర్సులు పూర్తి చేశారు. అదనంగా, కంపెనీ కెరీర్ వృద్ధి కార్యక్రమాలను అమలు చేసింది మరియు సుమారు 30,000 మంది ఉద్యోగులను వివిధ పదవులలోకి పదోన్నతి ఇచ్చింది.

అమర రాజా ఇన్‌ఫ్రా బంగ్లాదేశ్ ప్రాజెక్టు
ఎగుమతి ఆర్డరు పీఈఎల్ కు

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ (పీఈఎల్) అనుబంధ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ ఫొటోవోల్టెయిక్ ప్రైవేట్ లిమిటెడ్ భారీ ఆర్డరు అందుకుంది. అమర రాజా ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ బంగ్లాదేశ్‌లో చేపట్టిన ఒక ఈపీసీ ప్రాజెక్టుకు సంబంధించి 140 మెగావాట్ల (ఎండబ్ల్యూ) సోలార్ పీవీ మాడ్యూల్స్‌ను సరఫరా చేసేందుకు ఎగుమతి ఆర్డరును దక్కించుకుంది. 2025 ఏప్రిల్ నాటికి సరఫరా పూర్తి కాగలదని అంచనా. పీఈఎల్ దేశీయంగా రెండో అతి పెద్ద సమీకృత సోలార్ సెల్

కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు

కేసీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదనే కేసీఆర్... దోపిడీతో మా ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారా అంటూ మాజీ ముఖ్యమంత్రికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా తాము వద్దంటున్నామన్నారు. కాంగ్రెస్ అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని సంచలన కామెంట్స్ చేశారు.

ముఖ్యమంత్రిని లిల్లీ వుట్ అంటారా.... ప్రజల నుంచి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి... దొంగ పాస్ పోర్ట్‌లు చేయలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్ళాక రైతుల ధాన్యం రూ.2500 కొన్నారన్నారు.

రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండు సార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు.

కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారని.... రేపటి నుంచి తామూ వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

సివిల్స్‌లో తెలుగుతేజాలు

అభినందించిన కేటీఆర్

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో సత్తా చాటిన తెలంగాణ బిడ్డలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇవాళ ఆయన ట్విట్టర్ వేదికగా .. తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించి తెలంగాణ ఖ్యాతిని చాటి చెప్పిన పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కి ప్రత్యేక అభినందనలు. వరుసగా రెండోసారి తెలంగాణ బిడ్డకు జాతీయ స్థాయిలో మూడో ర్యాంక్ రావటం చాలా సంతోషానిస్తోంది. వందలోవు నాలుగు ర్యాంకులు సాధించిన తెలంగాణ బిడ్డలు దోనూరు అనన్య రెడ్డి, నందాల సాయికిరణ్, కేఎన్ చందన జాహ్నవి, మెరుగు కౌశిక్ లకు, వారి తల్లితండ్రులకు శుభాభినందనలు. సివిల్స్ పరీక్షలో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావటమనేది ఎంతో ఆనందాన్నిచ్చే వార్త. ప్రతిష్టాత్మక సివిల్స్ లో కొన్నేళ్లుగా తెలంగాణ నుంచి మన విద్యార్థులు సత్తా చాటుతుండటం గర్వంగా ఉంది. సివిల్స్ సాధించిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులంతా వూర్తి శక్తి సామర్థ్యాలను వినియోగించి దేశ భవిష్యత్ నిర్మాణంలో ప్రధానపాత్ర పోషిస్తారని ఆశిస్తున్నా. అని పోస్ట్ చేశారు. ఇదిలా ఉంటే.. 2023 సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్లో అఖిల భారత మూడో ర్యాంక్ సాధించిన తెలంగాణకు చెందిన డి. అనన్య రెడ్డి , ఇది తన కష్టానికి ఫలితమని అభిప్రాయపడ్డారు. తన మొదటి ప్రయత్నంలోనే విజయాన్ని చవిచూసిన అనన్య, ఆమె ఈ ఘనత సాధించడంలో అదృష్టం, కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల మద్దతు వంటి అంశాలు ఉన్నాయి. మంగళవారం ఫలితాలు వెలువడిన తర్వాత మహబూబ్నగర్ జిల్లాకు చెందిన బాలిక హర్షం వ్యక్తం చేసింది. ఆమె విజయం సాధించిన ప్రత్యేకత ఏమిటంటే, ఆమె స్వయంగా పరీక్షకు సిద్ధమైంది. ఆమె ఆంత్రోపాలజీ ఐచ్ఛికానికి మాత్రమే కోచింగ్ తీసుకుంది. తాను మూడో ర్యాంకు వస్తుందని ఊహించలేదని, లిస్టో చేరతానని అనన్య ఒప్పుకుంది. ఇది ఆమె మొదటి ప్రయత్నం కాబట్టి, ఆమెకు బెంచ్మార్క్ గురించి ఎటువంటి ఆలోచన లేదు కానీ పరీక్ష, ఇంటర్వ్యూలో ఆమె పనితీరుతో సంతృప్తి చెందింది.

కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

● ఈవీఎంలపై అటు ప్రజలకు.. ఇటు విపక్షాలకు నమ్మకం లేదు ● బ్యాలెట్ పేపర్లంటే భయపడుతున్న ప్రధాని మోడీ ● అబ్‌కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి మాత్రమే ● దేశాన్ని భ్రష్టు పట్టించిన ఘనత ప్రధాని మోడీదే ● వయనాడ్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

వయనాడ్ : కేరళలోని వయనాడ్ నుంచి లోక్సభ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరఫున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన భారతదేశ తదుపరి ప్రధాని రాహుల్ గాంధీ అని స్పష్టం చేశారు. గత 10 ఏళ్లు వారణాసి ఎంపీ ప్రధానిగా ఉన్నారని.. రాబోయే 20 ఏళ్లు వయనాడ్ ఎంపీయే దేశానికి ప్రధానిగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీపై విమర్శల వర్షం గుప్పించారు. అవినీతికి ఛాంపియన్ ప్రధాని నరేంద్ర మోదీ అని ఆరోపించారు. ఈవీఎంలపై అటు ప్రజలకు.. ఇటు విపక్షాలకు నమ్మకం పోయిందని.. బ్యాలెట్ పేపర్లంటే ప్రధాని భయపడుతున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికల కోసం బ్యాలెట్ పేపర్లను ఉపయోగిస్తుంటే.. ఇండియాలో మాత్రం ఈవీఎంలు ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. ఇక దక్షిణాది

రాష్ట్రాల్లో ఓటు అడిగే కనీస హక్కు బీజేపీకి గానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గానీ లేదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. దక్షిణాదికి ఏమిచ్చారని ఓటు వేయాలని ప్రశ్నించారు.

అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి బాగానే ఉన్నప్పటికీ.. అన్ని సీట్లు రాబోవని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పది సంవత్సరాలలో ప్రధాని మోదీ దేశాన్ని భ్రష్టు పట్టించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. సౌత్ ఇండియా అనేది ఇండియాలో అంతర్భాగమేనని.. ఇన్ని రోజులు గుర్తురాని సౌత్ ఇండియా మోదీకి ఇప్పుడెందుకు గుర్తొచ్చిందని ప్రశ్నించారు. గుజరాత్కు కేటాయించిన బుల్లెట్ రైలును దక్షిణాదికి కూడా ఇస్తామని ఇప్పుడే ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారని నిలదీశారు. దేశంలోని కీలక పదవులైన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, హోం, డిఫెన్స్ మినిస్ట్రీలను దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అసలు దక్షిణాది రాష్ట్రాలు బీజేపీని ఎప్పుడో నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

వయనాడ్లో పోటీలో ఉన్న ఎల్డీఎఫ్ అభ్యర్థికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎందుకు మద్దతు ఇవ్వట్లేదని నిలదీశారు. బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ను అండగా నిలిచారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

బీజేపీ నయా ప్లాన్

అభ్యర్థుల నామినేషన్ల రోజు తరలిరానున్న నేషనల్ లీడర్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు (2024) జరుగనున్నాయి. ఇక నేటి (గురువారం) నుంచి నామినేషన్ల ఘట్టం కూడా మొదలుకానుంది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటు తెలంగాణ బీజేపీ మాత్రం నామినేషన్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి సరికొత్త రీతిలో నామినేషన్లను వేయించాలని బీజేపీ నిర్ణయించింది. నామినేషన్ కార్యక్రమాలను గ్రాండ్‌గా నిర్వహించేలా ప్రణాళికను రూపొందించింది బీజేపీ కార్యాలయం. అభ్యర్థుల నామినేషన్‌లకు గెస్ట్‌లుగా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలు వచ్చేలా ప్లాన్ చేసింది. అనుకున్నదే తడువుగా జాతీయ నేతలకు స్టేట్ బీజేపీ ఆహ్వానాలు పంపింది కూడా. ఇక.. బీజేపీ అభ్యర్థుల నామిషన్ కోసం గుజరాత్ ముఖ్యమంత్రి, ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ రోజు ఒక్కో నేషనల్ లీడర్ ఉండేలా తెలంగాణ బీజేపీ షెడ్యూల్ ఫిక్స్ చేసింది. 1) మెదక్ - రఘునందన్ రావు, 18న నామినేషన్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ హాజరు, 2) మల్కాజ్ గిరి - ఈటల రాజేందర్, 18 న నామినేషన్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ హాజరు 3) మహబూబ్ నగర్ - డీకే అరుణ,18 న నామినేషన్ 4) సికింద్రబాద్ - కిషన్ రెడ్డి,19 న నామినేషన్ వీరికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు 5) ఖమ్మం - తాండ్ర వినోద్ రావు, 19 న నామినేషన్ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు 6) జహీరాబాద్ - బీబీ పాటిల్, 22న నామినేషన్ మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హాజరు 7) చేవెళ్ళ - కొండా విశ్వేశ్వర్ రెడ్డి, 22 నామినేషన్ కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ హాజరు 8) నల్గొండ - సైది రెడ్డి, 22 న నామినేషన్ కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ హాజరు 9) మహబూబాబాద్ - సీతారం నాయక్, 22న నామినేషన్ కేంద్ర మంత్రి కిరణ్ రిజుజి హాజరు 10) భువన గిరి - బూర నర్సయ్య గౌడ్, 23 న నామినేషన్ 11) పెద్దపల్లి - గోమాస శ్రీనివాస్ 24 న నామినేషన్ వీరికి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు 12) అదిలాబాద్ - నగేశ్ 24న నామినేషన్ ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్ హాజరు 13) హైదరబాద్ - మాధవి లత 24న నామినేషన్ కేంద్ర సమాచార శాఖ మంత్రి అరుణ్ ఠాకూర్ హాజరు 14) వరంగల్ - అరూరి రమేష్, 24న నామినేషన్ కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు 15) కరీంనగర్ - బండి సంజయ్, 25 న నామినేషన్ గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కిషన్ రెడ్డి హాజరు 16) నిజామాబాద్ - అరవింద్, 25న నామినేషన్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు 17) నాగర్ కర్నూల్ - భరత్, 25న నామినేషన్ గుజరాత్ సీఎం భూపేంద్రా పటేల్, కిషన్ రెడ్డి హాజరు.

నా కొడుకును చంపుతామంటున్నారు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో ఎన్నో మలుపులు తిరిగింది. గత రెండేళ్లుగా ఈ కేసులో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి చుట్టూనే ఈ కేసు తిరుగుతోంది. ఈ కేసులో అఫ్సాన్‌ను గతంలో నిందితుడిగా చేర్చారు. అయితే ప్రమాద సమయంలో షకీల్ కుమారుడు రాహెల్ డ్రైవ్ చేశారని.. అతడిని తప్పించడానికి ప్రయత్నాలు చేశారనే వాదనలు కూడా వినిపించాయి. ఇప్పుడు తాజాగా షకీల్ కొడుకు పాత్రపై అనుమానంతో మరోసారి దర్యాప్తు చేపట్టారు జూబ్లీహిల్స్ పోలీసులు. ఈ కేసులో షకీల్ కొడుకును నిందితుడిగా చేర్చారు కూడా..అయితే తన కొడుకును అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారంటూ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆరోపిస్తున్నారు. అసలు ఈ కేసులో తన కుమారుడి ప్రమేయమే లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదంపై సీబీఐ లేదా.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కావాలనే వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కుట్ర చేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ ఎమ్మెల్యే.

అతి పెద్ద అవినీతికి నిదర్శనం

మోడీ సర్కార్

● పదేళ్లలో సర్కార్ చేపట్టిన స్కీమ్స్ అన్నీ స్కామ్స్ ● వ్యాపారవేత్తలను బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకే బాండ్స్ ● మళ్లీ బ్లాక్మనీ వస్తుందంటూ ప్రధాని మోడీ బెదిరింపులు ● సముద్రం కింద పూజలు, ఒలంపిక్ క్రీడలు కాదు కావాల్సింది ● ఎరుగుతోన్న నిరుద్యోగం, ధరల పెరుగుదల గురించి నోరుఎత్తండి ● కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ విమర్శలు

తిరువనంతవురం సార్వత్రిక ఎన్నికల వేళ ప్రచారంలో దూసుకుపోతున్నాయి అధికార బీజేపీ-విపక్ష కాంగ్రెస్ పార్టీలు. ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోస్తున్నారు. హిస్టరీ బూజును బీజేపీ పైకి తీస్తుండగా, పదేళ్లలో మోదీ సర్కార్ చేపట్టిన స్కీమ్స్ ని కాంగ్రెస్ బయటపెడుతోంది. అందులో ముఖ్యమైనది ఎలక్టోరల్ బాండ్లు స్కీమ్. కామన్మేన్ నుంచి బిజినెస్మేన్ వరకు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు మోదీ సర్కార్ తీసుకొచ్చిన సీక్రెట్ స్కీమ్ ఎలక్టోరల్ బాండ్స్. ఎన్నికల బాండ్ల వ్యవహారంపై రచ్చ కంటిన్యూ అవుతోంది. ఎన్నికల కోడ్ రాకముందు నుంచి ఈ వ్యవహారంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రతీ సభలో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ. ఇది ముమ్మాటికీ బిగ్గెస్ట్ కరప్షన్గా వర్ణిస్తున్నారు. కొంత మంది వ్యాపారవేత్తలను బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకు తీసుకొచ్చిన పథకంగా వర్ణించారాయన. మంగళవారం కేరళలోని కోజికోడ్, మలప్పురం, వయనాడ్ సభల్లో ఇదే అంశాన్ని ప్రస్తావించారు రాహుల్. ఈ వ్యవహారాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రధాని మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు.

రీసెంట్గా ఇచ్చిన అన్ని ఇంటర్వ్యూల్లోనూ ప్రధాని ఎన్నికల బాండ్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తున్నారు. ఎన్నికల బాండ్లు రద్దు చేస్తే.. దేశంలోని మళ్లీ బ్లాక్మనీ వస్తుందని ప్రధాని మోదీ చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. వీధుల్లో కొంత మంది బెదిరింపులకు పాల్పడతారని, కానీ మోదీ సర్కార్ మాత్రం దీన్ని ఎన్నికల బాండ్లుగా పిలుస్తోందన్నారు. ఈ విషయంలో బీజేపీ సర్కార్ కొత్త పద్ధతుల్లో వ్యాపారవేత్తలను బెదిరిస్తోందని దుయ్యబట్టారు రాహుల్ గాంధీ. ఈ వ్యాపారాన్ని అదానీకి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నిచారు. సముద్రం కింద పూజలు చేయడం, కొన్నిసార్లు భారతదేశానికి ఒలింపిక్స్ టోర్నమెంట్ను తీసుకొస్తానని, మరికొన్నిసార్లు చందమామ పైకి మనిషిని పంపతామని చెబుతారు గానీ, దేశంలో పెరుగుతోన్న నిరుద్యోగం, ధరల పెరుగుదల గురించి ఎందుకు నోరుఎత్తరని ప్రశ్నించారు రాహుల్గాంధీ. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ కలిసి రాజ్యాంగాన్ని మార్చాలని ప్లాన్ చేస్తున్నాయని దుయ్యబట్టారు. కానీ ఇండియా కూటమి మాత్రం రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. అగ్నిపథ్ స్కీమ్ తీసుకొచ్చి ఇండియన్ ఆర్మీని కించపరిచారని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై రియాక్ట్ అయ్యారు కేంద్రమంత్రి, తిరువనంతవురం బీజేపీ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్. అవినీతి గురించి మాట్లాడే వ్యక్తుల్లో రాహుల్ చివరి వ్యక్తి కావచ్చన్నారు. బీఫోర్స్ మాకు తెలుసని, ఆ ఫ్యామిలీకి సంబంధించిన కుంభకోణాల గురించి అంతా తెలుసన్నారు. మరి బాండ్ల వ్యవహారానికి ఎప్పుడు వుల్ఫాప్ పడుతుందో చూడాలి.

దేశంలో ఈసారి 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు

● మే 13న ఏపీ, తెలంగాణల్లో ఎన్నికలు
● ఏప్రిల్ 18న నోటిఫికేషన్
● ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ
● ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలకు రేవు నోటిఫికేషన్ విడుదల కానుంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఈసారి 7 దశల్లో జరగనుండగా... తెలుగు రాష్ట్రాల్లో నాలుగో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీలో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉండగా... తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు రేవు (ఏప్రిల్ 18) నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. నోటిఫికేషన్ వచ్చిన క్షణం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఈ నెల 26న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంటుంది. అనంతరం మే 13న ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు... తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. అన్ని విడతల పోలింగ్ పూర్తయ్యాక జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడతారు. నాలుగో దశలో... ఏపీ, తెలంగాణ రాష్ట్రాలే కాకుండా మరో 7 రాష్ట్రాల్లోనూ, కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లోనూ ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో మొత్తం 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. నాలుగో విడతలో ఏపీ (25), తెలంగాణ (17), మహారాష్ట్ర (11), బీహార్ (5), మధ్యప్రదేశ్ (8), ఉత్తరప్రదేశ్ (13), ఒడిశా (5), పశ్చిమ బెంగాల్ (8), ఝార్ఖండ్ (3), జమ్ము కశ్మీర్ (1) లో ఎన్నికలు చేపడతారు.

అయోధ్య బాలరాముడికి సూర్యతిలకం

● కనువిందు చేసిన అద్భుత దృశ్యం ● శ్రీరామనవమి నాడు ఆదిత్యుడి తిరునామం ● అపూర్వ ఘట్టాన్ని చూసి పులకించిపోయిన భక్తగణం

అయోధ్య: ఉత్తరప్రదేశ్లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన సూర్య తిలకం ( )తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడిలోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి.

అద్దాలు, కటకాలతో: మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైవులు, కుంభాకార, వుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైవులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.

ప్రతి శ్రీరామనవమి రోజున వచ్చేలా..

ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదువుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

దుబాయ్‌లో భారీ వర్షాలు

భారత్-దుబాయ్ మధ్య 28 విమానాల రద్దు

దుబాయ్: పశ్చిమాసియాలో ప్రధాన ఆర్థిక కేంద్రమైన దుబాయ్ భారీ వర్షాలతో స్తంభించిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ఇక్కడి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టులో వరద చేరి విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రన్వేపై మోకాలిలోతు నీరు ఉండటంతో ఇక్కడికి వచ్చే వాటిని దారిమళ్లిస్తున్నారు. వర్షాల కారణంగా భారత్-దుబాయ్ మధ్య 28 విమానాలు రద్దయ్యాయి. మన సివిల్ ఏవియేషన్ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక్కడి నుంచి దుబాయ్ వెళ్లే 15, అక్కడి నుంచి వచ్చే 13 విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. దీనిపై ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సమాచారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయన్నారు. కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ వీలైనంత వేగంగా ఎయిర్పోర్టులో కార్యకలాపాలను వునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు దుబాయ్ విమానాశ్రయ అధికార ప్రతినిధి తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వ్యాప్తంగా మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. ఆ దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద కుంభవృష్టి అని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. బుధవారం కూడా వడగండ్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో స్కూళ్లు, ఆఫీసులకు సెలవులు ప్రకటించారు.

బీజేపీ మేనిఫెస్టోలో ఉద్యోగాల భర్తీ ఏది

● కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు ● భర్తీ చేస్తామని ప్రధానమంత్రి ప్రకటన చేయాలి ● ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి ●ప్రధాని మోడీకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల పైగా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ప్రధానమంత్రి నరేంద్ర మోడికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రికి కృష్ణయ్య లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వంలో 16లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీలుయుంటే భర్తీ చేయడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు కేవలం ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు ఉద్యోగాలతో ప్రభుత్వాన్ని నడువుతున్నారు. ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు ఉద్యోగాలకు భాధ్యత యుండదు. ఈ కాంట్రాక్టు విధానం వలన ప్రభుత్వ యంత్రాంగంలో భాధ్యత యుండదు. అవినీతి పెరుగుతుంది. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అధికారంలోకి రావగానే 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. మీరేందుకు ప్రకటించరు. ఖాళీగా యున్న ఉద్యోగాలు భర్తీ చేయడం భారం కాదు. 72 కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలలో దాదావు 9 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు పార్లమెంటు లో కేంద్ర మంత్రిత్వ శాఖలు నేను అడిగిన ప్రశ్నకు రాత పూర్వకంగా వెల్లడించాయి. కేంద్రం నియంత్రణలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలలో ఇతర సర్వీసుల్లో 6 లక్షలకు పైగా ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలలోని 9 లక్షలకు పైగా ఖాళీలు ఉండగా అందులో రైల్వేలలో అత్యధికంగా 3.57 లక్షలకు పైగా ఉద్యోగాలు

భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణం

● మిథిలా స్టేడియంలో వేద మంత్రోచ్ఛారణలు ● పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎస్ ● వేలాదిగా తరలివచ్చిన భక్తులు
● శ్రీరామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం వీధులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు భద్రాద్రి సీతారాముల కల్యాణం జరిగింది. మిథిలా స్టేడియంలో జరిగిన రామయ్య పెళ్లిని తిలకించడానికి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. మిథిలా ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభం కాగా... శ్రీరామ నామస్మరణతో భద్రాచలం వీధులు మార్మోగుతున్నాయి. కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు ప్రజాప్రతినిధులు వేడుకలో పాల్గొన్నారు. ఇక స్వామి వారి కల్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, కూలర్లు పెట్టించారు. భక్తుల కోసం 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేశారు. సీతారామచంద్ర స్వామివారికి వుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం రేపు (ఏప్రిల్ 18) వైభవంగా నిర్వహించనున్నారు. సామూహిక పారాయణం, హోమాలతో పట్టాభిషేకం కత్రువు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా హాజరు కాలేదు.

రేపే లోక్‌సభ తొలివిడత ఎన్నికలు

● 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి దశ పోలింగ్ ● 102 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహణ ● తమిళనాడులోని మొత్తం 39 నియోజవర్గాల్లో ఒకేదఫా పోలింగ్ ● దశాబ్దాల నాటి కచ్చతీవు దీవి తమిళనాట ప్రచారాస్త్రం ● అన్ని పార్టీల అతిరథ మహారథులంతా సుడిగాలి పర్యటనలు

న్యూఢిల్లీ... లోకసభ ఎన్నికలు తరుముకువస్తున్నాయి. ఈనెల 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది. మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది. తొలిదశలో మొత్తం 102 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తారు. తొలివిడత ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో తమిళనాడు కూడా ఉంది. అలాగే అసోం, అరుణాచల్ ప్రదేశ్ లో రెండేసి స్థానాలకు, చత్తీస్ గఢ్ లో ఒక స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. మధ్యప్రదేశ్ లో ఆరు సెగ్మెంట్లకు మహారాష్ట్రలో ఐదు నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తారు. వీటితో పాటు బీహార్లో నాలుగు నియోజకవర్గాలకు మణిపూర్, మేఘాలయలో రెండు సెగ్మెంట్లకు, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపురలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్నికలు జరుగుతాయి. అంతేకాదు రాజస్థాన్ లో 12 స్థానాలకు, ఉత్తర్రపదేశ్ లో ఎనిమిది సెగ్మెంట్లకు , ఉత్తరాఖండ్ లో ఐదు నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్లో మూడు సెగ్మెంట్లకు పోలింగ్ జరుగుతుంది. వీటితో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో కూడా తొలిదశలో భాగంగా కొన్ని నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఒకటైన తమిళనాడులోని మొత్తం 39 నియోజవర్గాల్లో ఈనెల 19న ఒకేదఫా ఎన్నికలు జరుగుతాయి. దేశవ్యాప్తంగా అన్ని లోక్సభ నియోజకవర్గాలకు ఒకే దశలో పోలింగ్ జరుగుతున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు కావడం విశేషం. తమిళనాడు రాజకీయాలు ఈసారి అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సహజంగా తమిళనాట ఎప్పుడూ ఎన్నికల గోదాలో రెండు శిబిరాలే తలపడతాయి. అయితే ఈసారి లోక్సభ ఎన్నికల్లో మూడు కూటములు బరిలో ఉన్నాయి. ఇందులో మొదటిది డీఎంకే కాంగ్రెస్ కూటమి. డీఎంకే ప్రస్తుతం తమిళనాట అధికారంలో ఉంది. కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ కూటమిలో కూడా డీఎంకే కూడా భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో డీఎంకే సాయంతో తమిళనాడులో కొన్ని సీట్లు అయినా సునాయాసంగా గెలుచుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2019లోక్సభ ఎన్నికల్లో డీఎంకే నాయకత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ 38 సీట్లను గెలుచుకుంది. దీంతో ఈసారి కూడా మెజారిటీ సీట్లు తమవే అంటూ ధీమా వ్యక్తం చేశారు డీఎంకే నేతలు. పళనిస్వామి నాయకత్వంలోని అన్నా డీఎంకేకు కేవలం ఒకే ఒక్క సీటు దక్కింది.కాగా ఈసారి డీఎంకే 21 సీట్లలో పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా కాంగ్రెస్కు తొమ్మిది సీట్లు కేటాయించారు. మిగతా రాజకీయపార్టీలకు ఒక్కో సీటు కేటాయించారు. తాజాగా లోక్సభ ఎన్నికలకు సంబంధించి డీఎంకే మేనిఫోస్టోను కూడా ప్రకటించింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పళనిస్వామి నాయకత్వంలోని అన్నా డీఎంకే కూడా లోక్సభ ఎన్నికల బరిలో ఉంది. కాగా అన్నాడీఎంకేతో తాజాగా సినీ నటుడు విజయ్కాంత్ నాయకత్వంలోని డీఎండీకే జత కట్టింది. డీఎండీకే కు ఐదు సీట్లు ఇవ్వడానికి పళనిస్వామి అంగీకరించారు. అలాగే ఎస్డీపీఐ, వుదియ తమిళగం పార్టీలకు ఒక్కో సీటు కేటాయించారు పళనిస్వామి. ఇదిలా ఉంటే మజ్లిస్ పార్టీతో అన్నా డీఎంకే తాజాగా పొత్తు పెట్టుకుంది. ఈ పొత్తుతో ముస్లిం మైనారిటీలు తమకు అనుకూలంగా ఓటు వేస్తారని అన్నాడీఎంకే భావిస్తోంది. కాగా భారతీయ జనతా పార్టీ 19 స్థానాలకు పోటీ చేస్తోంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న అన్బుమణి పట్టాళి మక్కళ్ మున్నేట్ర కజగం పది సెగ్మెంట్లలో పోటీ చేస్తోంది. అలాగే పొత్తులో ఉన్న చిన్న పార్టీలకు ఒకట్రెండు సీట్ల చొప్పున బీజేపీ కేటాయించింది. తమిళనాడులో నిన్నమొన్నటివరకు భారతీయ జనతా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉండేదికాదు. ఒకసారి డీఎంకేతో మరోసారి అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటూ కాలం గడిపేసింది కమలం పార్టీ.

అయితే తాజాగా తమిళనాట బీజేపీకి ఊపిరులూదిన నాయకుడు అన్నామలై అనే చెప్పాలి. అన్నామలై గతంలో ఐపీఎస్ అధికారి. సమర్థుడైన పోలీసు అధికారిగా పేరు తెచ్చుకున్నాడు. తమిళనాట బీజేపీకి దిక్కుమొక్కులేని రోజుల్లో 2021 జులైలో పార్టీ రాష్ట్ర బాధ్యతలు అన్నామలైకు అప్పగించారు హస్తిన పెద్దలు. అన్నామలై పగ్గాలు చేపట్టిన తరువాత తమిళనాడు బీజేపీలో జోష్ పెరిగిన మాట వాస్తవం. తమిళనాట కొన్ని దశాబ్దాలుగా ఏదో ఒక ద్రవిడ పార్టీకి జూనియర్ పార్టీగా ఉన్న బీజేపీని ఒక స్వతంత్ర రాజకీయపార్టీగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి తీసుకెళ్లిన ఘనత నిస్సందేహంగా అన్నామలైదే. ఎంకే స్టాలిన్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిరోజూ ఏదో ఒక ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి బీజేపీని జనంలోకి తీసుకెళ్లడు అన్నామలై. తమిళనాడులో ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ ప్రచారం హోరెత్తించారు. దశాబ్దాల నాటి కచ్చతీవు దీవిని ప్రచారాస్త్రంగా చేసుకున్నారు. మన భూభాగంలో భాగమైన కచ్చతీవు దీవిని శ్రీలంకకు ఇచ్చేసి తమిళుల ప్రయోజనాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని మండిపడ్డారు. తూత్తుకుడిలో భారీ సభ నిర్వహించి తమిళనాడుకు వరాలు ప్రకటించారు. ఇదిలా ఉంటే తమిళభాషకు ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సాహం ఇస్తామని కమలం పార్టీ తాజా మేనిఫెస్టోలో పేర్కొంది. మొత్తం మీద డీఎంకే కాంగ్రెస్ కూటమిని టార్గెట్ చేసుకుని ప్రచారం చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.

తెలంగాణలో నైరుతి రుతుపవనాల రాకపై
వాతావరణ శాఖ ప్రకటన

● ఈ ఏడాది దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం
● తెలంగాణలో జూన్ 8 నుంచి 11వ తేదీ మధ్యలో నైరుతి రుతుపవనాల ప్రవేశం
● జులైలో భారీ వర్షాలు కురుస్తాయన్న హైదరాబాద్ వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నైరుతి రుతుపవనాల సీజన్ లో ఈసారి దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశంపై హైదరాబాద్ వాతావరణ శాఖ అంచనాలు వెలువరించింది. జూన్ 8 నుంచి 11వ తేదీ మధ్యలో నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశిస్తాయని భావిస్తున్నామని వెల్లడించింది. రుతుపవనాలు వస్తూనే విస్తారంగా వర్షాలు కురుస్తాయని, జులైలో భారీ వర్షాలు పడతాయని వివరించింది. ఆగస్టులో సాధారణ రీతిలో వర్షపాతం నమోదవుతుందని, మళ్లీ సెప్టెంబరులో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఎల్ నినో పరిస్థితులు జూన్ నాటికి వూర్తిగా క్షీణిస్తాయని, జులైలో లా నినా అనుకూల పరిస్థితులు ఊపందుకుంటాయని వివరించింది. గత సీజన్ తో పోల్చితే ఈసారి రాష్ట్రంలో జలాశయాల్లో ఎక్కడా నీటి కొరత ఉండకపోవచ్చని తెలిపింది. రాష్ట్రంలో సాధారణం మించి అధిక వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది.

నేడు బిజెపి అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ లోక్ సభ అభ్యర్థులు 18 ఏప్రిల్ 2024న నామినేషన్లు దాఖలు చేస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్, మెదక్, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులుగా నామినేషన్ వేయనున్నారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కి సంబంధించి బిజెపి అభ్యర్థిగా డి కె అరుణ నామినేషన్ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా ఎం రఘునందన్ రావు నామినేషన్ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా శ్రీ ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో పెట్రోలియం సహజవాయువు మంత్రి శ్రీ హరి దీప్ సింగ్ పూరీ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. రేపు తేదీ 18 ఏప్రిల్ 2024న సాయంత్రం సికింద్రాబాద్, సిక్ విలేజ్ లో జువెల్ () గార్డెన్లో మాజీ సైనికుల తో జరిగే సమావేశంలో రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు.

ఎన్నికల ప్రచారంలో కొట్టుకున్న కాంగ్రెస్ నాయకులు
సీనియర్ నేతకు తీవ్ర గాయాలు

హైదరాబాద్ : జోగులాంబ గద్వాల : గద్వాల కాంగ్రెస్లో వర్గవిబేధాలు భగ్గుమన్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హస్తం పార్టీ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జీలు సరిత, సంపత్కుమార్ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా ఎంపీ అభ్యర్థి మల్లు రవి హాజరయ్యారు. ప్రచార రథంపైకి ముఖ్య నేతలతోపాటు సీనియర్ నేత బండ్ల చంద్రశేఖర్రెడ్డి, ఆయన తమ్ముడు బండ్ల రాజశేఖర్రెడ్డి ఎక్కడానికి వెళ్లారు. అయితే మండలంలోని పెద్దొడ్డి గ్రామానికి చెందిన పార్టీ నేత రామకృష్ణఎష్ణ మా మండలంలో జరిగే ఎన్నికల ప్రచారంలో ఇతర మండలాలకు చెందిన నాయకులు ఎక్కవద్దని చంద్ర శేఖర్రెడ్డి, అతడి తమ్ముడిని అడ్డుకున్నాడు. దీంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో రామకృష్ణ ఎష్ణ వర్గీయులు చంద్రశేఖర్రెడ్డిపై దాడి చేశారు. క్షతగాత్రుడిని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సినీ నటుడు రఘుబాబు కారు ఢీకొని
బీఆర్ఎస్ నేత దుర్మరణం

నల్లగొండ.. ప్రముఖ సినీ నటుడు రఘుబాబు కారు ఢీకొని బీఆర్ఎస్ నాయకుడు దుర్మరణం చెందారు. నల్లగొండ పట్టణ శివారులో జరిగిన ఈ ప్రమాదంలో బీఆర్ఎస్ నల్గొండ పట్టణ ప్రధాన కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు (49) కన్నుమూశారు. వివరాల్లోకి వెళ్తే.. నటుడు రఘుబాబు బుధవారం సాయంత్రం బీఎండబ్ల్యూ కారు (కేఏ 03 ఎంపీ 6914)లో హైదరాబాద్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రం శివారుకు రాగానే అద్దంకి-నార్కట్పల్లి హైవేపై దుప్పలపల్లి రోడ్డులో ఉన్న దత్తసాయి వెంచర్కు బైక్పై వెళ్తున్న బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్ రావు(49)ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన జనార్దన్రావు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా, యాక్సిడెంట్ జరిగిన సమయంలో రఘుబాబును అదుపులోకి తీసుకున్న పోలీసులు సొంత పూజీకత్తుపై విడుదల చేసినట్లు సమాచారం. జనార్దన్ రావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అందులో చురుకైన నేతగా ఎదిగారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్లో చేరారు. కిందటి మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనగర్ కాలనీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

కేసీఆర్, రేవంత్‌లది డూప్ ఫైట్

హైదరాబాద్: ఇప్పటికే భారాస పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని, ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూడా తుడిచిపెట్టుకుపోతుందని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హామీలు నేరవేర్చనందుకు కాంగ్రెస్ నేతలు ప్రజల ఆగ్రహం చవిచూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారు. భాజపాను ఎదుర్కొనేందుకు కేసీఆర్, రేవంతడ్డి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది. ఇప్పుడు వాళ్లు డూప్ ఫైటింగ్ చేస్తున్నారు. కవితను ఎందుకు అరెస్టు చేయలేదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడిగారు. భాజపా-భారాస మధ్య ఒప్పందం ఉందని దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారు. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో భాజపాకు రెండంకెల స్థానాలు ఖాయంఅని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

భానుడి భగభగలు..
పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

హైదరాబాద్: తెలంగాణలో రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధ, గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో, గురువారం... కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

కొన్ని జిల్లాలకు మోస్తరు వర్ష సూచన...

ద్రోణి.. దక్షిణ విదర్భ నుంచి మరట్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. మరో ద్రోణి.. మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ ఎత్తులో కొనసాగుతోందని పేర్కొంది. వీటి ప్రభావంతో బుధ, గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

కమలం పార్టీ అభ్యర్థులను మారుస్తారా?

● కేడర్‌నుంచి ఒత్తిడి పెరుగుతున్న సూచనలు ● డబుల్ డిజిట్ టార్గెట్‌తో ముందుకెళ్తున్న కమలదళం ● ఇప్పటికే ప్రచార రంగంలో తలమునకలైన అభ్యర్థులు ● కొన్ని స్థానాల్లో అభ్యర్థులపై పునరాలోచన చేస్తోందని రూమర్లు
● అభ్యర్థులను మార్చాలంటూ పార్టీలో పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్ ... తెలంగాణలో లోక్సభ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసుకుని ప్రచార రంగంలో తలమునకలయ్యాయి. కానీ పలు స్థానాల్లోఅభ్యర్థుల మార్పుపై జోరుగా ప్రచారం సాగుతోంది. అందరికంటే ముందే క్యాండిడేట్లను ఖరారు చేసిన బీజేపీ కూడా కొన్ని స్థానాల్లో అభ్యర్థులపై పునరాలోచన చేస్తోందట. ఇంతకీ అంతలా అభ్యర్థిని మార్చే యోచన ఎందుకొచ్చింది..? ఏ స్థానాల్లో అభ్యర్థులు ఫిట్ అవడం లేదు..? తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్తో ముందుకెళ్తోంది కమలదళం. సుదీర్ఘ కసరత్తు తర్వాత బలమైన అభ్యర్థులతో జాబితాలు విడుదల చేసింది. అయితే ఇందులో రెండు మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలంటూ పార్టీలో డిమాండ్ వినిపిస్తోంది. ప్రకటించిన అభ్యర్థుల తీరుతో కూడా మార్పు అనివార్యమయ్యేలా ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పెద్దపల్లి క్యాండేట్పై పార్టీ హైకమాండ్ పునరాలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాదు ఖమ్మం, నల్గొండ లోక్ సభ అభ్యర్థులను కూడా మారుస్తారంటూ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రజాదరణ ఉన్నవారు, బలమైన నాయకులను ఎన్నికల బరిలోకి దించాలని ఈసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది కమలంపార్టీ. కొన్ని స్థానాల్లో వేరే పార్టీ నేతలను చేర్చుకుని మరీ పదిహేడు సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లిలో కూడా కాస్త స్ట్రాంగ్ లీడర్ కావాలని కాంగ్రెస్ నుంచి గోమాస శ్రీనివాస్ని చేర్చుకుని టికెట్ ఇచ్చింది. ఆయన ఇప్పటిదాకా ఆయన పెద్దగా ప్రచారం చేసినట్లు కానీ, పార్టీ శ్రేణులను కలిసిన దాఖలాలు కానీ లేవు. టికెట్ ఇచ్చినా ఆయన గడపదాటటం లేదని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలోనూ గోమాస ఇదే తరహాలో ఇతర పార్టీల్లో కూడా టికెట్ తెచ్చుకొని ఇంట్లో కూర్చునేవారని అక్కడి నేతలు అంటున్నారు. స్థానిక నేతలను కలుపుకుని పోవడం లేదని.. మోదీ హవా, పార్టీ సానుకూలతను వాడుకోవడం లేదని గోమాస శ్రీనివాస్పై ఇప్పటికే పార్టీ పెద్దలకు ఫిర్యాదులు అందాయి. దీంతో పెద్దపల్లి టికెట్ మార్చే అవకాశం ఉందని.. గతంలో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు మళ్లీ ప్రయత్నాలు ముమ్మరం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి! ఖమ్మం, నల్గొండ అభ్యర్థులను సైతం మారుస్తారంటూ కమలం పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే నల్గొండ లోక్ సభ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి కలిసొచ్చిన నేతలతో ప్రచారం సాగిస్తున్నారు.

మల్కాజ్ గిరిలో ముగ్గురూ జంప్ జిలానీలే

● పార్లమెంటు ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న అభ్యర్థులు ● దేశంలోనే అత్యధిక ఓటర్లు 30 లక్షలున్న నియోజకవర్గమిది ● తెలంగాణా, సీమాంధ్ర జనాలు కలగలుపు ఇక్కడ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ సెగ్మెంట్ మల్కాజ్ గిరి నియోజకవర్గంలో బరిలో ఉన్న నేతలు ముగ్గురు జంప్ జిలానిలే కనిపిస్తున్నారు. పోటీలో ఉన్న ప్రధాన మూడు పార్టీల అభ్యర్థులకూ ప్లస్సులు, మైనస్సులు దీంతో ఎవరు గెలుస్తారంటూ పెరుగుతున్న ఆసక్తి పోటీచేస్తున్న ముగ్గురికీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేయటం ఇదే మొదటిసారి. పైగా ముగ్గురు అభ్యర్థులు కూడా పార్టీలు మారినవారే. అందుకనే తొందరలో జరగబోయే ఎన్నికల్లో గెలువు ఎవరిదనే విషయమై బాగా ఆసక్తి పెరిగిపోతోంది. పైగా నియోజకవర్గం బాగా పెద్దదవటం, ఓటర్లలో తెలంగాణా, సీమాంధ్ర జనాలు కలిసిపోవటంతో గెలుపోటములపై చర్చలు బాగా పెరిగిపోతున్నాయి. ఇంతకీ విషయం ఏమిటంటే గ్రేటర్ హైదరాబాద్ లోని కీలకమైన నియోజకవర్గాల్లో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఒకటి. దేశంలోనే అత్యధిక ఓటర్లు 30 లక్షలున్న నియోజకవర్గమిది. ఇక్కడినుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పట్నం సునీతా మహేందర్రెడ్డి, బీఆర్ఎస్ తరవున రాగిడి లక్ష్మారెడ్డి, బీజేపీ తరవున ఈటల రాజేందర్ పోటీచేస్తున్నారు.పట్నం సునీతా రెడ్డి బీఆర్ఎస్ లో నుండి కాంగ్రెస్ లోకి వచ్చారు. పార్టీచేరేముందే ఎంపీ టికెట్ హామీతో చేరారు కాబట్టి హస్తంపార్టీ అభ్యర్థి అయిపోయారు. మాజీమంత్రి పట్నం మహేందర్ రెడ్డి భార్యే కాకుండా వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కూడా. బీఆర్ఎస్ ఓటమితర్వాత కాంగ్రెస్ లో చేరి అభ్యర్థిగా పోటీచేస్తున్న సునీతపై పార్టీ నేతల్లో వ్యతిరేకత కనబడుతోంది. పట్నం ముందు కాంగ్రెస్ తర్వాత టీడీపీ ఆ తర్వాత బీఆర్ఎస్ ఇవుడు మళ్ళీ కాంగ్రెస్ లో ఉన్నారు. ఇన్నిపార్టీలు మారారు కాబట్టే కాంగ్రెస్ స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నారు.

అయితే నియోజకవర్గం వ్యాప్తంగా పట్నంకు మంచి మద్దతుదారులున్నారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి మొన్నటి అసెంబ్లీ ఎన్నికలవరకు కాంగ్రెస్ లోనే ఉన్నారు. ఉప్పల్ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవటంతో బీఆర్ఎస్ లోకి మారారు. అప్పట్లో లభించిన హామీ ప్రకారం ఇవుడు కారుపార్టీ తరవున పార్లమెంటుకు పోటీచేస్తున్నారు. ఇక ఈటల గురించి కొత్తగా చెప్పాల్సిందిలేదు. దాదావు 20 ఏళ్ళు కారుపార్టీలో ఉండి ఎంఎల్ఏగా మంత్రిగా చేసిన తర్వాత అధినేత కేసీయార్ తో పడని కారణంగా మంత్రిగా బహిష్కృతుడైన తర్వాత బీజేపీలో చేరారు. హుజూరాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో గెలిచారు. ఈమధ్యనే జరిగిన సాధారణ ఎన్నికల్లో హుజూరాబాద్, గజ్వేలులో పోటీచేసి రెండుచోట్లా ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతకేమో పార్టీలో సహాయనిరాకరణ ఎదురవుతోంది. ఇదేసమయంలో ప్రభుత్వంపై సానుకూలత, ఆరుగ్యారెంటీ హామీల్లో నాలుగు అమల్లోకిరావటం ప్లస్ గా మారే అవకాశముంది. రాగిడికేమో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తాలూకు నైరాశ్యం వెంటాడుతోంది. చాలామంది సీనియర్ నేతలు పార్టీని వదిలేసి కాంగ్రెస్, బీజేపీలో చేరుతున్నారు. పార్టీలో ఉన్న నేతలు పెద్దగా యాక్టివ్ గా లేకపోవటం అభ్యర్థికి సమస్యగా మారుతోంది. ఫైనల్ గా ఈటల విషయం చూస్తే నేతలు, క్యాడర్ కరువుతో పార్టీ ఇబ్బందులు పడుతోంది. పార్టీ గెలువు కేవలం నరేంద్రమోడి ఇమేజి, అయోధ్యలో రామాలయం నిర్మాణం మీద మాత్రమే ఆధారపడుంది. మూడుపార్టీల అభ్యర్థులకూ ప్లస్సులు, మైనస్సులున్నట్లు అర్థమవుతోంది. ఈ నియోజకవర్గంలో అభ్యర్థుల తరవున రేవంత్ రెడ్డి, కేసీయార్, జీ. కిషన్ రెడ్డి ప్రచారానికి రాలేదు. ఇప్పటికి అభ్యర్థులు మాత్రం స్థానికనేతల సాయంతో ప్రచారం చేస్తు రోడ్డుషోలు, ర్యాలీలు చేస్తున్నారు. 30 లక్షల మంది ఓటర్లను కలిసి ప్రసన్నంచేసుకుని ఓట్లు వేయించుకోవటం అంటే మామూలు విషయంకాదు.

రుణమాఫీ ఏ

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన

ఎన్నికలు మనవే

ప్రతి ఎన్నికకు పెరుగుతున్న ఖర్చులు

ఒక ఓటరు కోసం ఈసీ కనీస ఖర్చు వంద రూపాయలు

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. అందుకే మన దేశంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడానికి భారీగా ఖర్చు అవుతుంది. వాస్తవంగా చెప్పుకోవాలంటే, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలు మనవే అని పలు అధ్యయనాలు, నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎలక్షన్ కమింది. 19న తొలి దశ ఎన్నికలూ జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత లోక్సభ ఎన్నికలకు ఎంత ఖర్చు కానుంది? దీని కోసం ప్రభుత్వం ఎంత కేటాయించింది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఏడు విడతల్లో జరగనున్న ఎలక్షన్లకు అధికారులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ సారి దేశంలో18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఓట్లు రాబట్టుకునేందుకు పలు రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తుంటాయి. ఇందుకోసం అభ్యర్థితో పాటు పార్టీ కూడా భారీగానే ఖర్చు చేస్తుంది. లోక్సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాల వ్యయం చిన్న రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది. 1952 నుంచి 2019 లోక్సభ ఎన్నికల వ్యయం దాదాపు 900 రెట్లు పెరిగింది. ఇప్పటివరకు జరిగిన లోక్సభ ఎన్నికల్లో రూ.17 వేల 930 కోట్లకు పైగా ఖర్చు చేశారు. 2024లో మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా.

2014లో 16వ లోక్సభ ఎన్నికలు జరిగాయి. దేశంలో తొలిసారిగా 9 దశల్లో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 282 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ ఎన్నికల్లో ఖర్చుల సంఖ్య వేగంగా పెరిగింది. 2014 లోక్సభ ఎన్నికల్లో రూ.3870.3 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఎన్నికల్లో అత్యధిక వ్యయంతో పాటు ఓటింగ్ శాతం కూడా అత్యధికంగా 64 శాతం నమోదైంది.భారతీయ జనతా పార్టీ 2019లో నరేంద్ర మోడీ నాయకత్వంలో లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి 303 సీట్లు గెలుచుకుంది.

ఈసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటికీ ఎన్నికల వ్యయం భారీగా పెరిగింది. ఈ ఎన్నికల్లో రూ.9000 కోట్లు ఖర్చు చేశారు. ఇది గత ఎన్నికల కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఈ ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో 67.4 శాతం మంది ఓటేశారు. ఈ ఎన్నికల్లో ఒక ఓటరుపై దాదాపు రూ.100 ఖర్చు చేశారు.

2024 లో జరగబోయే ఎన్నికల వ్యయం రూ.15000 కోట్లు దాటవచ్చనే అంచనాలు వెల్లువెత్తుతున్నాయి. 7 దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రచారం మొదలుకుని వివిధ కార్యక్రమాలకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల వ్యయం రూ.15 వేల కోట్లకు పైగానే ఉంటుందని గత ఎన్నికల ఖర్చుల లెక్కలు చెబుతున్నాయి. బీజేపీ నుంచి కాంగ్రెస్ వరకు కోట్లాది రూపాయల ప్రకటనలు ఇస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్ల కోసం కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండటం గమనార్హం.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023 బడ్జెట్లో ఎన్నికల ఖర్చుల కోసం రూ.2,183.78 కోట్లను కేటాయించారు. అయితే దీనిని 2024 మార్చిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో రూ.2,442.85 కోట్లకు పెంచారు.ఈ ఎన్నికల బడ్జెట్లో రూ.1000 కోట్లను లోక్ సభ ఎలక్షన్ల కోసం కేటాయించారు. గతేడాది ఇది కేవలం రూ.180 కోట్లు మాత్రమే ఉండేది. అలాగే గతేడాది ఓటర్ ఐడీ కార్డుల కోసం రూ.18 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ఈ ఏడాది దానిని రూ.404.81 కోట్లకు పెంచారు.ఈవీఎంల కోసం బడ్జెట్లో రూ.34.84 కోట్లు కేటాయించారు. ఇతర ఖర్చుల కోసం రూ.1,003.20 కోట్లు అలాట్ చేశారు. ఈ విధంగా 2024 ఆర్థిక సంవత్సరంలోని ఎన్నికల నిర్వహణ కోసం మొత్తంగా రూ.2,408.01 కోట్లు కేటాయించారు.

ఎలక్షన్ కమిషన్కు ఎంత ఇచ్చారంటే?

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు రూ.321.89 కోట్లు మంజూరు చేశారు. ఇందులో రూ.306.06 కోట్లను కేవలం ఎన్నికల నిర్వహణ కోసం ఖర్చు చేయనున్నారు. ఇది కాకుండా పబ్లిక్ వర్క్స్ కోసం రూ.2.01 కోట్లు, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ కోసం రూ.13.82 కోట్లు కేటాయించారు.

వాస్తవానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎన్నికల వ్యయం కోసం రూ.3,147.92 కోట్లు, ఎన్నికల సంఘం నిర్వహణ కోసం రూ.73.67 కోట్లను అదనంగా కేటాయించారు. అయితే అంతకు ముందు ఏడాది ఎన్నికల సంఘానికి కేంద్ర ప్రభుత్వం రూ.466.4 కోట్లు మంజూరు చేయడం గమనార్హం. 2014 లోక్ సభ ఎన్నికల్లో ఏకంగా రూ.3,870 కోట్లు ఖర్చు కావడం విశేషం.



నల్లధనం వినియోగం

"నల్లధనం వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. అభ్యర్థుల ఖర్చుపై ఎన్నికల కమిషన్ పరిమితి ప్రభావవంతంగా లేదు మరియు చట్టాలు సరిగ్గా అమలు చేయబడవు, " అనధికారికంగా ఖర్చు చేసిన మొత్తం చాలా పెద్దది, ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది మరియు వృద్ధిని పెంచుతుందనటంలో సందేహంలేదు.

ఏపీలోనూ

ఆంధ్ర ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలంటే అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపొటములన్ని ఎన్నికల్లో చేసే ఖర్చు తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. కనీసం రూ.50కోట్లు అభ్యర్థి దగ్గర లేకపోతే ఎన్నికల పోటీ చేయడం వృధా అని పరిస్థితి ఏపీలో ఉంది. పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయాలంటే కనీసం రూ.100-150కోట్లను ఖర్చు పెట్టగలిగే స్థితిలో ఉంటే తప్ప బరిలో దిగడం అనవసరమని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

రూరల్, అర్బన్ నియోజక వర్గాలనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ఎన్నికల వ్యయం గణనీయంగా పెరిగింది. ఎన్నికల ర్యాలీలకు జన సమీకరణకు భారీగా ఖర్చు పెట్టాల్సి ఉంటంతో నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యే వరకు వేచి చూద్దామనే ధోరణిలో చాలా పార్టీల అభ్యర్థులు ఉన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ఖర్చును తలచుకుని బెంబేలెత్తి పోతున్నారు.

ఒక్కో మనిషికి సగటున రోజుకు వెయ్యి రుపాయల ఖర్చు చేయాల్సి వస్తుంది. మహిళలకు భోజనం, జెండాలు మోసినందుకు కనీస కూలీగా రూ.800 లేకపోతే నాయకుల వెంట నడిచేందుకు ఎవరు ఆసక్తి చూపడం లేదు. పురుషులైతే వెయ్యి రుపాయల కూలీ, బిర్యానీ మందు వంటి డిమాండ్లను నెరవేర్చాల్సి వస్తోంది.

ఎన్నికల్లో డబ్బు పంపిణీ కూడా అనివార్యం మారిపోయింది. ప్రధాన పార్టీలు గెలుపు కోసం పోటీ పడి డబ్బు చెల్లించాల్సి వస్తోంది. డబ్బు పంపిణీలో ఏమాత్రం వెనుకబడిన గెలుపుపై ఆశలు వదులకోవాల్సి వస్తోంది.

తాజా ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక దాదాపు కొలిక్కి వచ్చింది. అధికార వైసీపీ 175 నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు 25 పార్లమెంటు నియోజక వర్గాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. టీడీపీ కూడా రెండు విడతల్లో అభ్యర్థుల్ని ఖరారు చేసింది.



అత్యంత ఖరీదైనది?

సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నుండి వచ్చిన నివేదిక ప్రకారం, అభ్యర్థులు సుమారు 600 బిలియన్ రూపాయలు (7.2 బిలియన్లు) ఖర్చు చేసినప్పుడు, 2019లో భారత్‌లోని గత సార్వత్రిక ఎన్నికల కంటే 2024 భారత ఎన్నికలకు రెట్టింపు ఖర్చు అవుతుందని కూడా మిస్టర్ రావు అంచనా వేయవచ్చు. ఈసారి మొత్తం భారతదేశంలోని 968 మిలియన్ల అర్హులైన ఓటర్లలో ప్రతి ఒక్కరికి దాదాపు 1,240 రూపాయలకు (డాలర్లు 14.95) లేదా ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గానికి దాదాపు 2.2 బిలియన్ రూపాయలకు సమానం. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నందున ఎన్నికలకు ఎక్కువ ఖర్చు అవుతుందని, సోషల్ మీడియా మరియు ప్రచార ప్రచారాల వల్ల ఖర్చులు పెరగడంతోపాటు ప్రయాణ ఖర్చులు పెరగడం వల్ల ఖర్చులు పెరగడం జరిగిందనే చెప్పాలి. ఈ గణాంకాలు భారతీయ ఎన్నికల ప్రచారాలలో విస్తృతంగా ఉన్న అనధికారిక చెల్లింపులను గుర్తించడంలో ఇబ్బందుల కారణంగా, ఓటర్లకు వారి మద్దతుకు ప్రతిఫలంగా అక్రమ చెల్లింపులతో సహా అంచనా వేయబడ్డాయి. భారత ఎన్నికల సంఘం అభ్యర్థులకు అధికారిక ఖర్చు పరిమితిని నిర్ణయించింది - ఇది వారు ఎన్నికలకు నిలబడే రాష్ట్రాన్ని బట్టి ఒక్కో అభ్యర్థికి 7.5 మిలియన్ల నుండి 9.5 మిలియన్ రూపాయల వరకు ఉంటుంది.ఎన్నికలను నిర్వహించడానికి అంచనా వేసిన మొత్తం వ్యయంలో ఫెడరల్ ప్రభుత్వం దాదాపు 10 శాతం వాటాను కలిగి ఉంది. ఇది చివరిగా అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం - 2014 ఎన్నికల కోసం, 38.70 బిలియన్ రూపాయలు (466 మిలియన్లు) ఖర్చు చేసినట్టు అంచనా తాజా ఎన్నికలలో ఇది మరింత పెరిగే ఆస్కారం ఉంది. మిగిలిన మొత్తాన్ని రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు ఖర్చు చేస్తారు మరియు వారి చట్టపరమైన మరియు ఖాతా ఖర్చులు అంచనా వేయబడిన వాస్తవ మొత్తంలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే సూచిస్తాయి. కొన్ని నివేదికల ప్రకారం, చాలా మంది అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా సైకిళ్ల నుండి ఫోన్‌లు మరియు మేకల వరకు నగదు మరియు ఇతర బహుమతులు అందజేయటం మనం చూస్తున్నాం, ఇప్పికే ఏపిలో కుక్కర్లు, మిక్సీలు కూడా అభ్యర్థులు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం విదితమే...

ఎన్నికల నిర్వహణ వ్యయం కింద వచ్చేవి

- మార్గదర్శకాల ప్రకారం, కింది అంశాలు ఎన్నికల వాస్తవ నిర్వహణ కోసం చేసిన వ్యయంగా పరిగణించబడతాయి.
- పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు పోలింగ్ బూత్‌లు & కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయడం
- పోలింగ్ సిబ్బందికి మరియు కౌంటింగ్ సిబ్బందికి టిఏ/డిఏ మొదలైనవి చెల్లింపు
- పోలింగ్ మరియు కౌంటింగ్ సిబ్బందిని పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడానికి మరియు ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం రవాణా ఏర్పాట్లు చేయడం
- పోలింగ్ బూత్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలకు తాత్కాలిక టెలిఫోన్ సౌకర్యాలు మరియు విద్యుత్ ఉపకరణాలు మొదలైనవి.
- నిర్దిష్ట ఎన్నికల కోసం ప్రత్యేకంగా వినియోగించబడే చెరగని సిరా, అమ్మోనియా పేపర్ మొదలైన ఎన్నికల సామగ్రిని కొనుగోలు చేయడం.
- పోలింగ్ మరియు కౌంటింగ్ సజావుగా నిర్వహించడం కోసం ఇతర ఖర్చులు.
- 'అసలు ఎన్నికల నిర్వహణకు చేసిన ఖర్చు'గా పరిగణించని ఇతర వస్తువులపై కూడా ఖర్చు చేస్తారు. కాబట్టి, ఈ వస్తువులపై అయ్యే ఖర్చును రాష్ట్ర & కేంద్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలి. సాధారణ ఎన్నికల ఏర్పాటుకు ఖర్చు చేయడం మరియు ఓటర్ల జాబితాల తయారీ &సవరణ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.
- నిబంధనల ప్రకారం కొన్ని రకాల ఖర్చులు అనుమతించబడవు మరియు ఈ వస్తువులకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులను అందించదు. కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా భవనాలు, గ్యారేజీలు మొదలైన వాటి నిర్మాణం, కార్లు %డ% ఇతర వస్తువుల కొనుగోలు మరియు ఏ రకమైన మూలధన వ్యయం వంటివి ఇప్పుడు అనుమతించబడతాయి..

ఈ ఓటమి బాధ వర్ణాతీతం.. మాటలు రావడం లేదు

సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్లో ఓటమిపాలవ్వడం తీవ్ర నిరాశకు గురి చేసిందని కోల్కతా నైట్ రైడర్స్(కేకేఆర్) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఈ బాధ వర్ణాతీతమని, మాటలు రావడం లేదని భావోద్వేగానికి గురయ్యాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో మంగళవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో కేకేఆర్ 2 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్.. ఓటమి గురించి మాట్లాడాలంటే చాలా కష్టంగా ఉందని తెలిపాడు. 'ఈ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉంది. భావోద్వేగాలు మిళితమైన ఈ మ్యాచ్లో మాకు పరాజయం ఎదురవుతుందని ఊహించలేదు. ఇదో ఫన్నీ గేమ్. రోవ్మన్ పోవెల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఈ ఓటమి గురించి వివరించాలంటే చాలా కష్టంగా ఉంది. ఈ ఓటమిని మరిచి ముందుకు సాగాలి. ఇలాంటి పరిస్థితుల్లో విజయం సాధించాలంటే అత్యుత్తమ బంతులను బౌలింగ్ చేయాలి. ఈ మ్యాచ్లో మేం చేసిన తప్పిదం అదే. కొన్ని చెత్త బంతులు వేసి మూల్యం చెల్లించుకున్నాం. టోర్నీ చివరి భాగంలో కాకుండా ఇప్పుడే ఇలాంటి ఫలితం ఎదురవ్వడం సంతోషంగా ఉంది. ఈ పరాజయం నేపథ్యంలో ఆత్మపరిశీలన చేసుకొని బలంగా వుంజుకుంటాం. సునీల్ నరైన్ మా జట్టు గొప్ప ఆస్తి. నరైన్ వంటి ఆటగాడు మా జట్టులో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రతీ మ్యాచ్లోనూ అతను బ్యాట్తో సత్తా చాటుతున్నాడు. జోస్ బట్లర్ బంతిని క్లీన్గా హిట్ చేశాడు. పేస్ బౌలింగ్ను సునాయసంగా ఆడుతున్నాడనే చివరి ఓవర్ను వరుణ్ చక్రవర్తికి ఇచ్చాను. కానీ జోస్ బట్లర్ తన హిట్టింగ్తో మా ఓటమిని శాసించాడు. ఈ మ్యాచ్ గురించి మరిచి తదుపరి మ్యాచ్ కోసం సిద్ధమవుతాం.

గుజరాత్‌ను వణికించిన ఢిల్లీ

ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం

అహ్మదాబాద్: ఢిల్లీ అదరగొట్టింది. ఐపీఎల్ 17 సీజన్లో భాగంగా గుజరాత్తో జరిగిన మ్యాచ్లో ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఢిల్లీ బౌలర్లు చెలరేగడంతో గుజరాత్ 89 పరుగులకే కుప్పకూలింది. రషీద్ ఖాన్ (31) టాప్ స్కోరర్. 90 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పంత్ సేన 8.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జేక్ ఫ్రేజర్ (20; 10 బంతుల్లో), షై హోప్ (19; 10 బంతుల్లో), అభిషేక్ పొరెల్ (15; 7 బంతుల్లో), రిషభ్ పంత్ (16★; 11 బంతుల్లో) దూకుడుగా ఆడారు. ఢిల్లీ బౌలర్లలో సందీప్ వారియర్ 2, స్పెన్సర్ జాన్సన్, రషీద్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ బ్యాటర్లను ఢిల్లీ బౌలర్లు హడలెత్తించారు. రషీద్ ఖాన్తోపాటు సాయి సుదర్శన్ (12), రాహుల్ తెవాటియా (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. వృద్ధిమాన్ సాహా (2), శుభ్మన్ గిల్ (8), డేవిడ్ మిల్లర్ (2), అభినవ్ మనోహర్ (8) ఘోరంగా విఫలమయ్యారు.

షారూఖ్ ఖాన్ పరుగుల ఖాతా తెరవకుండానే ఎదుర్కొన తొలి బంతికే నిష్క్రమించాడు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 3, ఇషాంత్ శర్మ 2, ట్రిస్టన్ స్టబ్స్ 2, ఖలీల్ అహ్మద్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఎటాకింగ్ బ్యాటింగ్ ఉన్న జట్టే ఐపీఎల్ విజేతగా నిలుస్తుంది

ఐపీఎల్-2024 సీజన్లో బ్యాటర్లదే హవా. సగం లీగ్ పూర్తికాకముందే రికార్డులు బద్దలవుతున్నాయి. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు రికార్డులు నమోదవుతున్నాయి. 263 స్కోరు రికార్డును అత్యంత సులువుగా ఈ సీజన్లో బ్రేక్ చేస్తున్నారు. సన్రైజర్స్ హైదరాబాద్ 277, 287 స్కోర్లతో కొత్త చరిత్ర సృష్టించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్కతా నైట్ రైడర్స్ జట్లు కూడా భారీ స్కోర్లు సాధించాయి. అయితే బ్యాటర్ల విధ్వంసానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ సీజన్లో బ్యాటింగ్ ఆర్డర్ స్ట్రాంగ్గా ఉన్న జట్టే విజేతగా నిలుస్తుందని ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. సాధారణంగా అత్యుత్తమ బౌలింగ్ ఉన్న జట్లు ఛాంపియన్గా నిలుస్తాయని, కానీ ఈ ఐపీఎల్ సీజన్లో బ్యాటర్లదే ఆధిపత్యమని తెలిపాడు. ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా భారీ స్కోరులు నమోదవుతున్నాయని పాంటింగ్ అన్నాడు. "ఆట ఎక్కడికి వెళ్తుందో అనే ఫీలింగ్ వస్తుంది. దానికి సన్రైజర్స్ హైదరాబాద్ జట్టే బాధ్యత వహించాలి. కోల్కతా నైట్ రైడర్స్ కూడా. ఈ జట్టు భారీ స్కోర్లు సాధిస్తున్నాయి. ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనే దీనికి కారణమవుతుందని భావిస్తున్నా. గత మ్యాచ్లో ట్రావిస్ హెడ్ బ్యాటింగ్ను చూడండి. తన తర్వాత వచ్చే బ్యాటర్లపై నమ్మకం, జట్టులోని బ్యాటింగ్ ఆర్డర్ లోతుగా ఉంటేనే అలాంటి ఆట ఆడగలరు" "ఐపీఎల్, బిగ్ బాష్ లీగ్ వంటి పెద్ద టోర్నమెంట్లో అత్యుత్తమ బౌలింగ్ డిఫెన్సివ్ జట్లే గెలిచాయి. కానీ ఈ ఐపీఎల్ సీజన్ భిన్నమైన నిబంధనలతో భిన్నంగా సాగుతోంది. తొలుత భారీ స్కోర్లు సాధించి, దాన్ని కాపాడుకునే బౌలర్లు ఉన్న జట్లు గెలుస్తున్నాయి. ఈ సీజన్లో డిఫెన్సివ్ బౌలింగ్ కంటే ఎటాకింగ్ బ్యాటింగ్ ఉన్న జట్టే ఐపీఎల్ విజేతగా నిలుస్తుందని భావిస్తున్నా" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. కాగా, రికీ పాంటింగ్ కోచ్గా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్లు ఆడిన ఢిల్లీ రెండు మ్యాచ్లు మాత్రమే గెలిచింది. ఈ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో టాప్-15లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ ఒక్కరూ కూడా లేరు. బ్యాటింగ్ వైఫల్యంతోనే తాము మెరుగైన ప్రదర్శన చేయలేకపోతున్నామని రికీ పాంటింగ్ పరోక్షంగా చెప్పాడు.

కోహ్లీ, ధోనీలా ఆడి మ్యాచ్ గెలిపించాను

విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోనీలా క్రీజులో చివరకు నిలబడి రాజస్థాన్ రాయల్స్ను గెలిపించానని ఆ జట్టు స్టార్ ఓపెనర్ జోస్ బట్లర్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్)తో మంగళవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ఓపెనర్గా బరిలోకి దిగిన జోస్ బట్లర్ (60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సతో 107 నాటౌట్) అజేయ శతకంతో రాజస్థాన్ రాయల్స్ను చిరస్మరణీ విజయాన్ని అందించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోహ్లీ, ధోనీలను చూసే క్రీజులో చివరి వరకు ఉండటం నేర్చుకున్నానని తెలిపాడు. 'ఈ మ్యాచ్ను నేను గెలిపించడానికి ప్రధాన కారణం నాపై నాకున్న నమ్మకం. కొన్నిసార్లు రిథమ్ అందుకునేందుకు నేను ఇబ్బంది పడుతుంటాను. అలాంటి సమయంలో నన్ను ప్రతికూల ఆలోచనలు వెంటాడుతాయి. అప్పుడు వాటికి భిన్నంగా ఆలోచించడం మొదలుపెడుతాను. నేను ఎక్కువగా గోల్ఫ్ చూస్తాను. ఆ ఆటలో మాక్స్ హోమ్స్ అనే వ్యక్తిని నేను బాగా ఫాలో అవుతాను. నిరాశకు గురైనప్పుడు.. నా అంతరాత్మను ప్రశ్నించుకుంటాను. నేను బాగానే ఉన్నానని చెప్పడానికి, ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తాను. ఐపీఎల్లో ఇలాంటి పరిస్థితులు చాలా ఎదుర్కొన్నాను. పరిస్థితులు ఎలా ఉన్నా క్రీజులో చివరి వరకు నిలబడాలనే విషయాన్ని కోహ్లీ, ధోనీలను చూసి నేర్చుకున్నాను. ఐపీఎల్లో కోహ్లీ, ధోనీ చాలా సార్లు ఆఖరి వరకు ఉండి మ్యాచ్లు గెలిపించారు. ఈ మ్యాచ్లో నేను వారిలానే ఆడి మ్యాచ్ను గెలిపించాను. మా హెడ్ కోచ్ కుమారా సంగక్కర సైతం కొన్ని విషయాలు చెప్పాడు. 'ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు పోరాడకుండా నిర్లక్ష్యపు షాట్తో వికెట్ పారేసుకుంటారు. నువ్వు మాత్రం వాటి గురించి ఆలోచించకుండా క్రీజులో ఉండేందుకు ప్రయత్నించు. ఒక్క షాట్తో మూమెంటమ్ మారడంతో పాటు రిథమ్ కూడా దొరకుతుంది.'అని తెలిపాడు. ఈ మాటలు నా ఆటపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇది నా గ్రేటెస్ట్ ఐపీఎల్ ఇన్నింగ్స్. ఏది ఏమైనా ఔటవ్వకుండా ఆఖరి వరకు ఉంటే ఫలితం మనకు అనుకూలంగా ఉంటుంది. ఈ మ్యాచ్లో నేను ఆడిన చివరి బాల్ దీనికి నిదర్శనం. నా ప్రదర్శన చాలా సంతృప్తినిచ్చింది.'అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. సునీల్ నరైన్(56 బంతుల్లో 13 ఫోర్లు, 6 సిక్స్తో 109) విధ్వంసకర శతకంతో సత్తా చాటాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 224 పరుగులు చేసి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. జోస్ బట్లర్(60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సతో 107 నాటౌట్) అజేయ శతకంతో రాజస్థాన్ రాయల్స్ను గెలిపించాడు.

గంభీర్ వల్లే ఈ సెంచరీ

కోల్కతా నైట్రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ కారణంగానే తాను సెంచరీ నమోదు చేశానని ఆ జట్టు స్టార్ ఓపెనర్ సునీల్ నరైన్ తెలిపాడు. ఓపెనింగ్ చేయమని చెప్పడంతో పాటు బ్యాటింగ్ చేయగలననే ఆత్మవిశ్వాసాన్ని నింపింది కూడా ఆయనేని, ఈ సెంచరీ క్రెడిట్ గంభీర్దేనని చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో మంగళవారం జరిగిన మ్యాచ్లో సునీల్ నరైన్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్లో విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగిన సునీల్ నరైన్.. 49 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కేకేఆర్ తరఫున సెంచరీ బాదిన మూడో బ్యాటర్గా నిలిచాడు. ఐపీఎల్లో హ్యాట్రిక్తో పాటు సెంచరీ బాదిన తొలి కేకేఆర్ ఆటగాడిగా.. మూడో ప్లేయర్గా చరిత్రకెక్కాడు. సెంచరీ అనంతరం తన ఇన్నింగ్స్పై అధికారిక బ్రాడ్కాస్టర్తో మాట్లాడిన సునీల్ నరైన్.. గంభీర్పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ సీజన్ ప్రారంభానికి ముందు జట్టులోని ఆటగాళ్లంతా ఆరెంజ్ క్యాప్ రేసులో నిలుస్తావని చెప్పారు. అప్పుడు నేను వాళ్లంతా జోక్ చేస్తున్నారని అనుకునేవాడిని. ఎందుకంటే అప్పుడెప్పుడో 10 ఏళ్ల క్రితం ఓపెనింగ్ చేసిన నేను.. మునపటిలా బ్యాటింగ్ చేస్తానని అనుకోలేదు. గతేడాదిగా నేను పెద్దగా బ్యాట్ పట్టింది కూడా లేదు.

కేకేఆర్లోకి గంభీర్ రావడంతో నన్ను ఆయన మరోసారి ఓపెనర్గా బరిలోకి దించాడు. బ్యాటింగ్ చేయగలననే నమ్మకాన్ని కలిగించాడు. ఓపెనర్గా శుభారంభం అందించడమే నా బాధ్యత అన్నట్లు మైండ్సెట్ చేశాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా డాట్ బాల్ లేకుండా పవర్ ప్లేలో చెలరేగాలని నాకు చెప్పాడు. డాట్ బాల్స్ ఆడితే మ్యాచ్ ఫలితం తారుమారు అవుతోంది. అందుకే నా సాయశక్తులా జట్టుకు శుభారంభాలు అందించే ప్రయత్నం చేస్తున్నాను. కోల్కతా మైదానంలో బౌలింగ్ చేయడం అంత సులువైన పనికాదు. అందుకే పవర్ ప్లేలోనే వికెట్లు తీసే ప్రయత్నం చేస్తాం. మిడిల్ ఓవర్లలో మరింత దెబ్బతీసి లక్ష్యాన్ని అందుకోకుండా చేస్తాం.

అని సునీల్ నరైన్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. సునీల్ నరైన్(56 బంతుల్లో 13 ఫోర్లు, 6 సిక్స్తో 109) విధ్వంసకర శతకంతో చెలరేగగా.. రఘు వంశీ(18 బంతుల్లో 5 ఫోర్లతో 30), రింకూ సింగ్(9 బంతుల్లో ఫోర్, 2 సిక్సతో 20 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆవేశ్ ఖాన్, కుల్దీప్ సేన్ రెండేసి వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ దక్కించుకున్నారు.

రోవ్మన్ పోవెల్ వల్లే గెలిచాం

రోవ్మన్ పోవెల్ విధ్వంసకర బ్యాటింగ్తో ఓడిపోయే మ్యాచ్లో విజయం సాధించామని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపాడు. వరుస వికెట్లు కోల్పోయి మ్యాచ్ చేజారుతున్న స్థితిలో రోవ్మన్ పోవెల్ భారీ సిక్సర్లతో జట్టును విన్నింగ్ రేసులో నిలబెట్టాడని చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్తో మంగళవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సంజూ శాంసన్.. ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ గెలుపు పట్ల చాలా సంతోషంగా ఉంది. మేం 6 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా విజయం దక్కడం కాస్త ఆశ్చర్యంగా ఉంది. మ్యాచ్ చేజారుతున్న స్థితిలో రోవ్మన్ పోవెల్ వచ్చి రెండు భారీ సిక్సు కొట్టాడు. ఆ రెండు షాట్స్ మమ్మల్ని మళ్లీ మ్యాచ్లో నిలబెట్టాయి. కొంచెం అదృష్టం కూడా మాకు కలిసొచ్చింది.ఇది చాలా ఫన్నీ గేమ్. కేకేఆర్ కూడా అద్భుతంగా ఆడింది. ఈ మ్యాచ్ ఇలా జరుగుతుందని ముందే ఊహించాను. ఈ గెలుపు పట్ల చాలా ఉత్సాహంగా.. సంతోషంగా ఉంది. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి నాణ్యమైన స్పిన్నర్లు. పైగా ఈ వికెట్ వారి బౌలింగ్కు సరిగ్గా సరిపోతుంది. ఈ ఇద్దరూ అద్భుతంగా బౌలింగ్ చేశారు. రోవ్మన్ కొట్టిన రెండు సిక్సే మ్యాచ్ను టర్నింగ్ పాయింట్గా నిలిచాయి. జోస్ బట్లర్ తన పని తాను చేస్తూనే ఉన్నాడు. గత 6-7 ఏళ్లుగా జట్టును గెలిపిస్తున్నాడు. టాపార్డర్లో ఒకరు అతనిలాంటి ఇన్నింగ్స్ ఆడటం చాలా ముఖ్యం. జోస్ బట్లర్ సెట్ అయితే మ్యాచ్ పూర్తయ్యే వరకు ఉంటాడని మా అందరికి తెలుసు. అతను చివరి బంతి వరకు క్రీజులో ఉంటే ఎన్ని పరుగులున్నా.. ఏదో మ్యాజిక్ చేసి విజయాన్ని అందిస్తాడు.'అని సంజూ శాంసన్ కొనియాడాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 223 పరుగులు చేసింది.

వార్నర్‌పై వేటు.. సుమిత్‌కు అవకాశం

ఐపీఎల్-2024 సీజన్లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. అహ్మదాబాద్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధించాలని ఇరు జట్లు కసిగా బరిలోకి దిగుతున్నాయి. ఈ పోరుతో ఇరు జట్లు ఈ సీజన్లో తమ సగం లీగ్ మ్యాచ్లు పూర్తికానున్నాయి. దీంతో ఈ అర్ధభాగాన్ని గెలుపుతో గ్రాండ్గా ఫినిష్ చేయాలని పట్టుదలతో ఉన్నాయి. ఇప్పటివరకు ఈ సీజన్లో ఆరు మ్యాచ్లు ఆడిన గుజరాత్ టైటాన్స్ మూడు విజయాలతో ఆరో స్థానంలో నిలిచింది. గత సీజన్లో రన్నరప్గా నిలిచిన గుజరాత్ అంచాలను అందుకోలేకపోతుంది. డేవిడ్ మిల్లర్ కొన్ని మ్యాచ్లకు దూరమవ్వడం ఆ జట్టుకు ప్రతికూలతగా మారింది. అయితే రాజస్థాన్ రాయల్స్పై థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన ఉత్సాహం, మిల్లర్ రీఎంట్రీతో ఇవాళ మ్యాచ్లోనూ గెలవాలని గుజరాత్ భావిస్తోంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్లో ఆరు మ్యాచ్లు ఆడి రెండు విజయాలు మాత్రమే సాధించింది. పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఢిల్లీకి విజయం తప్పనిసరి. కాగా, టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ ఎలా సహకరిస్తుందో ఎవరికీ తెలియదని, అయితే తమ బ్యాటింగ్ ఆర్డర్ స్ట్రాంగ్గా ఉండటంతో లక్ష్యాన్ని ఛేదింగలమని తొలుత బౌలింగ్ సెలక్ట్ చేసుకున్నట్లు పంత్ తెలిపాడు. డేవిడ్ వార్నర్ స్థానంలో సుమిత్ కుమార్ తీసుకున్నామని పంత్ పేర్కొన్నాడు.

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్మన్ గిల్ మాట్లాడుతూ.. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ తీసుకునేవాళ్లమని వివరించాడు. జట్టులో మూడు మార్పులు చేశామని తెలిపాడు. వృద్ధిమాన్ సాహా, డేవిడ్ మిల్లర్ తిరిగి జట్టులోకి వచ్చారని గిల్ పేర్కొన్నాడు. సందీప్ వారియర్కు అవకాశం ఇచ్చామని అన్నాడు.

తుది జట్లు : గుజరాత్ టైటాన్స్: శుభ్మన్ గిల్ (కెప్టెన్), వృద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తెవాతియా, అభినవ్ మనోహర్, రషీద్ ఖాన్, మోహిత్ శర్మ, నూర్ అహ్మద్, స్పెన్సర్ జాన్సన్, సందీప్ వారియర్.

ఢిల్లీ క్యాపిటల్స్: పృథ్వీ షా, జేక్ ఫ్రేజర్ మెక్గర్క్, సుమిత్ కుమార్, రిషభ్ పంత్ (కెప్టెన్), షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ.

రోహిత్-కోహ్లీపై సెలక్టర్లు సంచలన నిర్ణయం

మరో నెలన్నర రోజుల్లో టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగాటోర్నీకి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. వన్డే వరల్డ్ కప్పు తృటిలో చేజార్చుకున్న భారత్ ఈ సారి పొట్టి ప్రపంచకప్పు తప్పక సాధించాలనే కసితో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా సెలక్టర్లు జట్టు కూర్పుపై సంచలన నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీని ఓపెనర్గా బరిలోకి దించాలని సెలక్టర్లు భావిస్తున్నారు. కోహ్లీకి బ్యాకప్ ఓపెనర్గా శుభ్మన్ గిల్ను ఎంపిక చేయాలని ఆలోచిస్తున్నారు. సాధారణంగా రన్ మెషిన్ కోహ్లీ వన్డౌన్లో బ్యాటింగ్కు వస్తాడు. కానీ, కోహ్లీ స్ట్రైక్రేట్ను దృష్టిలో పెట్టుకుని కోహ్లీని ఓపెనర్గా పంపించాలని యోచిస్తున్నారు. టీ20 ఫార్మాట్లో భారత్ తరఫున ఓపెనర్గా కోహ్లీకి మెరుగైన రికార్డు ఉంది.

తొమ్మిది మ్యాచ్లో ఇన్నింగ్స్ ప్రారంభించిన కోహ్లీ 57 సగటుతో 400 పరుగులు సాధించాడు. తన ఓవరాల్ సగటు 51 కంటే ఓపెనర్గా వచ్చినప్పుడే విరాట్ ఎక్కువగా పరుగులు చేశాడు. అంతేగాక పొట్టి ఫార్మాట్లో అఫ్గానిస్థాన్పై కోహ్లీ ఓపెనర్గానే సెంచరీ సాధించాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్లోనూ కోహ్లీ ఓపెనర్గా సత్తాచాటుతున్నాడు. కోహ్లీ ఏడు మ్యాచ్లో 72 సగటుతో 361 పరుగులు చేశాడు. ఈ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన వీరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచి ఆరెంజ్ క్యాప్పు కూడా అందుకున్నాడు.

రోహిత్తో పాటు కోహ్లీ ఓపెనర్గా వస్తే తుదిజట్టు కూర్పు కూడా ఈజీ అవుతుందని సెలక్టర్లు అభిప్రాయపడుతున్నారు. వన్డౌన్లో సూర్యకుమార్ యాదవ్ వస్తే, ఆ తర్వాతి స్థానాల్లో శివమ్ దూబె, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్లతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ విధ్వంసకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. కాగా, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని టీమిండియా సెలక్టర్ల కమిటీ రియాన్ పరాగ్ను కూడా వరల్డ్ కప్పు ఎంపిక చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పంత్కు బ్యాకప్ వికెట్ కీపర్గా సంజు శాంసన్ లేదా దినేశ్ కార్తీక్కు అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

సూర్య సినిమా

డిసెంబర్ 20న నితిన్ రాబిన్‌హుడ్

వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న రాబిన్‌హుడ్‌లో హీరో నితిన్ మునుపెన్నడూ లేని తరహా పాత్రలో అద్భుతంగా కనిపించబోతున్నాడు. వెంకీ కుడుముల తన గెటప్ నుండి క్యారెక్టరైజేషన్ వరకు నితిన్ని పూర్తిగా డిఫరెంట్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నాడు. అతన్ని దొంగగా పరిచయం చేసిన టీజర్ హాస్యభరితంగా ఉండగా, బర్త్ డే గ్లిమ్స్ పూర్తి యాక్షన్ ప్యాక్డ్‌గా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత స్థాయి నిర్మాణ, సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇదిలా ఉండగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు. రాబిన్హుడ్ డిసెంబర్ 20న విడుదల కానుంది. క్రిస్మస్ సెలవులు, ఆ తర్వాత న్యూ ఇయర్ సెలవులు ఈ సినిమాకి కలిసి రానున్నాయి. కమర్షియల్ అంశాలే కాకుండా తగినంత వినోదాన్ని కలిగి ఉండే సినిమాకి ఇది సరైన విడుదల. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ ముఖంలో ఇంటెన్సిటీ కలిగి ఉండి స్పోర్ట్స్ బైక్‌పై మ్యాచోలా కనిపిస్తున్నాడు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు. సాయి శ్రీరామ్ లెన్స్మెన్, జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

వీర ధీర శూరన్... టైటిల్ టీజర్

విలక్షణమైన సినిమాలు, వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించ టమే కాకుండా జాతీయ ఉత్తమ నటుడిగానూ తనదైన గుర్తింపు సంపా దించుకున్న యాక్టర్ చియాన్ విక్రమ్. బుధవారం ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న తాజా చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్ను విడుదల చేశారు. చియాన్ 62వ చిత్రానికి వీర ధీర శూరన్ అనే టైటిల్ను కన్ఫర్మ్ చేశారు. త్వరలోనే తెలుగు టైటిల్ను ప్రకటించనున్నారు. ఎస్.జె.సూర్య, దుసరా విజయన్ కీలక పాత్రల్లో నటి స్తున్నారు. హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్పై ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.

వీర ధీర శూరన్‌లో పక్కా మాస్ అవతార్లో చియాన్ విక్రమ్ అభిమానులను మెప్పించటం ఖాయంగా కనిపిస్తుంది. టీజర్ను గమనిస్తే హీరో పేరు కాళి. తనకు ఓ కిరాణా షాప్ ఉంటుంది. అందులో తను పని చేసుకుంటుంటాడు. అతనితో అంతకు ముందే దెబ్బలు తిన్న విలన్స్ జీవులు, వ్యాన్స్ వేసుకుని అక్కడికి చేరుకుంటారు. తమను కొట్టింది కిరాణా షాప్లో ఉన్న హీరో అని కన్ఫర్మ్ అయితే అతన్ని చంపేయాలనేది వారి ఆలోచన.. అయితే విలన్స్ జాడను హీరో పసిగట్టేస్తాడు. అక్కడ పని చేసుకుంటూనే విలన్స్ను ఏం చేయాలా అని ఆలోచిస్తుంటాడు. తమను కొట్టింది హీరో అని తెలియగానే విలన్స్ కత్తులు తీసుకుని దాడి చేయటానికి వస్తుంటారు.

జర్నీ టు అయోధ్య అనే వర్కింగ్ టైటిల్‌తో మొదలు పెట్టిన నిర్మాత వేణు దోనేపూడి

జగదభిరాముడు, సకల గుణధాముడు..ధర్మ రక్షకుడు, ఏకపత్నివ్రతుడైన అయోధ్య రామయ్యను స్మరిస్తూ అనంత కోటి భక్తజనం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ శ్రీరామనవమి. ఈ పర్వదినాన ప్యాషనేట్ ప్రొడ్యూసర్ వేణు దోనేపూడి తన చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్పై ప్రొడక్షన్ నెం.2ను అనౌన్స్ చేశారు. జర్నీ టు అయోధ్య అనేది వర్కింగ్ టైటిల్. ప్రముఖ దర్శకుడు వి.ఎన్.ఆదిత్య కథను అందిస్తున్నారు. రామాయణంపై, రామాయణంను ఆధారంగా చేసుకుని ఇప్పటి వరకు చాలా సినిమాలు వచ్చాయి. ఎందరో గొప్ప గొప్ప నటీనటులు సీతా రాములుగా, రావణ, లక్ష్మణ, ఆంజనేయులుగా నటించి ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు అదే బాటలో రామాయణంను తెరకెక్కించటానికి నిర్మాత వేణు దోనేపూడి సిద్ధమయ్యారు. వి.ఎన్. ఆదిత్య నేతృత్వంలో ఒక టీమ్ ఈ చిత్రానికి సంబంధించి అయోధ్య సహా పలు చోట్ల లోకేషన్స్ రెక్కీ నిర్వహి స్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

మణి సాయితేజను ఆర్.కె. గాంధి రుద్రాక్షపురం

ఆర్.కె.గాంధి దర్శకత్వంలో మ్యాక్ వుడ్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై కొండ్రాసి ఉపేందర్ నిర్మించిన విభిన్న కథాచిత్రం రుద్రాక్షపురం. మెకానిక్ ఫేమ్ మణిసాయితేజ- వైదూర్య జంటగా నటించిన ఈ చిత్రంలో ప్రముఖ నటుడు నాగ మహేష్ కీలక పాత్ర పోషిం చగా... ప్రముఖ ఫిల్మ్ జర్న లిస్ట్ సురేష్ కొండేటి, బి. వీర బాబు, ధీరజ అప్పాజీ ముఖ్య పాత్రల్లో నటించారు. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రం ప్రి రిలీజ్ వేడుక హైద్రాబాద్ ఫిల్మ్ ఛాంబర్ లో ఘనంగా జరిగింది.



శ్రీవిష్ణు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్... 60 శాతం చిత్రీకరణ పూర్తి

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు రిసెంట్గా సామజవరగమన, ఓం భీమ్ బుష్ చిత్రాలతో వరుస విజయాలను అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన తన తదుపరి చిత్రాన్ని ప్రకటించారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సామజవరగమన చిత్రంలో శ్రీవిష్ణుకి జంటగా నటించిన రెబా జాన్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఈ ఎగ్జయి టింగ్ థ్రిల్లర్ ఇప్పటికే 60 శాతం చిత్రీకరణను పూర్తి చేసుకుంది. మేకర్స్ వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో వీర్ ఆర్యన్, అయ్యప్ప శర్మ, సుదర్శన్, రచ్చ రవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. హీరో శ్రీవిష్ణు కెరీర్ ప్రారంభం నుంచి డిఫరెంట్ జోనర్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో చేస్తోన్న సినిమా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్.

మార్కెట్ మహాలక్ష్మి పెద్ద హిట్ అవుతుంది

బి2పి స్టూడియోస్ బ్యానర్ లో కేరింత మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్న చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. డిఫరెంట్ కాన్సెప్ట్తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను వియస్ ముఖేష్ నిర్వహించారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. అఖిలేష్ కలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 19న థియేటర్ లో రిలీజ్ కానుంది. మూవీ యూనిట్ ప్రమోషన్స్ లో బిజీ ఉండగా, ఈ క్రమంలో ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు మీడియాతో ముచ్చటించి సినిమా గురించి ఆసక్తికర విషయాలను తెలిపారు. నా పేరు అఖిలేష్ కలారు. నేను ఇండియానా పోలిస్, యుఎస్లో ఉంటున్నాను ఫార్చ్యూన్ 500 కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తు న్నాను. చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. సినిమా పరిశ్రమలో పనిచేయాలని అనుకున్నాను. కుటుంబ కమిట్మెంట్ల కారణంగా, నేను మొదట ఆ బాధ్యతలను పూర్తి చేసి, ఆపై నా అభిరుచిని కొనసాగించాలని నిర్ణయించుకున్నాను. దర్శకుడు వివిఎస్ ముఖేష్ నాకు దాదాపు రెండేళ్లుగా తెలుసు. ఆయన ఎంతో కష్టపడి ఈ స్థాయికి ఎలా వచ్చాడో నాకు తెలుసు. 100కి పైగా షార్ట్ ఫిల్మ్స్ తీసిన డైరెక్టర్. మార్కెట్ మహాలక్ష్మి కథను ఆయన చెప్పినప్పుడు, నేను దానిని ప్రొడ్యూస్ చేయాలని నిర్ణయించు కున్నాను. రిస్క్ లేని వ్యాపారం లేదు. దర్శకుడు ముఖేష్ స్క్రిప్ట్ని నమ్మి ఆ రిస్క్ నేను తీసుకున్నాను. మార్కెట్ మహాలక్ష్మి కథ చాలా సింపుల్. ఓ ఇండిపెండెంట్ అమ్మాయి, సాఫ్ట్వేర్ అబ్బాయి మధ్య సాగే ప్రేమకథ ఇది. మేము మా ప్రమోషన్లలో ఒక మెయిన్ పాయింట్ నీ చెప్పలేదు. ఆ పాయింట్ 19వ తేదీన ప్రేక్షకుల్ని సర్ప్రైజ్ చేస్తుందని ఆశిస్తున్నాం.

ఆదిశక్తి సేవా సంస్థను లాంఛ్ చేసిన సంయుక్త

స్టార్ హీరోయిన్ సంయుక్త నిస్సహాయులైన మహిళలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చింది. సమాజంలో వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలకు తన వంతు పరిష్కారం సూచించేందుకు, సహాయం అందించేందుకు ఈ స్టార్ హీరోయిన్ అడుగు ముందుకు వేసింది. ఇవాళ శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదిశక్తి అనే సేవా సంస్థను అనౌన్స్ చేసింది. ఈ సంస్థ ద్వారా మహిళలకు అనేక రంగాల్లో సహకారం అందించబోతోంది. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి వారిని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడపాలనే లక్ష్యంతో ఆదిశక్తి సంస్థను స్థాపించింది సంయుక్త. అన్ని వయసుల మహిళలకు ఈ సంస్థ చేయూతనివ్వనుంది. విద్య, ఉపాధి, శిక్షణ, ఆరోగ్యం వంటి విషయాల్లో మహిళలకు సపోర్ట్ గా నిలవనుంది ఆదిశక్తి సంస్థ. మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలని, అన్ని రంగాల్లో తమ గొంతు వినిపించాలనేది ఆదిశక్తి సంస్థ ఉద్దేశమని సంయుక్త తెలిపింది. ఆదిశక్తి సేవా సంస్థను లాంఛ్ చేసిన హీరోయిన్ సంయుక్త.

స్టార్ హీరోయిన్ సంయుక్త నిస్సహాయులైన మహిళలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చింది. సమాజంలో వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలకు తన వంతు పరిష్కారం సూచించేందుకు, సహాయం అందించేందుకు ఈ స్టార్ హీరోయిన్ అడుగు ముందుకు వేసింది. ఇవాళ శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదిశక్తి అనే సేవా సంస్థను అనౌన్స్ చేసింది. ఈ సంస్థ ద్వారా మహిళలకు అనేక రంగాల్లో సహకారం అందించబో తోంది. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి వారిని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడపాలనే లక్ష్యంతో ఆదిశక్తి సంస్థను స్థాపించింది సంయుక్త.

టుక్ టుక్ సరి కొత్త టైటిల్

చిత్రవాహిని మరియు ఆర్ వై జి బ్యానర్లు తమ తాజా చలనచిత్రం టైటిల్ టుక్ టుక్ టైటిల్ పోస్టర్ ని శ్రీ రామ నవమి సందర్భంగా విడుదల చేశారు. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్ లో చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా పోస్టర్ లుక్ ఉంది. సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, టుక్ టుక్ ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంది, అసలు కథలో ఆ ఆటో పాత్ర ఏంటి అనేది ముందు ముందు యూనిట్ సభ్యులు ఇచ్చే అప్డేట్స్ లో చూసి తెలుసుకోవాలిసి ఉంది. పోస్టర్ లో అంశాలని బట్టి ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడింది. అనేక ఫాంటసీ ఎలెమెంట్స్ కూడా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. రాహుల్ రెడ్డి, లోక్కు సాయి వరుణ్ మరియు శ్రీరాములు రెడ్డి నిర్మించిన టుక్ టుక్ క్రియేటివ్ తరహాలో ప్రేక్షకుల మనన్నలు పొందుతుంది. పోస్టర్ లో హీరో నో హీరోయిన్ ఓ కాకుండా ఈ ఆటో పెట్టడం వెనుక ఉన్న కథాంశం ఏంటి అనేది కూడా ప్రేక్షకులు చర్చించుకుంటున్నారు. దీనికి సంతు ఓంకార్ సంగీతం అందించారు మరియు హార్థిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు.

తంగలాన్ విక్రమ్ బర్త్ డే స్పెషల్ గ్లింప్స్



చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ తంగలాన్. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్, జియో స్టూడియోస్ బ్యానర్స్ పై ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇవాళ చియాన్ విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విశెస్ చెబుతూ తంగలాన్ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగా కష్టపడ్డాడో ఈ గ్లింప్స్ చూపించింది. అలాగే విక్రమ్ ఎలా తన పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఎలా మెస్మరైజ్ చేయబోతున్నాడో ఈ వీడియోతో తెలుస్తోంది. తంగలాన్ సినిమా కోసం విక్రమ్ మారిపోయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ గ్లింప్స్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు పా. రంజిత్ మాట్లాడుతూ – తంగలాన్ సినిమాను చరిత్రలో జరిగిన కొన్ని యదార్థ ఘటనల నేపథ్యంతో తెరకెక్కిస్తున్నాం. ఆ అడ్వెంచర్ స్టోరీని రూపొందించడంలో హీరో విక్రమ్ తో పాటు మూవీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీ జియో స్టూడియోస్ తంగలాన్ సినిమా కోసం స్టూడియో గ్రీన్ తో చేతులు కలపడం సంతోషంగా ఉంది. జియో స్టూడియోస్ రాకతో మా సినిమా గ్లోబల్ ఆడియెన్స్ కు మరింతగా రీచ్ అవుతుందని ఆశిస్తున్నాం. హీరో విక్రమ్ తంగలాన్ సినిమా కోసం ఎంతగా కష్టపడ్డారో ఈ గ్లింప్స్ మీకు చూపిస్తుంది. అన్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగాఈ సినిమా రూపొందింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరువుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పాన్ ఇండియా లాంగ్వేజెస్ తో పాటు వరల్డ్ వైడ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.

మారుతి నగర్ సుబ్రమణ్యంలో రొమాంటిక్ సాంగ్

రావు రమేష్ హీరోగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై సినిమా రూపొందుతోంది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. సినిమాలో రెండో పాట 'మేడమ్ సార్ మేడమ్ అంతే'ను ఇవాళ విడుదల చేశారు. 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సినిమాలోరావు రమేష్ కుమారుడిగా అంకిత్ కొయ్య నటించారు. ఆయన ప్రేమించే అమ్మాయిగా రమ్య పసుపులేటి కనిపించనున్నారు. వాళ్లిద్దరి మీద 'మేడమ్ సార్ మేడమ్ అంతే' పాటను తెరకెక్కించారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ అభిమానిగా అంకిత్ కొయ్య కనిపించనున్నారు. అందుకని, ఆయన అల్లు అర్జున్ సినిమాల్లో హీరోయిన్ ఇంట్రడక్షన్ సన్నివేశాలను ఊహించుకుంటూ తన ప్రేమ పాటను పాడుకున్నారు. 'మేడమ్ సార్ మేడమ్ సార్'ను ప్రముఖ గాయకుడు సిద్ శ్రీరామ్ పాడారు. ఇప్పటి వరకు ఆయన ఇంత హుషారైన పాటను పాడలేదని చెప్పాలి. కళ్యాణ్ నాయక్ అందించిన అద్భుతమైన బాణీని తన గాత్రంతో మరో స్థాయికి తీసుకు వెళ్లారు. భాస్కరభట్ల పాటను రాశారు. 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' దర్శక నిర్మాతలు మాట్లాడుతూ... "టైటిల్ పాత్రలో రావు రమేష్‌గారి లుక్, ఆల్రెడీ విడుదల చేసిన టైటిల్ సాంగ్ 'నేనే సుబ్రమణ్యం... మై నేమ్ ఈజ్ సుబ్రమణ్యం'కు సూపర్బ్ రెస్పాన్స్ లభించింది. భాస్కరభట్లగారు తొలి పాటతో పాటు ఈ పాటకూ అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు.

చిత్ర కథాంశం ప్రతి ఒక్కరికి రిలేటెడ్‌గా ఉంటుంది

సాలిమేర-2తో ఊహించని సక్సెస్ అందుకున్న సత్యం రాజేష్ హీరోగా నటించిన చిత్రం టెనెంట్. వై.యుగంధర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మేఘా చౌదరి, చందన పయ్యావుల, ఎస్తర్ నోరోన్హా, భరత్ కాంత్ కీలక పాత్రలు పోషించారు. మహాతేజ క్రియేషన్స్ బ్యానర్పై మోగుళ్ల చంద్రశేఖర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకొస్తోంది. రీసెంట్గా ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్కి మంచి రెస్పాన్స్ వస్తోంది. కొత్తగా పెళ్లైన జంట .. వేరు కాపురం .. అందమైన జీవితం. ఎన్నో ఆశలతో ఆ జంట కొత్తకాపురాన్ని మొదలుపెడుతుంది. ఆనందంగా .. అన్యోన్యంగా సాగిపోతున్న వారి జీవితంలోకి అతని వైపు నుంచి మరదలు .. ఆమె వైపు నుంచి ఒక ఫ్రెండ్ ఎంటరవుతారు. ఆ ఇద్దరితో పాటే ఈ దంపతుల మధ్య అపోహలు .. అపార్థాలు మొదలవుతాయి. అప్పుడు వాళ్లు ఏం చేస్తారు? వాళ్ల జీవితం ఎలాంటి మలుపు తీసుకుంటుంది? అనేది కథ. ఒక వైపున క్రైమ్ .. మరోవైపున సస్పెన్స్ .. ఇంకోవైపున రొమాన్స్తో కూడిన ఈ సినిమాపై బజ్ పెరుగుతూ వచ్చింది. ఈ చిత్రానికి సాహిత్య సాగర్ అందించిన సంగీతం మరో ప్లస్ అయింది. సినిమా విడుదల దగ్గర పడడంతో జోరుగా ప్రమోషన్స్ చేస్తోంది చిత్రయూనిట్. అందులో భాగంగా హీరో సత్యం రాజేష్ మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. ఆ విశేషాలు... ఇది ఎదురింట్లో లేదా పక్కింట్లో జరిగే కథ. భార్యభార్తల మధ్య వచ్చే ప్రాబ్లమ్స్ గురించి చూపించే కథ. ఒక అపార్ట్మెంట్లో జరిగే స్టోరీ. అన్నీ రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్గానే ఉంటాయి. డైరెక్టర్ ఏం చెప్పారో అది పర్ఫెక్ట్గా తీశారు. ప్రతి సీన్ చాలా బాగుంటుంది. సినిమా థియేటర్లో చూసిన ప్రతి ఒక్కరూ బాగుందని చెప్పేలా ఉంటుంది. ఆడియన్స్కు ఈ సినిమా బ్యూటిఫుల్ ఫీల్ ఇస్తుంది.

నెటింట్లో ఒసేయ్ అరుంధతి పాట హల్‌చల్

మోనికా చౌహాన్, కమల్ కామరాజు, వెన్నెల కిషోర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్ ఒసేయ్ అరుంధతి. విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరువుకుంటోంది. శ్రీరామనవమి సందర్భంగా ఈ సినిమా టైటిల్ లిరికల్ సాంగ్ ను మేకర్స్ విడుదల చేశారు. దర్శకుడు ఈ పాటను బాగా రాశారు... ఈ చిత్రానికి సునీల్ కశ్యప్ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. ఒసేయ్ అరుంధతి పాటను చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ చాలా బాగా రాశారని ఆయన పేర్కొన్నారు. లిరిక్స్ క్యాచీగా ఉండటంతో చాలా మంచి మ్యూజిక్ ఇచ్చామన్నారు. ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ పాడారని తెలిపారు.

త్వరలో సినిమా రిలీజ్ తేదీని ప్రకటిస్తాం.... చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ... అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. ఒసేయ్ అరుంధతి అంటూ సాగే టైటిల్ ట్రాక్ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్గా ఒసేయ్ అరుంధతి సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్లు అనౌన్స్ చేస్తాం అన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం...చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ... హైదరాబాద్లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలుఅరుంధతి పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.